## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



16లో.. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 4, డిసెంబర్ 2024 | 16 పేజీలు


# నష్టం జరిగితే కానీ స్పందించని అధికారులు...





హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త: ఇంతకాలం ఒక ఎత్తు ఇప్పుడు ఒక ఎత్తు. ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చినెలలో ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులు ఆందోళనలో ఉంటారు. ఒక వైపు పరీక్షలు మరో వైపు సరియైన సదుపాయాలు లేని కాలేజ్ లు. ర్యాంక్ లు రావాలని కాలేజీ యాజమాన్యం విద్యార్థుల పై వత్తిడి . ఎటు తోచక విద్యార్థులు ప్రాణాల మీదికి తెచ్చుకునే అవకాశం ఉంటుంది. ఇప్పటికే హన్మకొండ జిల్లా కేంద్రంలో ఒక రెండు ప్రవేట్ కాలేజీ లో విద్యార్థినిలు ఆత్మ హత్య చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. పర్మిషన్ ఒక్క కాలేజీ కి తీసుకొని బ్రాంచీలు ఎన్ని పెట్టిన అదేమి పట్టినట్టు డిఐఈవో వుంటున్నాడు.

మామూళ్ల మత్తులో జిల్లా అధికారులు

2లో..

- ముంచుకొస్తున్న ముప్పు..
- రాబోయే నష్టాన్ని తెలిపినా పట్టింపు లేని యంత్రాంగం
- హైదరాబాద్ తరహాలో హన్మకొండ
- పర్మిషన్ ఒక్కటి బ్రాంచీలు ఎన్నో
- చీకటిలో మగ్గుతున్న యువత
- కార్పోరేట్ విద్య పేరుతో కొట్లు
- గడిస్తున్న విద్యా సంస్థలు
- విద్యార్థులు చనిపోతున్నా ఏమి పట్టనట్లు డిఐఈవో
- సంవత్సరానికి ఒక విద్యార్థిని బలితీసుకుంటున్న కాలేజీ యాజమాన్యం
- చీకటి గదుల్లో విద్యా బోధన
- ఇప్పటికీ తనిఖీలు నిర్వహించని కలెక్టర్లు

# పిసి అండ్ పిఎన్డిటి చట్టం పటిష్టంగా అమలు చేయాలి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ 16లో..

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి:

పిసి అండ్ పిఎన్డిటి చట్టం పటిష్టంగా అమలు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య, పోలీస, స్వచ్ఛంధ సంస్థలతో పిసి అండ్ పిఎన్డిటి, మాతా శిశు మరణాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..అజాంనగర్, కాళేశ్వరం, చిట్యాల, మహుత్తారంలో లింగ నిష్పత్తి తక్కువగా ఉన్నదని, ఆప్రాంతాల్లో నిరంతర తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అంగన్‌వాడీ సిబ్బంది, స్వచ్ఛంధ సంస్థలు టీంల ఏర్పాటు ద్వారా నిరంతరం తనిఖీలు చేపట్టాలని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసే కేంద్రాలపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.

# తెగిపోయిన గూడ్స్‌రైలు లింక్

### పలు రైళ్లకు అంతరాయం

మహబూబాబాద్,ప్రభాతవార్త: మహబూబాబాద్ రైల్వేస్టేషన్ సమీపంలో గూడ్స్‌రైలు లింక్ తెగిపోవడంతో పలు రైళ్లకు అంతరాయం ఎర్పడింది. వివరాల్లోకి వెళితె.. 436/12కిలో మీటరు రాయి వద్ద గూడ్స్‌రైలు లింక్ తెగి రెండుగా విడిపోయింది. గమణించిన రైల్వే గార్డు లోకో పైలెట్‌ను అప్రమత్తం చేయడంతో వెంటనే రైలును నిలిపివేశారు.



13లో..

# బ్యాంకు ఉద్యోగి దారుణ హత్య

- ఉలిక్కిపడ్డ వరంగల్ నగరం
- రంగంపేట లో నిలిచి ఉన్న కారులో మృతదేహం
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు



3లో..

# నష్టం జరిగితే కానీ స్పందించని అధికారులు





మొదటిపేజీ తరువాయి


కనీసం కాలేజీ పేరుతో బోర్డులు లేకుండా నగరం లో ఎన్నో కాలేజ్ లు నడుస్తున్నాయి. అక్కడ ఏమైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులో తెలియని పరిస్థితి. కార్పోరేట్ విద్య పేరుతో కొట్లు సంపాదిస్తూ, అధికారులను మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్న రు. ఒకటే చోట తరగతి గదులు,అక్కడే బోజనాలు ,అక్కడే రాత్రి పడుకోవడం ఒక అపార్ట్మెంట్ లో క్లాస్ లు నడిపిస్తున్నారు. అస్సలు సంబంధిత అధికారులు పట్టింపు లేనట్టు వుండడం పుట్ట గొడుగులు మాదిరిగా కాలేజీ లు ప్రారంభం అయ్యాయి.

ఇటీవల హైదరాబాద్ లో ప్రవేట్ కాలేజీ లల్లో రోజుకో ఇంటర్ విద్యార్థులు చనిపోవడం అందరూ గమనిస్తున్నారు. అదే మాదిరిగా హన్మకొండ ,వరంగల్ జిల్లాల్లో కోకొల్లలుగా వెలిసిన కాలేజీ లో చదువుతున్న విద్యార్థులు ,వారి తల్లిదండ్రులు బయంవడుతున్నారు. చీకటిలో చదువులు వారికి వేరే వ్యాపకం ఉండదు. ర్యాంక్ లు అంటూ చదువు చదువు లు అంటూ పిల్లల ప్రాణాలకు ఎక్కడ ముప్పు వుందో నని తల్లిదండ్రులు బయంవడుతున్నారు. చదువుతో పాటు ఆట పాట వుంటే కొంత రిలాక్స్ అవుతారు విద్యార్థులు. పర్మిషన్ లేని కాలేజీ లో పరిస్తితి ఏమిటి? పర్మిషన్ లేకుండా యదేచ్ఛగా అకాడమీలు గా చెలామణి అవుతున్న కాలేజీ ల పరిస్థితి ఏమిటి. అక్కడ నష్టం జరిగితే బద్యులు ఎవరు అని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. అక్కడ కాలేజీ వుందని పిల్లల్నీ జాయిన్ చేసిన తల్లిదండ్రులు ఎందరో ఉన్నారు. అస్సలు అది కాలేజీ కాదు అని తెలిసి లబో దిబో అంటున్నారు. చదువుతున్న కాలేజీ పేరుతో ఇంటర్ బోర్డు సర్టిఫికెట్ లు రావని తెలిసి తల్లిదండ్రులు ఆచార్య పోతున్నారు. చదువుతున్న కాలేజీ ఒక్కటి రేపు ఇంటర్ పాస్ అయ్యాక వచ్చే సర్టిఫికెట్ మరొకటి అని తెలిసి అవక్కు అవుతున్నారు. ఒక్క కాలేజీ కొన్ని పరిమితమైన సీట్లు మాత్రమే ఉంటాయన్న విషయం తల్లి దండ్రులకు తెలియదు.సెక్షన్ లు ఒకటి రెండు వున్న వేల సంఖ్యలో చదివే విద్యార్థులకు ఆ కాలేజీ సర్టిఫికెట్లు రావనే విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇపుడు చేసేది ఏమీ లేక వాపోతున్నారు.

**కలెక్టర్ జోక్యం అవసరం...**

ఇప్పటికైనా కలెక్టర్లు హన్మకొండ 7 జిల్లాలో ఎన్ని కాలేజీ లు ఉన్నాయి, వాటికి ఎంత మంది విద్యార్థులకు అవకాశం ఉంది అనే లెక్కలు తీయాల్సిన అవసరం ఉంది. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకుండా వారికి బంగారు భవిష్యత్ ఇవ్వాలని తల్లితండ్రులు కోరుకుంటున్నారు. రాబోయే రోజుల్లో ఎలాంటి నష్టాలు జరగకుండా అధికారులు చొరవ చూపాలని విద్యావేత్తలు ఆశపడుతున్నారు.

# ఇచ్చిన హామీలు వెంటనే అమలు పరచాలి



**తరిగొప్పుల, డిసెంబరు 3 ప్రభాతవార్త :**

గొర్రెల మేకల పెంపకందారుల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తరిగొప్పుల మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుకై ధర్నా చేపట్టి అనంతరం ఎమ్మార్వో నాగేశ్వర చారికి జిల్లా, మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు ఆవుల ప్రభాకర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్‌పార్టీ గొల్లకురుమలకు గతంలో రెండో విడత గొర్రెల పంపిణీ కోసం డీడీలు తీసిన వారందరికి గొర్రెల పంపిణీచేస్తామని, మిగిలి ఉన్న వారందరికి ఒక్కొక్కరికి రెండులక్షల చొప్పున గొర్రెలు కొనుగోలు కోసం నగదు బదిలీ చేస్తామని, ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్రెల కాపరులకు 10లక్షలు ఎక్స్‌గ్రేషియా, 50సంవత్సరాలు దాటినా గొల్లకురుమలందరికి నెలకురూ.5వేలు పెన్షన్ ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, కనీసం గొల్లకురుమల సమస్యల పరిష్కారం కోసం ఈ ప్రభుత్వం ఊసెత్తడం లేదని ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఈనెల 9న ప్రజాభవనన ముట్టడికి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భారీ ఎత్తున గొల్లకురుమలు పార్టీలకు అతీతంగా కదిలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల సలహాదారుడు ఆవుల శ్రీనివాస్, గొలుసుల సారయ్య, బత్తుల వెంకటేష్, మేకల ఇస్తారి, బొమ్మేనా సంపత్, బాలయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జీపీ సిబ్బంది అందరి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి





**బచ్చన్నపేట, డిసెంబరు 3 ప్రభాతవార్త :**

మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో ఇప్పటి వరకు పనిచేస్తున్న సిబ్బంది వివరాలను ఆన్‌లైన్‌లోనమోదు చేయాలని జీపీ ఉద్యోగుల సంఘం నాయకులు కొమురవెల్లి శ్రీనివాస్, ప్రభాకర్, నాగయ్య, బాబుగౌడ్ ఎంపీడీవో మల్లికార్జున్‌కు వినతిపత్రం అందచేశారు. ఆన్‌లైన్ ప్రక్రియలో భాగంగా ఎంపీడీవో కార్యాలయం నుంచి కమిషనర్‌కు పంపించిన జాబితాలో ఉన్న పేర్లు ఎంపీడీవోకు వచ్చిన జాబితాలో కొందరికి లేకపోవడంతో ఆయా గ్రామాల సిబ్బంది తీవ్ర ఆందోళనకు గురయ్యారని అన్నారు. జనాభా ప్రకారం ఇప్పటివరకు పనిచేస్తున్నగ్రామ పంచాయతీల్లో తక్కువ పేర్లు రావడంతో ఆటు పంచాయతీ కార్యదర్శులు తలలు పట్టుకుంటున్నారని అన్నారు. అంతేకాకుండా జాబితాలో ఎక్కువ పేర్లు వచ్చినా జనాభా ప్రకారమే ఆన్‌లైన్ చేస్తామని ఎంపీడీవో చెప్పడంతో ఎవరిపేర్లు ఎక్కించాలో తెలియక కార్యదర్శులు నానా పాట్లు పడుతున్నారన్నారు. తనకు డీపీవో నుంచి వచ్చిన జాబితా ప్రకారమే ఆన్‌లైన్ చేస్తామని వివరాలునమోదు చేస్తామని ఎంపీడీవో చెప్పడంతో ఎవరిపేర్లు తొలగించాలని, ఎవరి పేర్లు ఎక్కించాలో తెలియక కార్యదర్శులు నానా పాట్లు పడుతున్నారని అన్నారు. తనకు డీపీఓ. నుంచి వచ్చిన జాబితా ప్రకారం ఆన్‌లైన్ చేస్తామని, వివరాలు నమోదు చేస్తామని ఎంపీడీవో చెప్పడంతో ఉద్యోగులు అసంతృప్తికి గురయ్యారన్నారు. తాముసంతకాలు పెట్టి ఇస్తామని వాళ్లపేర్లు నమోదు చేయాలని కార్యదర్శులు చెప్పినా కూడా ఎంపీడీఓ వినకపోవడం పట్ల ఉద్యోగులు ఇబ్బందుల పాలయ్యారన్నారు. ఈమేకు జిల్లా పంచాయతీ అధికారి స్వరూపారాణికి వివరణ కోరగా తాము పనిచేస్తున్నటువంటి అందరిపేర్లు నమోదు చేయాలని ఆదేశాలు ఇచ్చామని చెప్పినా ఇక్కడ ఆ ఆదేశాల పాటించలేదన్న విమర్శలు వస్తున్నాయని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఎంపీడీవో స్పందించి పనిచేస్తున్న అందరి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కోరుతూ వినతిపత్రం అందించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో కారోబార్లు శ్రీనివాస్, సురేష్, అశోక్, రాజు లలిత, శ్యామల, సిబ్బంది నర్సయ్య, సుధాకర్, బుచ్చయ్య, ప్రభాకర్, మల్లయ్య భాగ్య, యాదయ్య, యాదగిరి, ఎల్లమ్మ, పర్శయ్య పాల్గొన్నారు.

# ఘనంగా వికలాంగుల దినోత్సవ వేడుకలు



**పాలకుర్తి, డిసెంబరు 3 ప్రభాతవార్త :**

ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా మండల విద్యావనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో దివ్యాంగ విద్యార్థుల ఆట పాటలతో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రత్యేక బోధనతోపాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారిని అన్నిరంగాలలో అభివృద్ధి పరచాలని కోరారు. అంగవైకల్యాన్ని అధిగమించి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం ఆటల పోటీలలోగెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో చెన్నూరు పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు రమేష్, బమ్మెర ప్రధానోపాధ్యాయులు ముచింతల రామ్మోహన్‌రావు, ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు విజేందర్, రాజశేఖర్, తాడూరి రమేష్, దువ్వ ఇందిర, పాలకుర్తి ప్రాథమిక పాఠశాల హెచ్ఎం చిదురాల శ్రీనివాస్, ఎమ్మార్సీ సిబ్బంది కిషన్, నరేష్, సునీత, అరుణ, సాంబయ్య, మల్లేశ్, వీరస్వామి పాల్గొన్నారు.

# మెగా ఫుడ్ పార్కును సందర్శించిన కలెక్టర్

**5న జరిగే విజయోత్సవ మహాసభకు సన్నాహాలు**

**పార్కులో ఎక్కువ స్టాల్స్‌ను ఏర్పాటు చేయండి : కలెక్టర్**

**సత్తుపల్లి డిసెంబరు 3 ప్రభాత్‌వార్త**

సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామంలో 200 ఎకరాల్లో నిర్మించిన మెగా ఫుడ్ పార్కులో ఈనెల 5వ తేదీన జరప తలపెట్టిన పెట్టిన ప్రజాపాలన ప్రజా పాలన విజయోత్సవ బహిరంగ సభకు డిప్యూటీ సీఎంతో పాటు నలుగురు మంత్రులు వస్తున్న సందర్భంగా బహిరంగ సభ ప్రదేశాన్ని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజుమ్మల్ ఖాన్ మంగళవారం సందర్శించారు అదేవిధంగా మెగా పార్కులో నిర్మించినటువంటి వివిధ ప్రాసెస్ యూనిట్లను ఆరోజు మంత్రులు సే ప్రారంభోత్సవం ఉన్న దృష్ట్యా పార్కులో ప్రజలకు ఉపయోగపడే విధంగా స్టాల్స్ ను ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ అధికారులను కలెక్టర్ ఆదేశించారు ఈనెల 5న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్, పరిశ్రమలు వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రివర్యులు శ్రీధర్ బాబు, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి లు పాల్గొని బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ ను ప్రారంభించనున్న నేపథ్యంలో కలెక్టర్, మెగా ఫుడ్ పార్క్ ను సందర్శించి, తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ అధికారులతో మంగళవారం చర్చించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులునాయకులు డా. మట్టా దయానంద్ విజయకుమార్, టీజీఐఐసీ సీఈ వినోద్ కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్మరత్ చంద్ర, జోనల్ మేనేజర్ మహేశ్వరరావు, కల్లూరు ఆర్డిఒ రాజేంద్ర గౌడ్, ఎమ్మార్వో యోగేశ్వరరావు, ఎంపీడీవో నాగేశ్వరరావు, ఎంఈఓ. హు రాజేశ్వరరావు, నాయకులు చల్లగుల్ల నరసింహారావు గాదె చెన్నారావుఅధికారులు, తదితరులు ఉన్నారు.

# సింగరేణి ఉచిత కంటి ఆపరేషన్లు

**మణుగూరు, ప్రభాతవార్త,డిసెంబర్ 03 ః**

సింగరేణి సంస్థ యాజమాన్యం సామాజిక బాధ్యతలో భాగంగా మణుగూరు ఏరియా సింగరేణిప్రభావిత, పరిసర గ్రామాల్లోని నిరుపేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా సింగరేణి ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన కంటివైద్యశిబిరంలో పాల్గొని మాట్లాడారు. మణుగూరు ఏరియా ప్రభావిత, పరిసర 25గ్రామాలలో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించి కంటిజబ్బు బాధితులను గుర్తించినట్లు తెలిపారు. 29మంది కంటి వ్యాధిగ్రస్తులను ఆపరేషన్‌కు తరలించనున్నట్లు ఈ నెల 5న సికింద్రాబాద్ పుష్పగిరి ఆస్పత్రిలో ప్రభుత్వ వైద్యవిభాగం సౌజన్యంతో ఉచిత ఆపరేషన్లు చేయించడం జరుగుతుందన్నారు. ఇందుకుగాను వారికి ఉచితరవాణ, భోజన సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు.

## రైతంగానికి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

నర్సంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త




కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు అన్నారు. మంగళవారం వారు ఆర్డీవో కార్యలయంలో ఏవో శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, వ్యవసాయ కార్మికులకు జీవన బృతి కింద 12 వేలు చెల్లించాలని, అర్హులైన పేదలందరికి ఇంటి స్థలం మంజూరు చేయాలని, ఇంటి నిర్మాణానికి 10లక్షల రూపాయలు కేటాయించాలని, వృద్దాప్య పెన్షన్ 4వేలు, వికలాంగులకు 6వేలు, ఆటో డ్రైవర్లకు సం.కి రూ.12వేలు అందజేయాలని, పేదలందరికి ఇంటి స్థలాలు మంజూరి చేసి నిర్మాణానికి పది లక్షల రూపాయలు కేటాయించాలన్నారు. రేషన్ కార్డులు మంజూరి చేయాలన్నారు. అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ నాయకులు దార లింగన్న, బానోతు జవహార్‌లాల్, టీయూసీఐ డివిజన్ నాయకులు సింగరబోయిన కట్టన్న, శ్రీరామోజు భద్రచారి, మోతె వీరారెడ్డి, రాజేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా పలువురికి ప్రశంస పత్రాలు

చెన్నారావుపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త




దివ్యాంగుల విభాగంలో ప్రతిభ కనబర్చి లక్ష్యాన్ని పూర్తిచేసుకున్న మండలానికి చెందిన పలువురు ప్రభుత్వ సిబ్బందికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు. మహిళలకు అధిక రుణాలు అందివ్వడంలో, ఎన్నికల సమయంలో విధులు నిర్వహించిన అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్ జాతీయ ఉపాధిహామి పథకం ద్వారా వికలాంగులకు పనిదినాలు కల్పించడంలో కాల్‌నాయక్‌తండా గ్రామపంచాయతీ కార్యదర్శి వికాస్, ఐకేపీలో ఎంఎస్ఏ పుప్పాల రజిత, ఉప్పరపల్లి వీవోఏ కందుల శరత్‌బాబు, ఉపాధిహామి కార్యాలయం కంప్యూటర్ ఆపరేటర్ రాదమ్మలు ఎంపికయ్యారు. ఈ మేరకు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజి ఆడిటోరియంలో నిర్వహించారు. దీంతో ఎంపికైన వారంతా జిల్లా కలెక్టర్ సత్యశారద, జిల్లా డిజబుల్ వెల్ఫేర్ ఆఫీసర్ కృష్ణవేణి, డీఆర్డీవో కౌసల్యదేవిల చేతుల మీదుగా అవార్డుతో పాటు ప్రశంస పత్రం అందుకున్నారు.

## మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

చెన్నారావుపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త

మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు మంగళవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ యూత్ గ్రామ అధ్యక్షుడు కూస కర్ణాకర్ తండ్రి సంపత్ అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి పులి వెంకటరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్‌లు గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట కూస సుదర్శన్, కూస వెంకటరెడ్డి, బొంత శ్రీనివాస్, దేవేందర్, మండల యువజన అధ్యక్షుడు బండి హరీష్, బాలునాయక్, మెండె విజేందర్, పెండ్లి రాజేందర్, నిలి గొండ సూరయ్య, రాజయ్య, మహేందర్, మల్లయ్య ఉన్నారు.



## వికలాంగులకు మనోధైర్యం కల్పించాలి

దుగ్గొండి, డిసెంబర్ 3, ప్రభాతవార్త




సమాజంలో వికలాంగులను చేరదీసి మనోధైర్యం కల్పించాలని మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ హైస్కూల్‌లో మంగళవారం వికలాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో వికలాంగులను చేరదీసి ఆత్మస్థయిర్యాన్ని పెంపొందించాలన్నారు. చిన్నచూపు చూడకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సిఆర్‌పిలు భాస్కర్, అరుణ, కృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఉద్యోగి దారుణ హత్య

**ఉలిక్కిపడ్డ వరంగల్ నగరం**

**రంగంపేట లో నిలిచి ఉన్న కారులో మృతదేహం**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు**

వరంగల్‌క్రై ప్రభాతవార్త



ఒక వైపు చోరీలు మరోవైపు నిన్న జరిగిన బ్యాంకు ఉద్యోగి దారుణ హత్య సంఘటనతో వరంగల్ నగర ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం తెల్లవారుజామున వరంగల్ నగరంలోని రంగంపేట లో బ్యాంకు ఉద్యోగిని కిరాతకంగా హత్య చేసి కారులో తాళ్లతో కట్టేసి ఉన్న మృతదేహాన్ని చూసి నగరం ఒక్కసారిగా ఉలిక్కి పడింది.

**వివరాల్లోకెళ్తే..:** పోలీసులు తెలిపిన కథనం ప్రకారం మృతుడు హనుమకొండ దక్షిణగర్ కాలనీకి చెందిన వెలిగేటి రా జమోహన్ తండ్రి పేరు వెంకటాద్రి వయసు 62 సంవత్సరాలు కులం పద్మశాలి అని ఇతను కాకతీయ గ్రామీణ బ్యాంకు మేనేజర్ గా రిటైర్డ్ అయ్యారని పోలీసులు గుర్తించారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు మృతుడిని హత్య చేసి టిఠ36ఔ1546 కారు వెనుక భాగంలో తాళ్లతో కట్టి పడేసి ఆ కారును కేఎంసీ ఎదురుగా ఉన్న రంగంపేట ప్రాంతంలోని గల్లీలో కారును వదిలి పరారయ్యారని విషయం తెలుసుకున్న మట్టెవాడ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీం ద్వారా వివరాలు సేకరించారు. ఈ క్రమంలో మృతిని సోదరుడు వెలిగేటి రాజగోపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు బృందాలుగా ఏర్పడి దర్యాప్తు చేపట్టామని మట్టెవాడ ఇన్స్పెక్టర్ తుమ్మ గోపి తెలిపారు

## గౌడ కులస్తులు ఐకమత్యంతో ముందుకు సాగాలి

రఘునాథపల్లి, డిసెంబరు3 ప్రభాతవార్త :

గౌడ కులస్తులు పార్టీలకు అతీతంగా ఐకమత్యంతో ముందుకు సాగాలని గోపా జిల్లా అధ్యక్షుడు మేకపోతుల ఆంజనేయులుగౌడ్ పిలుపు నిచ్చారు. మంగళవారం మండలకేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో గోపా మండల అధ్యక్షుడు పుల్లరవిగౌడ్ అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్తమ ఫలితాలు సాధించిన గౌడ విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించడంతోపాటు ఆర్థికంగా ఇబ్బందులకు గురయ్యే విద్యార్థులకు గోపా అండగా ఉంటుందన్నారు. గోపాను గ్రామ గ్రామాన విస్తరించనున్నట్లు సభ్యత్వ నమోదును ముమ్మరంగా చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం గోపా నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు బైరగోని శ్రీనివాస్, చిల్పూరు మండల అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## కారు ద్విచక్ర వాహనం డీ

**-ఇద్దరు ప్రైవేటు ఉపాధ్యాయులకు తీవ్ర గాయాలు**

**-విషమంగా ఇద్దరి ఆరోగ్య పరిస్థితి**

నర్సంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త



కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఇద్దరు ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులకు తీవ్ర గాయాలైన సంఘటన నర్సంపేట వరంగల్ ప్రధాన రహదారిపై నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్దార్థ గురుకుల విద్యాలయంలోని ఉపాధ్యాయులు క్రిష్ణమోహన్, జగదీశ్వర్‌లు వరంగల్‌లోని డీఈవో కార్యాలయానికి వెళ్లి తిరిగి వస్తున్నారన్నారు. ఈ క్రమంలో ప్రధాన రహదారిపై కొమ్మాల గ్రామ సమీపంలో కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిందన్నారు. ఈ ఘటనలో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయన్నారు. వెంటనే వీరిని చికిత్స నిమిత్తం వరంగల్‌కు తరలించారన్నారు.

**-విషమంగా ఇద్దరి ఆరోగ్య పరిస్థితి....**

కాగా ద్విచక్ర వాహనాన్ని నడుపుతున్న కృష్ణమోహన్ కాలు పలు చోట్ల విరిగి తీవ్ర గాయాలయ్యాయన్నారు. అలాగే మరో ఉపాధ్యాయుడు జగదీశ్వర్ బలమైన గాయాలయ్యాయన్నారు. వీరిద్దరి పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. కాగా ప్రమాద ఘటన విషయం తెలుసుకున్న వెంటనే గురుకులం కరస్పాండెంట్ కందిగోపాల్‌రెడ్డి ప్రిన్సిపాల్ కర్ణాకర్‌రెడ్డిలు ఇతర ఉపాధ్యాయులు హుటాహుటిన వరంగల్‌కు చేరుకున్నారు. వారిద్దరికి మెరుగైన వైద్యం అందించేదుకు వారు అక్కడే ఉన్నారన్నారు. కాగా ఈ ప్రమాదానికి కారకుడైన బాధ్యుడిపై చర్యలు తీసుకోవాలని బాధితులకు సంబందించిన వ్యక్తులు గీసుగొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## హరిత చిత్రపటానికి నివాళులర్పించిన సుందర్‌రాంరెడ్డి

దేవరుప్పుల, డిసెంబరు3 ప్రభాతవార్త :



మండలంలోని నీర్మాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల రవి సతీమణి హరిత దశదిన కర్మ మంగళవారం నీర్మాలలో జరగగా కార్యక్రమానికి పార్టీ జిల్లానాయకులు పల్లాసుందర్ రాంరెడ్డి హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా హరిత ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు బస్వ మల్లేశం, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమన్న, మండలపార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోతాటి నరసింహులు, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు గద్దం రాజు, సీనియర్ నాయకులు కొత్త జలంధర్‌రెడ్డి, అనంతోజు కృష్ణమూర్తి, యాదగిరి, ఇంటి మల్లారెడ్డి, దాయకర్‌రెడ్డి, పానుగంటి గిరి, యాదగిరి, నిరంజన్‌రెడ్డి, నవీన్‌రెడినడ, సోమన్న, మల్లేశ్, దయాకర్, పరుశరాములు, యువజన నాయకులు బానోతు నవీన్‌నాయక్, పానుగంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గోపా అధ్యక్షుడిగా పుల్లరవిగౌడ్

రఘునాథపల్లి, డిసెంబరు3 ప్రభాతవార్త :



గౌడ అఫిషియల్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రఘునాథపల్లి మండల అధ్యక్షుడిగా ఇబ్రహీంపురం గ్రామానికి చెందిన పుల్లరవిగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా రవిగౌడ్, ప్రధాన కార్యదర్శిగా గౌని శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా గద్దమీది కిరణ్, శంకరి శ్రీనివాస్, కోశాధికారిగా ముప్పిడి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మల్కాపురం శ్రీకాంత్, కార్యదర్శులుగా కుర్ర సురేందర్, మాచర్ల శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు.




# విద్యుత్ ఉచ్చులు బిగిస్తే కఠిన చర్యలు

**-కరెంట్ తీగలు అమర్చితే సమాచారం అందించాలి**

**-జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అడవులల్లో వన్య ప్రాణుల కోసం, పంట పొలాల రక్షణ నెపంతో పంట చుట్టూ విద్యుత్తు వైర్లు అమర్చితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే హెచ్చరించారు. మంగళవారం వారు మాట్లాడుతూ..విద్యుత్తు ఉచ్చుల వల్ల మనుషులకు, జంతువులకు ప్రమాదాలు సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. కొందరు వ్యక్తులు తమ పంట పొలాలకు రక్షణ నిమిత్తం, మరికొంత మంది వన్య ప్రాణులను వేటాడుట కొరకు కరెంట్ తీగలను ఉచ్చులుగా అమరుస్తున్నారని, దీంతో గతంలో కాటారం అటవీ ప్రాంతంలో గ్రేహౌండ్స్ బలగాలు కూంబింగ్ నిర్వహిస్తుండగా గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ ఆడే ప్రవీణ్ చనిపోయారని, 4రోజుల క్రితం భూపాలపల్లి మండలం నేరేడుపల్లి గ్రామ శివారులో తన వ్యవసాయ భూమి వద్దకు వెళుతుండగా అడవి పందుల కోసం పెట్టిన విద్యుత్ తీగల వల్ల అదే గ్రామానికి



చెందిన మేకల రవి చనిపోయారని, జిల్లాలో ఇటువంటి ఘటనలు జరిగిన నేపథ్యంలో రైతులు పంట రక్షణ కొరకు తమ పొలాల వద్ద కరెంట్ తీగలు పెట్టకూడదని, దీని కొరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ఇక మీదట ఎవరైనా విద్యుత్ తీగలు అమర్చితే ఉపేక్షించేది లేదని, నిందితులపై కేసులు నమోదు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ కిరణ్ ఖరే హెచ్చరించారు. ఎవరైనా కరెంటు వైర్లతో ఉచ్చులు అమర్చితే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు.

## గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

**-జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్**

*మహముత్తారం, డిసెంబర్ 3, ప్రభాతవార్త*



గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మధుసూదన్ అన్నారు. మహముత్తారం మండలకేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. పిహెచ్‌సీలో ఏర్పాటు చేసిన ఆశ 'డే' కార్యక్రమంలో పాల్గొని, వైద్య సేవలపై సలహాలు, సూచనలు అందజేశారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలన్నారు. అనంతరం మండలంలోని బోర్లగూడెం హెల్త్ వెల్‌నెస్ సెంటర్(సబ్‌సెంటర్)ని పరిశీలించారు. కార్యక్రమంలో మహముత్తారం వైద్యాధికారి డాక్టర్ సందీప్, డిపిఓ చిరంజీవి, డిస్ట్రిక్ట్ ఏపిడమాలోజిస్టు భాష్య నాయక్, డిడిఎం మధుబాబు, సిహెచ్‌ఓ విద్యాసాగర్, సూపర్‌వైజర్స్ హేమలత, రమాదేవి, ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ప్రభుత్వం అందించే అన్ని పథకాలు వర్తింపజేస్తాం

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-దివ్యాంగులకు ఎన్నో అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తుంది**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



దివ్యాంగలకు ప్రభుత్వం అందించే అన్ని పథకాలు వర్తింపజేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో మహిళా, శిశు, వయోవృద్ధుల, దివ్యాంగుల, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి దివ్యాంగులకు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. దివ్యాంగులు తమ సామర్థ్యాలను నిరూపించుకునే ఎన్నో అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. వేడుకలలో దివ్యాంగ చిన్నారులు సాంస్కృతిక ప్రదర్శనను వీక్షించారు. అనంతరం క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, కౌన్సిలర్లు రవీందర్, శ్రీను, రేణుక, వివిధ స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, దివ్యాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాణసంచా ముట్టిస్తుండగా బాలునికి తీవ్ర గాయాలు

*కాటారం, డిసెంబర్ 3, ప్రభాతవార్త*



కాటారం మండలానికి చెందిన తాళ్లపల్లి యశ్వంత్ అనే 8ఏండ్ల బాలుడు బాణసంచా ముట్టిస్తుండగా అవిపెల్లి ముఖం మొత్తం కాలిపోయి ఉన్న బర్న్ కేస్ సోమవారం కాటారం అంబులెన్స్ నుండి భూపాలపల్లికి వచ్చినట్లు 108 డిస్ట్రిక్ట్ మేనేజర్ మెరుగు నరేష్ తెలిపారు. అదేవిధంగా మంగళవారం జిల్లా ఆసుపత్రిలో ఉన్న డాక్టర్స్ మెరుగైన వైద్యం కోసం ఎంజిఎం రాయగా భూపాలపల్లి అంబులెన్స్‌లో ఎంజిఎంకి తరలించినట్లు తెలిపారు. తరలించే క్రమంలో ఈఎంటి ఎం.రాజు, పైలెట్ విజయ్ కుమార్ ఉన్నట్లు తెలిపారు.

## బ్యాంకు రుణాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



ప్రజాపాలన..ప్రజా విజయోత్సవ వేడుకల సందర్భంగా 14మహిళా స్వయం సహాయక సంఘాలకు 1.66కోట్లు, 75మంది వీధి వ్యాపారులకు 22.50లక్షలు బ్యాంకు రుణాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం పంపిణీ చేశారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు, వీధి వ్యాపారులకు ప్రజాపాలన, ప్రజా విజయోత్సవ వేడుకల సందర్భంగా బ్యాంకు రుణాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ, మున్సిపల్ కమీషనర్ రాజేశ్వర్, కౌన్సిలర్లు రవీందర్, శ్రీను, రేణుక, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లంచం ఇవ్వకండి..అవినీతి నివారణకు మద్దతు ఇవ్వండి

**-అవినీతి రహిత సమాజం కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలి**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-కలెక్టర్ ఛాంబర్‌లో గోడ ప్రతుల ఆవిష్కరణ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

అవినీతి రహిత సమాజం కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో అవినీతిని నిర్మూలిద్దాం..దేశాన్ని అభివృద్ధి చేద్దాం..అనే నినాదంతో అవినీతి నిరోధక శాఖ రూపొందించిన గోడ ప్రతికను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..లంచం ఇవ్వకండి..అవినీతి నివారణకు మద్ధతు ఇవ్వండని ప్రజలకు పిలుపునిచ్చారు. లంచం ఇవ్వడం తీసుకోవడం నేరమని, లంచం అడిగితే అవినీతి నిరోధక శాఖ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, అవినీతి నిరోధక శాఖ సిఐ రాజు, జిల్లా అధికారులు డిఆర్డీఓ నరేష్, అవినాష్, విజయ భాస్కర్, సంజీవరావు, శ్రీనివాస్, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేస్తుంది

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-అవగాహన పెంచడం కోసమే 2కే రన్**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*




ప్రజాపాలన, ప్రజా విజయోత్సవాల8ఉ సందర్భంగా జిల్లా కేంద్రంలోని డా.బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానం నుండి డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహం మెయిన్ రోడ్డు వరకు 2కే రన్ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, జిల్లా అదనపు కలెక్టర్‌లు అశోక్ కుమార్, విజయలక్ష్మీ, అన్ని శాఖల జిల్లా అధికారులు, పట్టణ ప్రజలు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కెసిఆర్ బాటలో రేవంత్‌రెడ్డి

**ప్రభుత్వాలు మారిన మా తలరాతలు మారలేదు**

**ఆర్టీసీ కార్మికుల ఆవేద**

**డిసెంబర్ 5న బస్సు భవన్ ముట్టడికి ఆర్టీసీ జాక్ పిలుపు**

**ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించకపోతే సమ్మె తప్పదు**

**త్వరలో సమ్మె బాటలో ఆర్టీసీ కార్మికులు ?**

*డిసెంబర్ 3 ప్రభాతవార్త బాలసముద్రం*



తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఆర్టీసీ కార్మికుల ఆవేదన వర్ణనాతీతంగా ఉంది,ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 27 రోజులు ఎక్కడ బస్సులను అక్కడే నిలిపివేసి ఉమ్మడి రాష్ట్రాన్ని స్తంభింపజేసి అప్పటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ఇచ్చే విధంగా పోరాటం చేసిన వారిలో ఆర్టీసీ కార్మికులు ముందు వరుసలో ఉన్నారు అనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. ఈ విషయాన్ని టిఆర్ఎస్ ప్రభుత్వం రాకముందు కెసిఆర్ స్వయంగా ఆర్టీసీ కార్మికుల సమ్మెను, కార్మికులు మిలీనియం మార్చ్ లో పాల్గొన్న విషయాన్ని తెలియజేస్తూ తమ ప్రభుత్వం వస్తే ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తానని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో సమానమైన వేతనాలు ఇస్తానని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తానని ఇంకా అనేక వాగ్దానాలు చేశాడు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి, టి ఆర్ యస్ ప్రభుత్వం వచ్చిన తదనంతరం కెసిఆర్ 10 ఏళ్ల పాలనలో కేవలం ఆర్టీసీ కార్మికులకు ఒకే ఒక పిఆర్సి ఇవ్వడం జరిగింది, తమ సమస్యల సాధన కోసం ఆర్టీసీ కార్మికులు 2019 అక్టోబర్ 5న సమ్మెలోకి వెళ్లి సుమారు 55 రోజులు సమ్మె చేయడం జరిగింది. కానీ ఆ సమ్మె ని కేసీఆర్ ప్రభుత్వం పోలీసు బలగాలతో పూర్తిగా అణిచివేసి సమ్మెను నిర్వీర్యం చేసి యూనియన్లను రద్దుచేసింది. అనేకమంది కార్మికులు సమ్మె సమయంలో కేసులపాలై ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. సమ్మె సమయంలో సుమారు 38 మంది కార్మికులు కొంతమంది హార్ట్ స్ట్రోక్ ల తో మరి కొంతమంది ఆత్మహత్యలతో పరిపరి విధాలుగా చనిపోవడం జరిగింది. 55 రోజులు సమ్మె చేసిన తమ డిమాండ్స్ పరిష్కారం కాకపోగా వారిపై మరింత నిర్బంధం పెరిగిందని యూనియన్ల రద్దుతో అధికారులు తమ ఇష్టానుసారంగా వ్యవహరించడం మొదలుపెట్టారు అని అన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా చాలా డిపోల్లో అధికారులు కార్మికులపై ఉక్కు పాదం మోపి వారిపై అనేక విధాలుగా వేధింపులు మొదలుపెట్టారు,ముఖ్యంగా కిలోమీటర్లు పెంచడం, స్పెషల్ ఆఫ్ డ్యూటీలను సింగిల్ క్రూ డ్యూటీలుగా మార్చడం, ఇవ్వాల్సినంత ఓటి ఇవ్వకుండా, మార్చిన డ్యూటీలకు వీగి ని తగ్గించి శ్రమ దోపిడి చేయడం, ప్రశ్నించిన వారిపై చార్జి షీట్లు, సస్పెన్షన్లు, రిమూవల్స్, ఇంక్రిమెంట్లు పోస్ట్ పోన్లు, కుమ్ములేటివుల రూపంలో అనేక విధాల పనిష్మెంట్లు పెరిగాయని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక రిటైర్మెంట్ అయిన ఉద్యోగుల స్థానంలో తిరిగి రిక్రూట్మెంట్ లేని కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి డిపోలో సుమారు 20 నుండి 30 మంది కండక్టర్ డ్రైవర్లు డ్యూటీ చేసిన తర్వాత తిరిగి డబుల్ డ్యూటీ (డీడీ) లు చేస్తూ అనారోగ్యం పాలవుతున్నారు. గత సంవత్సరం డిసెంబర్ 9న మహాలక్ష్మి పథకం అమల్లోకి వచ్చిన తర్వాత పెరిగిన రద్దీతో నరకేతన పడుతూ డ్రైవర్ కండక్టర్లు విధులు నిర్వహిస్తున్నారు. ఇట్టి విషయాన్ని కార్మిక సంఘాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన నిమ్మకు నీరెత్తినట్లు ఉంది ఈ ప్రభుత్వం. అంతేకాక రిటైర్మెంట్ అయిన కార్మికుల 2017 పిఆర్సి ఏరియర్స్, డి ఎ ఏరియర్స్, లీవ్ ఎన్ క్యాష్ మెంట్ డబ్బులు ఇంతవరకు చెల్లించలేదు. గత సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ అనేక వాగ్దానాలు చేసింది, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆర్టీసీ కార్మికుల సమస్యలను పెట్టి ప్రచారం చేసింది. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వారి సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తామని ఊరు ఊరు తిరిగి ప్రచారం చేయడం కూడా జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేయడంతో ఆర్టీసీ కార్మికులు కాంగ్రెస్ పార్టీ పై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రవ్యాప్తంగా ఓట్లు వేయడం జరిగిందని కార్మికులు ప్రభాతవార్తకు తెలియజేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్న నేటికీ వారి సమస్యలు ఏ ఒక్కటి పరిష్కారం కాకపోగా ఇంకా సమస్యలు పెరిగి, ఎక్కడ వేసిన గొంగళి అక్కడ లాగే ఉన్నాయని అన్నారు, దీనిని బట్టి ప్రభుత్వాలు మారిన మా రాతలు మారలేదని, కెసిఆర్ బాటలోనే రేవంత్ రెడ్డి నడుస్తున్నారని, ఒడ ఎక్కేదాకా ఓడ మల్లయ్య, ఓడ దాటాక బోడ మల్లయ్య అన్నట్లుగా పరిస్థితి తయారైందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో ప్రక్క కార్మిక సంఘాలు జేఏసీ లుగా ఏర్పడి కార్మిక సమస్యలపై ప్రభుత్వంపై పోరాడేందుకు సిద్ధమవుతున్నాయి. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు సమ్మెలోకి వెళ్లే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.

# ఉత్తమ సామాజిక సేవ అవార్డు అందుకున్న దైనంపల్లి మల్లికార్జున్

*.శాయంపేట డిసెంబర్ 3,*




ప్రభాతవార్త,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించిన ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకల సందర్భంగా గత 14 ఏండ్లు ఎన్ పి ఆర్ డి ఇండియా రాష్ట్ర అధ్యక్షులుగా వికలాంగుల హక్కుల కోసం పనిచేస్తున్న శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన దైనంపల్లి మల్లికార్జున్ కు తన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సామాజిక సేవ క్యాటగిరిలో మహిళ,శిశు,వికలాంగుల సంక్షేమశాఖ మంత్రి సీతక్క, వికలాంగుల కార్పొరేషన్ గౌరవ ఛైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మ, వికలాంగుల సాధికారిత శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ అనిత రామచంద్రన్, స్టేట్ కమి షనర్ బి శైలజ చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి ఉత్తమ సేవ అవార్డు ను అందుక న్నారు ఽ.కా ర్యక్ర మంలో ఎన్ పి ఆర్ డి ఇండియా జాతీయ అధ్యక్షులు తుడుం రాజేందర్, లక్ష్మి, మహమ్మద్ షఫీ లతో రాష్ట్ర వ్యాప్తంగా వందలాది వికలాంగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ దైనంపల్లి అవార్డుకు తన సేవలను గుర్తించి ప్రభుత్వంకు,ఉద్యమాలకు తనకు వెన్నంటి వున్న వికలాంగులకు ఎన్ పి ఆర్ డి ఇండియా, సభ్యులకు, సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు.

# బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న ఆకృత్యాలను నిలిపివేయాలని నిరసన

## హిందూ ధర్మ పరిరక్షణ సమితి పిలుపు

*డిసెంబర్ 3 ప్రభాతవార్త బాలసముద్రం*

:బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న ఆకృత్యాలను వెంటనే నిలిపివేయాలని కోరుతూ బుధవారం ఉదయం 10.30 కు హనుమకొండ వేయి స్తంభాల గుడి నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు నిరసన ర్యాలీని చేపట్టనున్నట్లు వరంగల్ మహా నగరానికి చెందిన హిందూ ధర్మ పరిరక్షణ సమితి ప్రతినిధులు ఏనుగొందుల రాజు, ప్రముఖ అడ్వకేట్ సముద్రాల కవిత, మిట్టపల్లి కపిల్ కుమార్ తెలిపారు. హనుమకొండ బాలసముద్రంలోని సామా జగన్మోహన్ స్మారక భవనంలో మంగళవారం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ భారతదేశ సహకారంతో స్వాతంత్ర్యాన్ని పొందిన బంగ్లాదేశ్ ప్రజలు, ప్రభుత్వం అక్కడ మైనారిటీలు గా ఉన్న హిందువులపై గత కొంతకాలంగా అనేక ఆకృత్యాలకు పాల్పడుతూ, హిందూ దేవాలయాలను ధ్వంసం చేస్తూ, హిందూ మహిళలపై అత్యాచారాలు చేస్తూ హింసాత్మక సంఘటనలకు పాల్పడుతున్నారని అన్నారు. దీనిని నిరసిస్తూ బంగ్లాదేశ్ లో కొన్ని హిందూ సంస్థలు ఉద్యమించడంతో ఇస్కాన్ సన్యాసులు కృష్ణ ప్రభుదాస్, చిన్మయకృష్ణను బాధ్యుడిగా చేస్తూ వారిని అరెస్టు చేశారని తెలిపారు. అంతేకాకుండా అక్కడ ఉన్న కొన్నిహిందూ సంస్థలపై బంగ్లాదేశ్ ప్రభుత్వం నిషేధం విధించిందని వారు అన్నారు. బంగ్లాదేశ్ లో ఇటీవల ఏర్పడిన ఛాందసవాద ప్రభుత్వం హిందువులపై కఠిన వైఖరి అవలంబిస్తుందన్నారు. ప్రజాస్వామ్య మార్గంలో అక్కడి హిందువులు స్వీయ రక్షణ కోసం ఉద్యమిస్తుండగా ప్రభుత్వం వారిని నిర్దాక్షిణ్యంగా అని చివేస్తుందన్నారు. భారతదేశంలోని హిందువులు, హిందూ సంస్థలు బంగ్లాదేశ్ హిందూ బాధితులకు మద్దతుగా, అక్కడ జరుగుతున్న ఆకృత్యాలను వెంటనే నిలిపివేయాలని కోరుతూ, అరెస్టు అయిన ఇస్కాన్ సన్యాసులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం నిరసన ర్యాలీని చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ సంస్థలు, దేవాలయాల కమిటీలు, ప్రతి హిందువు పాల్గొనాలని వారు కోరారు.






# లక్ష్యాలు ఉన్నతంగా ఉండాలి

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 3 ప్రభాతవార్త :*



లక్ష్యాలు ఉన్నతంగా ఉండాలి అని కేయూ వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్.ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన బి ఫార్మసీ, ఎంఫార్మసీ నూతన విద్యార్థుల ఓరియంటేషన్ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. కేయూ ఫార్మసీ విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నారని, పూర్వ విద్యార్థులుగా వారి సూచనలు, సలహాలు, ఆలోచనలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులు కాంపస్‌లో ఉన్న వనరులను వినియోగించుకోవాలని, గొప్ప పరిశోధనలు కళాశాల నుంచి వచ్చాయన్నారు. చదువులతో పాటు నైపుణ్యాలు పెంచుకోవాలని అన్నారు. జీవ, జీవన నైపుణ్యాలు పెంచుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్.ప్రసాద్ చేత రాయబడిన పుస్తకాలు ఆవిష్కరించారు. జనాభాకు తగ్గట్టుగా వైద్యసదుపాయలు అందించడంలో ఫార్మసీ విద్యార్థులు ముందుండాలన్నారు. పెరుగుతున్న జనాభా ఆరోగ్యం, వైద్య, అవసరాలకు తగ్గట్టుగా పరిశోధనలు చేయాలన్నారు. ఆచార్య బి.ప్రసాద్ చే రాయబడిన రెండు పుస్తకాలు సరళమైన భాష, విస్తృత సమాచారం,మంచి సబ్జెక్టు సరసమైన ధరతో ఉండటం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, డీన్ ఆచార్యజి.సమ్మయ్య, ఆచార్య జె.కృష్ణవేణి, డా.బి.నాగరాజు, డా.స్వరూపరాణి, డా.షాయెదా, సహాయ రిజిస్ట్రార్ డా.కోలా శంకర్‌తోపాటు పలువురు బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రశంసాపత్రం అందుకున్న పంచాయతీ కార్యదర్శి గందె రాజేందర్.

*శాయంపేట, డిసెంబర్ 3,*

ప్రభాతవార్త,మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో దివ్యాంగులకు అత్యధిక పని దినాలు కల్పించినందుకు మంగళవారం హన్మకొండలోని అంబేద్కర్ భవన్లో మైలారం పంచాయతీ కార్యదర్శి గందె రాజేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ అరికిల్ల సుమన్ లు ప్రశంస పత్రం అందుకున్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా డిఆర్డిఏ పిడి శ్రీనివాస్ చేతుల మీదుగా కార్యదర్శి రాజేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ సుమన్ లు ప్రశంస పత్రం అందుకున్నారు. ఉపాధి హామీలో అత్యధిక పని దినాలకు వెళ్లిన జోగంపల్లి గ్రామానికి చెందిన కొటం లక్ష్మీనారాయణ ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా వారికి పలువురు అభినందనలు తెలిపారు.



# శ్రీకాంతాచారి చిత్రపటానికి నివాళులు

*హసన్ పర్తి, నవంబర్ 3, ప్రభాతవార్త.*

..శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన హనుమకొండ జిల్లా ఆత్మ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బండి రజని రజిని కుమార్ లు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాంతచారి మరణం తర్వాత తెలంగాణ ఉద్యమం ఎగిసిపడడం ఉస్మానియా విశ్వవిద్యాలయం కాకతీయ విశ్వవిద్యాలయం యావత్ తెలంగాణ ప్రపంచమంతా ఒక్క తాటి మీదికి వచ్చి ఉద్యమం చేయడం వల్లే ఆనాడు గిశితి గవర్నమెంట్ మెడల వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగింది అని తెలిపారు. మలిదశ ఉద్యమానికి శ్రీకాంతాచారి మరణం ఊపిరి పోసిందని వారు గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల అభ్యున్నతికి చర్యలు చేపట్టాలని వారు కోరారు. శ్రీకాంత్ చారి మర్మణ తెలంగాణ చరిత్ర ఉన్నంతకాలం చరిత్రపుటల్లో ఉంటుందని తెలిపారు. నివాళులర్పించిన వారిలో టి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకుడు జట్టి రాజేందర్, కొమరయ్య, తిరుపతి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు



# అవినీతిని తరిమేద్దాం... దేశాభ్యుదయానికి పునాదులు వేద్దాం

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

**డిసెంబర్ 3 నుండి 9 వరకు అవినీతి నిరోధక వారోత్సవాలు**

**ములుగు జిల్లాను అవినీతి రహిత జిల్లాగా మార్చుదాం**

**ఎవరైనా లంచం అడిగితే ఏసీబి ని సంప్రదించండి**



**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాకర్ వార్త,** ప్రజాస్వామ్య పునాదులను, న్యాయ పాలనను అవినీతి మహమ్మారి బలహీనపరుస్తోంది. రాజకీయ అవినీతి.. ప్రభుత్వ సిబ్బందిలో లంచగొండితనం పేట్రేగడానికి కారణమవుతోంది. ఆసియాలో అత్యంత లంచగొండితనం ఉన్నది భారతదేశంలోనే అని అధ్యయ నాలు చాటుతున్నాయి. అయితే, ఆన్లైన్ విధానం పుణ్యమా అని సాధారణ పౌరులకు అవినీతి పీడ ఎంతో కొంత తగ్గినట్లే కనిపిస్తోంది. ఈ క్రమంలో జిల్లాలో డిసెంబర్ 3 నుండి 9 వరకు అవినీతి నిరోధక వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది ఈ సందర్భంగా. ములుగు జిల్లాను అవినీతి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ అవినీతి నిరోధక శాఖకు సహకరించాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో అవినీతి నిరోధక వారోత్సవాల కరపత్రము, పోస్టర్, టోల్ ఫ్రీ నెంబర్ ను ఏసీబీ సిఐ తో కలసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అవినీతిని తరిమేసి దేశాన్ని అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ములుగు జిల్లాను అవినీతి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రజలు ఏసీబీ అధికారులకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఎవరైనా లంచం అడిగితే ఇవ్వవద్దని, లంచం ఇవ్వాలని అడిగితే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064కు లేదా వరంగల్ రేంజ్ ఏసీబీ ఫోన్ నెంబర్ 9154388912 కు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి, వరంగల్ రేంజ్ ఏసీబీ సి ఐ రాజు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బందికి గురిచేయ వద్దు

**దళారులను ఆశ్రయించి నష్టపోవద్దు**

**నాణ్యమైన ధాన్యం తీసుకురావాలి**

**ఎఫ్ఏక్యూ నిబంధనలతో కొనుగోలు చేయాలి**

**ములుగు జిల్లా సహకార అధికారి సర్ధార్ సింగ్**



**ములుగు, డిసెంబర్ 3, ప్రభాతవార్త :** కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యంను నిబంధనల ప్రకారం సెంటర్ నిర్వాహకులు కొనుగోలు చేయాలని ములుగు జిల్లా సహకార అధికారి సర్ధార్ సింగ్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో తన కార్యాలయంలో ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ రైతులు దేశానికి వెన్నెముకని, వారు లేనిదే మనమంతా లేమని, వారు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే వారిని సెంటర్ నిర్వాహకులు ఇబ్బందులకు గురిచేయవద్దని ఆయన సూచించారు. ఆరు నెలలు కష్టపడి కంటికి రెప్పలా వరి పైరును కాపాడి ధాన్యం పండించిన రైతులు ధాన్యం ఎఫ్ఏక్యూ నిబంధనలు పాటించేలా పరిశుభ్రంగా సెంటర్‌కు తీసుకురావాలని ఆయన సూచించారు. ఎఫ్ఏక్యూ నిబంధనల మేరకు ఉన్న ధాన్యంలో మిల్లర్లు ఎలాంటి కోతలు విధించరని ఆయన అన్నారు. రైతులు మధ్య దళారులను ఆశ్రయించవద్దని, రైతులకు కనీస మద్ధతు ధరను ఇచ్చేందుకే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని డిసిఓ తెలిపారు. ఒక బస్తా 41 కిలోలు మాత్రమే తూకం వేయాలని అంతకంటే ఎక్కువ తూకం వేయరాదని ఆయన పేర్కొన్నారు. ఏ గ్రేడు రకం ధాన్యంకు రూ. 2320, కామన్ గ్రేడు రకం రూ. 2300 లు మద్దతు ధరను ప్రభుత్వం చెల్లిస్తుందని, అలాగే క్వింటాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకంగా రూ. 500 లు బోనస్ చెల్లిస్తుందని ఆయన స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన రైతులు కాంటా సమయంలో దగ్గరుండి తూకం వేయించుకోవాలని, లారీలలో లోడింగ్ సమయంలో కూడా లెక్క సరిగా ఉన్నాయా లేదా చూసుకోవాలని డిసిఓ సర్ధార్ సింగ్ తెలిపారు. సెంటర్ లలో నిర్వాహకులు ఏమైనా అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# దివ్యాంగులు ఆత్మస్థైర్యాన్ని కోల్పోకూడదు

**వెంకటాపూర్ మండల విద్యాశాఖధికారి టి ప్రభాకర్.**

**ములుగు, డిసెంబర్ 3, ప్రభాతవార్త :** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని ఈరోజు వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాలలో మండల స్థాయి దివ్యాంగుల విద్యార్థులకు ఆటల పోటీలు, క్యారమ్, మ్యూజికల్ చైర్ తదితర ఆటలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు మండల విద్యాశాఖాధికారి టి. ప్రభాకర్ గారు మరియు సమగ్ర శిక్షా కోఆర్డినేటర్స్ అర్షం రాజు గారు, జి.సాంబయ్య గారు ప్రాథమిక పాఠశాల లినీలి ప్రధానో పాధ్యాయులు వెల్పుకొండ రవీందర్ గార్ల చేతుల మీదుగా విజేతులకు బహు మతులను ప్రధానం చేయడం జరిగినది. దివ్యాంగులు ఏదో ఒక అవయవం లోపం ఉండడం వలన వారిని తక్కువ చేసి చిన్నచూపు చూడడం సమం జసం కాదని ఎంతోమంది దేశంలో గాని ప్రపంచంలో విద్యను నమ్ముకుని చాలామంది ఉన్నతమైన స్థానంలో దివ్యాంగులు ఉన్నారని వారికి తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక వారిపై చొరవ చూపి వారు కూడా సాటి విద్యార్థి వలె అన్ని రంగాల్లో ముందుండే విధంగా కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సమగ్ర శిక్షా కోఆర్డినేటర్స్ మాట్లాడుతూ దివ్యాంగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో రకాలుగా సదుపాయాలను కల్పిస్తుందని వారి తల్లిదండ్రులు ఇలాంటి పిల్లలపై శ్రద్ధ చూపకుండా



ఉండకూడదని వారు కూడా మంచి ఉన్నతమైన స్థానంలో ఉండే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సీనియర్ ఉపాధ్యాయులు కిరణ్ కుమార్ గారు, ఎ.రాజయ్య గారు, ఫిజికల్ డైరెక్టర్ వేణు గారు, చెన్నకేశవులు, ఐఆర్పీలు గంగాధర్, సుకన్య, లీ.ళీ కోఆర్డినేటర్ సోమిడి కరుణాకర్, సీఆర్పీ కుమార్ దివ్యాంగుల విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు న్యాయం చేయాలి

**టిఆర్ఎస్ జిల్లా నాయకులు**

**మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్**

**ములుగు, డిసెంబర్ 3, ప్రభాతవార్త :** తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ముఖ్యమంత్రి కి రైతు పండించిన పంటకు క్వింటాకి 500 రూపాయల బోనస్ ప్రకటిస్తానన్న ప్రభుత్వం పైన మండిపడుతున్న ములుగు జిల్లా మాజీ గ్రంథాలయం చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వరి పంటను పండించేవారు రాష్ట్రంలో 60 లక్షల 39 వేల ఎకరాలు నేడు రాష్ట్రంలో వరి సాగు విస్తీర్ణం జరిగితే, దిగుబడి ఒక కోటి 46 లక్షల 28 మెట్రిక్ టన్నులు ధాన్యం దిగుబడి రావడం జరిగింది. రాష్ట్రంలో సన్న ధాన్యం 36 లక్షల 80 వెయిల సాగు విస్తీర్ణం చేస్తే దిగుబడి 88 లక్షల తొమ్మిది వేల మెట్రిక్ టన్నులు పంట పండించడం జరిగింది. దొడ్డు రకాల సాగు విస్తీర్ణం 23 లక్షల 59 వేల ఎకరాలు ఉంటే దిగుబడి 58 లక్షల 18 వేల మెట్రిక్ టన్నుల ఉందని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 2320 రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయలు మొత్తం బోనస్ 2820 రూపాయలు క్వింటాకి చెల్లించాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని తెలిపారు. మొత్తం రాష్ట్రంలో ఉన్న రైతులకు ..7314 కోట్ల రూపాయలు బోనస్ రైతులకు చెల్లించవలసిన అవసరం ఇందులో సన్న వడ్లు పండించిన రైతులకు 4404కోట్ల రూపాయలు. దొడ్డు వడ్లు పండించిన రైతులకు 2909 కోట్ల రూపాయలు చెల్లించవలసిన అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రావలసిన బోనస్ ప్రకటించకుండా రైతు పండించే పంటకు గ్రామాలలో సిసిఎల్ కేంద్రాలను ఏర్పాటు చేయకుండా ప్రైవేట్ వ్యవస్థకి అమ్మితే బోనస్ వర్తించదాని చెబుతూ వరి మరియు పత్తి సిసిఎల్ కేంద్రాలను ఏర్పాటు చేయకుండా ఇప్పటివరకు రైతులను ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వం ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అని మండిపడ్డారు.






# ఆదర్శ, భద్రకాళి ఐకెపి కేంద్రాలను తనిఖీ చేసిన ఏపిఎం

**తూకంలో తేడాలు వస్తే సహించేది లేదు**

**రైతులను నష్టపరిస్తే సెంటర్‌లను రద్దు చేస్తాం**

**ఎఫ్ఏక్యూ నిబంధనల మేరకు ధాన్యం తీసుకురావాలి**

**వెంకటాపూర్ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ అలవాల రవి**



**ములుగు, డిసెంబర్ 3, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నల్లగుంట గ్రామంలో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆదర్శ ధాన్యం కొనుగోలు కేంద్రం, అలాగే ఎల్లారెడ్డి పల్లెలో ఏర్పాటు చేసిన భద్రకాళి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంకటాపూర్ ప్రాజెక్టు మేనేజర్ అలవాల రవి మంగళవారం తనిఖీ చేశారు. మొదట ఆయన కొనుగోలు కేంద్రానికి వెళ్లి రికార్డులు పరిశీలించారు. తదనంతరం కాంటా అయిన బస్తాలను మళ్లీ తూకం వేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సెంటర్ నిర్వాహకులతో మాట్లాడుతూ నిర్ధేశించిన మేరకే తూకం వేయాలని అంతకు మించి ఎక్కువ పెట్టవద్దని ఆయన సూచించారు. రైతులు కూడా ఎఫ్ఏక్యూ నిబంధనల మేరకే ధాన్యంను కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఆయన అన్నారు. రైతులు తీసుకు వచ్చిన ధాన్యం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆయన తెలిపారు. ధాన్యంను నిబంధనల మేరకు ఆరబెట్టి, కాయతాలు, పొల్లు, మట్టి లేకుండా చూడాలని ఆయన పేర్కొన్నారు. సెంటర్ నిర్వాహకులు రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సెంటర్ ఇంచార్జీ ఐలయ్య, మహిళా సంఘాల ప్రతినిధులు, రైతుల ఉన్నారు.

# ములుగు పట్టణంలో అడవి పందుల సంచారం

**అడవి పందుల దాడిలో గాయపడిన యువకుడు**

**డి ఎఫ్ ఓ కు వినతి పత్రం ఇచ్చిన టిఆర్ఎస్ నాయకులు**





**ములుగు, డిసెంబర్ 3, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో జననీ పిల్లల హాస్పిటల్ దగ్గర అడవి పంది తిరుగుతుండగా ఆ సంబంధిత శాఖ అయిన ఫారెస్ట్ అధికారులకు జననీ హాస్పిటల్ డాక్టర్ మూడు రాజా సమాచార ఇవ్వడం జరిగింది అప్పుడు ఫారెస్ట్ అధికారులు అప్రమత్తమై తేదీ 29112024 మధ్యాహ్నం 1:30 గంటలకు సెంట్ ఆంథోనిస్ స్కూల్ పక్క నుంచి అడవి పందిని పట్టుకోవాలని ఫారెస్ట్ అధికారులు ప్రయత్నించగా కాసిందేవిపేట గ్రామానికి చెందిన గుండాల భాస్కర్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అడవి పంది వాహనాన్ని గట్టిగా డీ కొనడంతో మోటార్ సైకిల్ పై నుండి కింద పడడం జరిగింది దానితో గుండాల భాస్కర్ కి బలంగా మోకాలికి దెబ్బ తగలడంతో ఎదురుగా ఉన్న జనని హాస్పిటల్స్ సిబ్బంది డాక్టర్ స్పందించి ప్రథమ చికిత్స చేయడం జరిగింది. ఈ విషయం ను గారికి డిఎఫ్ఓ గారికి సమాచారం ఇవ్వగా సానుకూలంగా స్పందించే వెంటనే అక్కడ వచ్చి పంచనామా చేసి గుండ్డాల భాస్కర్ కి ఆర్థిక సాయం అందజేస్తామని డిఆర్ఓ సానుకూల స్పందించి తప్పకుండా ఆర్థిక సాయం అందజేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ మరియు కా సిందేవ్ పేట బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు భూక్య అమర్ సింగ్ గారు వినతి పత్రం అందజేశారు.

# రోడ్డు కోసం కోట్లు వెచ్చించే....మొరంపోసి వదిలేసే

**కొడిసెల నుండి లింగాల మధ్యలో రోడ్డు అవస్థలు**
**మొరుంపోది వదిలేసిన కాంట్రాక్టర్ వ్యవహారం**
**పనులను పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు**
**వాహనాలు అదుపు తప్పి బోల్తా పడి ప్రమాదాలు**




**తాడ్వాయి, డిసెంబర్ 3, ప్రభాతవార్త:** గిరిజనులకు రోడ్డు నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయలను మంజూరు చేశాయి. ఇలాంటి రోడ్డు ఇంకా చాలా మంజూరు కావడంతో లింగాల రోడ్డును కాంట్రాక్టర్ మధ్యలోనే వదిలేశారు. కొడిసెల నుండి లింగాల వరకు తారు రోడ్డు నిర్మించడానికి మొరుంపోసి పనులు చేశారు. రోలర్‌తో చదును చేయలేదు. ఈ రోడ్డు వల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. మొరుంపోసి చదునుచేయక వాహనాలు అదుపు తప్పి దిగబడటమో, చెట్లను ఢీ కొట్టడమో, పక్కకు ఒరిగి బోల్తా పడటం వంటివి జ రుగుతున్నాయి. లింగాల, బోడి లింగాల, దుబ్బగూడెం, మామిడిగూడెం, గుండాల, కొడిసెల క్రాస్ నుండి చాలా గ్రామాల ప్రజలు ఈ రోడ్డు మీద నుండే వస్తున్నారు. చిప్స్ పోసి చదును చేయకపోవడం కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉందంటున్నారు. చాలా రోడ్లు రావడంతో లింగాలరోడ్డును కాంట్రాక్టర్ వదిలేసి వేరే గ్రామాల్లో చిన్న చిన్న బిట్లను చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఆర్అండ్‌బి అధికారులు మాత్రం రోడ్డు పనులను పట్టించుకోవడం లేదని ఆ ఏరియా గిరిజన ప్రజా ప్రతినిధులు మొగిలిపల్లి రవీందర్, మాజీ సర్పంచ్ ఊకె మౌనిక, మాజీ వైస్ ఎంపిపి, పాయం నర్సింగరావు, మహిళా సంఘాలు ఆరోపిస్తున్నారు. వారం రోజుల క్రితం లింగాల సమీపంలో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. రెండు రోజుల క్రితం కారు లింగాల కొడిసెల మధ్యలో రోడ్డు నుండి అదుపు తప్పి దిగబడింది.వెనుకవెళ్తున్న వేరే వాహనంలోని ప్రయాణ ికులు తమ వాహనాన్ని నిలుపుకొని దిగబడిన వాహనాన్ని బయటకు తీశారు. రోడ్డు బాగుచేయకపోవంతో వాహనాలు పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా రోడ్డు నిర్మాణాలు చేయాలని ప్రయాణికులు , ఆ ప్రాంత గిరిజనులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# పేదలకు అండగా సి.పి.ఎం పార్టీ

**రెండవ జిల్లా మహాసభలను**
**విజయవంతం చేయాలి**
**తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ**
**కార్యదర్శి రామచంద్రారెడ్డి**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** భారత కమ్యూనిస్టు (మార్క్సిస్ట్ )పార్టీకి ప్రధానమైన బలమైన ప్రజా సంఘం రైతు సంఘమనీ, పేదలకు అండగా ఎర్రజెండా సిపిఎం పార్టీ ఉంటుందని, తెలంగాణ రైతు సంఘం సహాయ కార్యదర్శి సామ చంద్రారెడ్డిఅన్నారు.ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి చంద్రారెడ్డి మాట్లాడుతూ, ఈనెల 6 7 తేదీలలో, సిపిఎం పార్టీ రెండవ జిల్లా మా సభలను విజయవంతం చేయాలన్నారు. తెలంగాణ పోరాటం 1946 నుండి 51 వరకు ఐదు సంవత్సరాలు కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన సుదీర్ఘ పోరాటం. ఈ పోరాటంలో నాలుగున్నర వేల మంది తెలంగాణ ప్రజలు తమ ప్రాణాలు కోల్పోయారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచం లోనే సువర్ణ అక్షరాలతో లిఖించబడినటువంటి సాయుధ పోరాటం. ఈ పోరాటాల ఫలితమే!1) సాయుధ పోరాటం వల్ల భూసంస్కరణల అవశ్యకత దేశమంతా మార్మోగింది. 2) ఫలితంగా 1949 లో భూస్వామ్య లకు పరిమితి విధించి సంస్కరణలు ప్రవేశపెట్టారు. 3) ఆచార్య వినోబా భావే భోధన ఉద్యమం ప్రారంభించారు.4) తెలంగాణ ప్రజల మనసులో నాటుకొని ఉన్న బానిస ప్రవృత్తి వెట్టి చాకిరి చాలావరకు దూరమైంది. 5) జాగిర్దారుల రద్దు చట్టం కౌలు వ్యవసాయ భూములు చట్టం ఇనాం భూముల రద్దు వంటి అనేక చట్టాలను తీసుకొచ్చారు.6) కనీస వేతన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది.7) సాయుధ పోరాటం వల్ల కమ్యూనిస్టులు లక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు భూమిలేని వారికి అందజేశారు. 8)కౌలు వ్యవసాయం చేసే వారికి భూమిని సొంతం చేశారు. 9)సాయుధ పోరాటం తెలంగాణ ప్రాంతంలో ప్రజా చైతన్యాన్ని కలిగించడమే కాకుండా వివిధ రకాలైన సంస్థల ఏర్పాటుకు దోహద పడింది. 10) విసునూరు దేశ్ ముఖ్ కు వ్యతిరేకంగా పేద రైతు షేక్ బందగీ సాగించిన పోరాటం 1940లో పాలకుర్తి చాకలి ఐలమ్మ పంటని స్వాధీనం వరకు కున్నారు. ఎన్నో మలుపులు ఎన్నో కష్టాలు అయినప్పటి కీ నేటికి (సిపిఎం) పార్టీ ప్రతి పేదవాడికి అండగా ఉండి తినడానికి తిండి ఒంటినిండా బట్ట ఉండటానికి గూడు ఉండాలనేదే ప్రధానమైన లక్ష్యం అని అన్నారు. మతోన్మాదం మతం అనేది రాజకీయంగా వాడుకొని మత ఉద్వేశాలతో రెచ్చగొట్టి కులాలమధ్య మతాలమధ్య చిచ్చులు పెట్టి లబ్దిపొందే కొరకు, చాపకింది వన్నీర్ గా ప్రవహిస్తా ఉన్నది ఇవాళ బిజెపి ప్రభుత్వం. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రభుత్వ రంగాలను ప్రైవేటీ కరణ చేసి తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం కార్పొరేట్ సంస్థలకు వశపరుస్తా ఉంది. కార్మికులు పోరాటాలతో సాధించుకున్న చట్టాలని 4 లేబర్ కోడ్ చేసి కాల రాసింది. ఎనిమిది గంటల నుండి 12 గంటలకు పెంచి వేతనం తగ్గించి కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాసింది మోడీ ప్రభుత్వం. వ్యవసాయాన్ని కార్పొరేటీ కరణ చేయుటకు తెచ్చిన, 3 రైతు వ్యతిరేక నల్ల చట్టాలను ఉపసంహరించుకోవాలని ఒక సంవత్సరం పాటు ఈ పోరాటం కొనసాగింది. ఈ పోరాటంలో రైతులు 730 మంది మరణించారు. పోరాట ఫలితంగా! మోదీ ప్రభుత్వం మెడలు వంచిన రైతాంగం ఉపసంహరించుకునే వరకు పోరాడింది. అయినా కార్పొరేట్లకు అనుకూలంగా ఉండటం తప్ప రైతాంగానికి ప్రయోజనం లేని ఒప్పందం జరిగింది. రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను మోసం చేసి తుంగలో తొక్కింది. ఈ విధమైన మోస పూరితమైన పాలక ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుగా సిపిఎం పార్టీ ముందుగా ఉంటుందని ఆయన ధ్వజమెత్తారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఒకసంవత్సరం అయినది వంద రోజులలో ఇస్తామన్న ఆరు గ్యారెంటీల పథకాలను మేనిఫెస్టోలో పెట్టింది. ప్రభుత్వం ఇంతవరకు ఏ పథకం సరిగా అమలు కాలేదు. రెండు లక్షల రుణమాఫీ కానీ మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు ఇస్తానని, రైతు భరోసా ఎకరాకు ప్రతి ఏడు 15 వేల రూపాయలు ఇస్తానని, వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు, చేయూత వృదులకు 4 వేల రూపాయలు, ఇస్తానని ఇప్పటి వరకు అమలు పరచలేదు. వీటిని అమలు పరచాలని, అన్ని రకాల వరి పంటకు బోనస్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని (సి.పి.ఎం) పార్టీ డిమాండ్ చేస్తుంది. 6. 7 తేదీ లో ఏటూరునాగారంలో జరిగే (సిపిఎం) జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ నాయకులు కార్యకర్తలు సభ్యులు సాను భూతిపరులు మేధావులు కలిసి రావాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

*ఏటూరునాగారం , డిసెంబర్ 03(ప్రభాతవార్త).*

అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ఏటూరునాగారం లోని భవిత సెంటర్ లో మండల విద్యా శాఖ అధికారి కొయ్యడ మల్లయ్య అధ్యక్షతన వికలాంగులకు ఆటలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. దివ్యాంగుల విద్యార్థులను ప్రతిరోజు భవిత సెంటర్ కి పంపించాలని ఐఆర్పిలు వారికి విద్యాబోధన చేస్తారని ఎంఈఓ దివ్యాంగుల తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్ పి హెచ్ ఎస్ ఏటూరునాగారం కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ వి సంబశివ రావు, స్పెషల్ ఎడ్యుకేటర్ టీచర్ సతీష్, రమేష్, స్వరూప, సిఆర్పి లు శ్రీధర్ నాయక్, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.







## సి.ఆర్.టి నోటిఫికేషన్ రద్దు చేయాలి... తుడుందెబ్బ డిమాండ్

*ఏటూరునాగారం రూరల్, డిసెంబర్ 03(ప్రభాతవార్త ).*



తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఐటీడీఏ ఏటూరునాగారం లో సి ఆర్ టి నియమకాల నోటిఫికేషన్ ను వ్యతిరేకిస్తు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నోటిఫికేషన్ ని తగల బెట్టడం జరిగింది. అనంతరం డిడి పోచం ని కలిసి వినతిపత్రం ఇచ్చి జారీ చేసిన సి అర్ టి నోటిఫికేషన్ ని వెనకు తీసుకోవాలి అన్నారు. నోటిఫికేషన్ లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ షెడ్యూల్ ప్రాంతం 5 వ షెడ్యూల్ కీ వెతిరేకంగా ఉంది అన్నారు జి ఓ 57 ప్రకారం అర్హత కలిగిన ఆదివాసీ అభ్యర్థులు తో మాత్రమే ఉద్యోగాలు భర్తీ చేయాలి అని చట్టం చెపుతుంటే డిడి పోచం మాత్రం చట్టం కి విరుద్ధం గా నోటిఫికేషన్ విడుదల చేశారు అన్నారు. నోటిఫికేషన్ లో అన్ని ఆశ్రమ పాఠశాలలో ఉన్న ఖాళీ సబ్జెక్టు పోస్టులను భర్తీ చేయాలి, స్కూల్ అసిస్టెంట్లు చెప్పవలసిన చోట ఎస్జిటి టీచర్లను పెట్టి నడిపిస్తున్నారు. ఏజెన్సీ మారుమూల గ్రామాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను మండల హెడ్ కోటర్ లో ఉన్న దగ్గర స్కూళ్ళకి డిప్టేషన్ వేస్తున్నారు ఆ విధానాన్ని రద్దు చేయాలి. లేకపోతే చిన్న స్కూల్లలో టూటర్లని పాఠశాల నడిపియాలని కోరుతున్నాము. స్కూల్ లో లోకల్ ఆదివాసీ నిరుద్యోగులతో మాత్రమే భర్తీ చేయాలి. రూల్ ఆఫ్ రిజర్వేషన్ షెడ్యూల్ చట్టం అమలు చేయక పోతే డిసెంబర్ 11 ఐటీడీఏ ఎదుట ధర్నా చేస్తాం అని ధర్నా నోటీసు అందజేశారు ఈ కార్యక్రమం లో తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు పోడెం బాబు, జిల్లా అధ్యక్షులు పులిశే బాలకృష్ణ, పోడెం శోభన్, విద్యార్థి సంఘాల రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి, కార్యదర్శి గవిడి నాగబాబు, ఏటి ఎఫ్ అధ్యక్షులు మైపతి సంతోష్ కుమార్ తో పాటు తుడుందెబ్బ నాయకులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులకు మృతదేహాలు అప్పగింత

**ములుగు ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో విచారణ..**
**సమగ్ర నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశం..**
**మల్లయ్య మృతదేహాన్ని భద్రపరచాలని పోలీసులకు ఆదేశం..**
**రీ పోస్ట్‌మార్టం నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరిన పిటిషనర్లు..**
**నిబంధనల మేరకే నడుచుకున్నామని తెలిపిన పోలీసులు..**
**మృతిచెందిన ఇతర మావోయిస్టుల కుటుంబ సభ్యులకు..అభ్యంతరం లేకపోతే మృతదేహాలు వారికి అప్పగించాలని ఆదేశం..**
**తదుపరి విచారణ ఈ నెల 5కు వాయిదా..**



**ఏటూరునాగారం రూరల్, డిసెంబర్ 03(ప్రభాతవార్త).** మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రిలో ని మార్చురీ లో భద్రపరిచిన చల్పాక ఎన్కౌంటర్లో మృతిచెందిన మావోయిస్టులు కుర్సం మంగు అలియాస్ బద్రు మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం పోలీసులు ములుగు డిఎస్పి రవీందర్, సీఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్ల వారి సోదరుడు కురుసం సోమ కు మృతదేహం అప్పగించడంతో వారి స్వగ్రామంకు అంబులెన్స్ లో సోదరుడు సోమ తీసుకెళ్లారు. జమున మృతదేహాను వారి చిన్నాన ముష్కి లక్ష్మణ్ కి పోలీసులు అప్పగించడంతో జమున స్వగ్రామం పోరువాడ తమ మిర్తర్ బీజాపూర్ జిల్లాకు అంబులెన్స్ లో తీసుకెళ్లారు. కర్జాకర్ మృతదేహాను కామ్ కేర్ పూజారి పామేడ్ స్వగ్రామంకు వారి కుటుంబ సభ్యులకు పోలీసులు మృతదేహం అప్పగించడంతో అంబులెన్స్ లో తీసుకెళ్లారు. కామేష్ మృతదేహాను చత్తిస్గడ్ అంబులెన్స్ లో తీసుకెళ్లారు. చతిస్గడ్ చెందిన మావోయిస్టు మృతదేహాలు కిషోర్, జై సింగ్, వారి కుటుంబ సభ్యులు ఎవరూ రాకపోవడంతో వారి మృతదేహాలను పోస్టుమార్టం గదిలోనే భద్రపరిచారు. పెద్దపల్లికి చెందిన మల్లయ్య అలియాస్ మధు మృతదేహం ఈనెల ఐదు వరకు హైకోర్టు తీర్పు వెల్లడించేంతవరకు మూడు రోజులపాటు మృతదేహాను ఫ్రీజర్ లో భద్రపరచాలని హైకోర్టు ఆదేశాలు ఇవ్వడంతో మధు మృతదేహాను ఫ్రీజర్ లో భద్రపరిచారు.

# రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం

## -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

*నర్సంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త*

గత టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని,అప్పులను అధిగమిస్తూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.మంగళవారం నర్సంపేట మున్సిపాలిటీలో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మూడవరోజు అర్బన్ డే కార్యక్రమంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని గృహజ్యోతి, మహాలక్ష్మి, ఉచిత గ్యాస్, రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ, సన్న వడ్లకు 500 మద్దతు ధర, ఒక్క సంవత్సర పాలనలోనే వేలాది ఉద్యోగాలు ఇచ్చామని,22శాతం నిరుద్యోగాన్ని 18శాతానికి తగ్గించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇందిరమ్మ పాలనది అని అన్నారు.అతి త్వరలో రేషన్ కార్డులు నూతన పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు అమలు చేస్తామని గత ప్రభుత్వం పైవేవి పట్టించుకోలేదని ఆరున్నర లక్షల కోట్ల రూపాయల అప్పుచేసి ప్రజలకు మాత్రం తెలంగాణ సంపన్న రాష్ట్రమంటూ అబద్దాలు చెప్పిందని,గత ప్రభుత్వంలో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉండేదని నేడు ఒకటో తారీఖున ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు ఇస్తున్నామని అన్నారు. సంవత్సరకాలం పూర్తి కాకముందే ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయని వారి పదేళ్ల పాలనలో ఏం సాధించారో వెనకకు తిరిగి చూసుకోవాలని హితవు పలికారు.ప్రజాపాలన దరఖాస్తులో తప్పులు దొరిలిన,కొన్ని నమోదు కాకపోయినా వాటిని పునర్ దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటామని నిజమైన ప్రతి లబ్దిదారునికి కాంగ్రెస్ ప్రభుత్వంలో లబ్ది చేకూరుతుందని ధీమా వ్యక్తం చేశారు.అనంతరం మున్సిపాలిటీ సిబ్బందికి శానిటేషన్ కిడ్స్ అందించి,వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు పథకాల అమలులో కార్యాలయాల చుట్టూ తిరిగే అవకాశం ఇవ్వలేదని,మీసేవ కేంద్రాల వద్ద క్యూలు కట్టాల్సిన అవసరం రానివ్వలేదని ప్రజల చెంతకు సంక్షేమ పథకాలు చేరుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ గుంటి రజిని, కమిషనర్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్ విజయ్ కుమార్, పెండెం లక్ష్మి, అంజలి, అడిషనల్ డిఎం అండ్ హెచ్ఓ,ఎస్ఎల్ఎఫ్ ఎంఈఓ సారయ్య పాల్గొన్నారు.




# రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## - దిక్కులేని కేసీఆర్ పథకాలు

## - మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

*ఖానాపురం, డిసెంబర్ 3, ప్రభాతవార్త*

తప్పుడు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఖానాపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ కేసిఆర్ దశా కాలం పాలించిన నాటికి ముందుకు రైతుల దుస్థితి ఎలా ఉందో ఇప్పుడు అలానే ఉన్నదని అప్పటి ఆందోళనలు, అపనపటి ఆత్మహత్యలు, మద్దతు ధర కోసం ఎరువుల విత్తనాల కోసం క్యూలో నిలబడడం చెప్పులు లైన్లో పెట్టడం కరెంటు కొరత, అర్ధరాత్రి కరెంట్ షాక్‌లతో బావుల వదనద చనిపోవడం, ఆనాటి స్థితిని, పరిస్థితులను ఇవాళ కాంగ్రెస్ పార్టీ మళ్లీ ప్రజల ముందు పెట్టిందని దీనికి ప్రతి రైతు సాక్ష్యమన్నారు. కేసిఆర్ పథకాలు ఎలాగో వస్తున్నాయి కదా మార్పులో భాగంగా ఈ పథకాలు పోగా పెంచి చెప్పుతున్నటువంటి కొత్త పథకాలు వస్తాయని ఆశతో ఓట్లు చేసిన ప్రజలకు నిరాషే మిగిలిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని పేదలు, రైతులు, కౌలు రైతుల, రైతు కూలీలు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ మాటలకి మరోసారి మోసపోయారన్నారు. కేసిఆర్ ఇచ్చే సంక్షేమ పథకాలకు దిక్కు లేదన్నారు. ప్రతి దానికి 100 రోజుల సమయాన్ని పెట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గెలిచిన శాసన సభ్యులు, ఎక్కడ కూడా గ్రామీణ ప్రాంతంలో పల్లెల్లో, తండాల్లో ముఖం చూపించడం లేదన్నారు. ఏ గ్రామానికి, పల్లెకు, మండలానికి, ఏం వచ్చింది అనేది నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. గతంలో ఉన్న నిధులని ఉన్న పథకాలు రద్దు చేసిన నీచ చరిత్ర కాంగ్రెస్ పార్టీదన్నారు. కొత్త ప్రభుత్వం సంవత్సర కాలం సమయం ఇవ్వాలని కేసిఆర్ యొక్క ఆదేశాలతో ఇన్ని రోజులు ఆగడం జరిగిందని, డిసెంబర్ 7వ తేదిన అనంతరం ప్రజలను చైతన్య పరిచేటువంటి అనేక కార్యక్రమాలు బిఆర్ఎస్ మండల, గ్రామ కమిటీల ఆధ్వరనయంలో ప్రతి ఊరు, ప్రతి తండా ప్రతి ఇంటికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ మాజీ ఎంపిపి, మాజీ జడ్పిటిసి, మాజీ వైస్ ఎంపిపి, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండల పార్టీ నాయకులు, క్లస్టర్ బాధ్యులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయిలో పాల్గొనడం ఎంతో గర్వకారణం

## -వినయ్‌కుమార్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

*చెన్నారావుపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త*

మారుమూల గ్రామీణ ప్రాంతం నుండి ఏకంగా జాతీయ స్థాయిలో పాల్గొనడం ఎంతో గర్వకారణమని ఇందుకు బూర విజయ్‌కుమార్‌ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని మండలంలోని లింగాపురం పాఠశాల హెచ్ఎం తేజశ్రీ అన్నారు. పాఠశాలకు చెందిన విద్యార్థి బూర విజయ్‌కుమార్ ఇటీవల ముంబాయిలోని నెహ్రూ సైన్స్ సెంటర్‌లో జరిగిన జాతీయ సైన్స్ సెమినార్‌లో పాల్గొన్న విషయం తెలిసిందే. ప్రతిభ పాఠవాలతో గైడ్ టీచర్ పరమేశ్వర్ ప్రోత్సాహంతో కృత్రిమ మేదస్సు సంబవ్యతలు, ఆందోళనలు అనే అంశంపై సెమినార్‌లో ప్రసంటేషన్ చేశారు. ముంబాయి నుండి తిరిగి ఇంటికి వచ్చిన విద్యార్థిని మంగళవారం పాఠశాలలో అభినందనల సభ ఏర్పాటు చేశారు. గైడ్ టీచర్‌తో పాటు విద్యార్థికి శాలువా కప్పి సన్మానించి ప్రశంస పత్రం జ్ఞాపిక అందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ జాతీయ స్థాయి సెమినార్‌లో తెలంగాణ తరుపున పాల్గొన్న ఏకైక వ్యక్తి వినయ్‌కుమార్ అన్నారు. ఇందుకు తామెంతో గర్వపడుతున్నామన్నారు. ఎలాంటి ఆందోళనకు గురికాకుండా జాతీయ స్థాయిలో ప్రసంటేషన్ చేశాడన్నారు. ఇలాంటి వ్యక్తిని ఆదర్శంగా తీసుకొని మంచి విజయాలు సాధించాలన్నారు. అలాగే ఇటీవలే జరిగిన జిల్లా స్థాయి సైన్స్‌ఫేర్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. ఇందులో పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి తాళ్లపల్లి రంజిత్ చేసిన ఎగ్జిబీట్ మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైందన్నారు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్ పరమేశ్వర్, ఉపాధ్యాయులు రమణయ్య, సునిల్, కర్ణాకర్‌రెడినడ, వీరస్వామి, పద్మ, పరమేశ్వర్, విద్యార్థి తండ్రి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




# ఖానాపురం మండలంలో విస్తృతంగా పర్యటించిన మాజీ ఎమ్మెల్యే

*ఖానాపురం, డిసెంబర్ 3, ప్రభాతవార్త*

ఖానాపురం మండలంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మంగళవారం విస్తృతంగా పర్యటించారు.మండల ముఖ్య నాయకులు గంగారపు రమేష్ తండ్రి కీ.శే.ఏకాంతం గౌడ్ మృతిచెందగా కుటుంబ సభ్యులు పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు.ఖానాపురం మండల కేంద్రానకి చెందిన బిఆర్ఎస్ మైనార్టీ సెల్ యూత్ నాయకుడు మహమ్మద్ జాకీర్ హుస్సేన్ జారిపడి చేయి విరగగా పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఖానాపురం మండల కేంద్రానికి చెందిన డీసీఎంఎస్ చైర్మన్ గూగుల్ రామస్వామి నాయక్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామసహాయం ఉపేందర్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఆజహార్, మాజీ సర్పంచ్ కాస ప్రవీణ్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేను సన్మానించిన మహిళా నాయకురాల్లు

*నర్సంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త*

ఎన్నికల ఫలితాలు వెలువడి సంవత్సరం అయినా సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గెలుపొంది ఫలితాలు వెలువడిన సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించిన పట్టణా కాంగ్రెస్ మహిళా మాజీ సర్పంచ్ చిలువేరు రజినీ భారతి, పట్టణ అధ్యక్షురాలు నూనె పద్మ, జిల్లా కార్యదర్శి తక్కలపల్లి ఉమాదేవి, పట్టణ ప్రధాన కార్యదర్శి వేల్పుల శ్రీలత, దేశి లక్ష్మి, 5వ డివిజన అధ్యక్షురాలు ధోని కీర్తన, 24వడివిజన్ అధ్యక్షురాలు సుంకరనేరి జానకమ్మ, సాంబలక్ష్మి, గట్ల కల్పన, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, తోకల శ్రీనివాస్ రెడ్డి, బైరి మురళీ పాల్గొన్నారు.



# టీకాలతో దనుర్వాతంను నివారించవచ్చు

*దుగ్గొండి, డిసెంబర్ 3, ప్రభాతవార్త*

జన్మినించినప్పటి నుంచి శిశువులకు టీకాలు వేయించాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ఆరోగ్య కేంద్రంలో ఆశాలకు ఏఎన్ఎంలకు మంగళవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0 నుండి 5 సంవత్సరాల పిల్లలకు టీకాలను వేయించాలన్నారు. టీకాలతో ప్రాణాంతక వ్యాదుల నుండి రక్షించుకోవచ్చున్నారు. గ్రామాల్లో వైద్య సిబ్బంది క్రమం తప్పకుండా వేయించాలన్నారు. 30 సంవత్సరాలు పైబడిన వారికి బీపీ, షుగర్ పరీక్షలు చేయించాలన్నారు. ఈ చలికాలంలో వృద్ధులను బయటికి రానివ్వవద్దన్నారు. ఎండ సమయంలో బయటకు తీసుకురావాలన్నారు. ఆశాలు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలు అందించే విధంగా చేయాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె దావఖాన డాక్టర్లు భరత్‌కుమార్, పృధ్వీరాజ్, దుర్గారాణి సీహెచ్‌వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, పీహెచ్ఎన్ మనోజ, స్టాప్ నర్సు సబిత, జ్యోతి, యూడీసీ రవీందర్, హెల్త్ అసిస్టెంట్లు రహెమాన్, సాయి, చాణిక్య, ఏఎన్ఎంలు సరస్వతి, కోమల, బుజ్జమ్మ, ప్రభావతి, రజిత, సునిత, ఆశాలు, నిర్మళ, సరళ, సునిత, రాధిక, ఉల్లేరావు జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# బల్దియా ఆధ్వర్యంలో ఘనంగా ప్రజాపాలన విజయోత్సవాలు

## 2కే రన్ అభివృద్ధి పనులను ప్రారంభించిన నగర మేయర్, కలెక్టర్, ఎమ్మెల్యే.. కమిషనర్‌బల్దియా ఆవరణలో సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం

*ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్*

ప్రజాపాలన విజయోత్సవాలను పురస్కరించుకుని అర్బన్ డే నిర్వహణలో భాగంగా మంగళవారం జిడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో కెఎంసి నుండి జిడబ్ల్యూ ఎంసీ ప్రధాన కార్యాలయం వరకు జరిగిన 2కే రన్ ర్యాలీని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే తో కలసి జెండా ఊపి ప్రారంభించిన గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి.అనంతరం బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో గల ఇండోర్ స్టేడియంలో శాని టేషన్ సిబ్బందికి ఉచితంగా ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని వరంగల్ పశ్చి మశాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే తో కలసి ప్రారంభించి పి పి ఈ కిట్లను అందజేసిన మేయర్ గుండు సుధారాణి. అనంతరం జిడబ్ల్యూ ఎంసీ ఆధ్వర్యంలో నిర్మించిన బాలసముద్రం లోని ఈఫిల్ టవర్ జంక్షన్, కాజీపేట జంక్షన్ ను గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చి మశా సనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖ ేడేలు ప్రారంభించారు. తదుపరి కార్యక్రమాలలో భాగంగా జిడబ్ల్యూఎంసి పరిధిలోని 58 డివిజన్ డివిజన్ సురేంద్రపురి కాలనీలో బల్దియా ఆధ్వర్యంలో 72 లక్షల రూపాయల సాధారణ నిధులతో, గోపా ల్పూర్ లో 30 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే సిసి రోడ్డు, సైడ్ కాల్వ పనులతో పాటు 14వ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో 3 కోట్ల 40 లక్షల రూపాయల వ్యయంతో , నిర్మించే సిసి రోడ్లు, మురుగు కాలు వల పనులకు మంగళవారం శంకుస్థాపన, గ్రేటర్ వరంగల్ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా 67 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన బాలాజీ నగర్ జంక్షన్ సుందరీకరణ అభివృద్ధి పనులను వర్ధ న్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్ది యా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేలతో కలిసి ప్రారంభించిన నగ ర మేయర్ గుండు సుధారాణి. ఈ కార్యక్రమాలలో కార్పొరేటర్లు, వివిధ శా ఖల ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులు,నాయకులు, పాల్గొన్నారు.







## రికార్డుల నిర్వహణలో అలసత్వం తగదు

### ఏపీఎం వేణు. సిబిఓ ఆడిటర్ వెంకట్

*ఐనవోలు(వర్ధన్నపేట) ప్రభాతవా ర్త*

గ్రామైక్య సంఘాల సహాయకులు వివో రికార్డుల నిర్వహణలో అల సత్వం చేయడం తగదని వర్ధ న్నపేట ఏపిఎం వేణు సెర్ప్ సిబిఓ ఆడిటర్ వెంకట్ లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మెస్ కార్యాలయంలో సెర్ప్ సీఈఓ మేడం ఆదేశానుసారం వరంగల్ జిల్లా డిఆర్డిఓ కౌసల్యాదేవి సూచన మేరకు 202425 ఆర్థిక సం,,రానికి సంబంధించిన అంతర్గత ఆడిట్ ను జిల్లావ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా వివో లను ఏప్రిల్ 2024 నుండి సెప్టెంబర్2024 వరకు జరిగిన లావాదేవీల రసీదు, ఓచర్ సపోర్ట్ బిల్లులతోపాటు పలు రికార్డులను పరిశీలించడం జరిగింది. ఆడిట్లో గుర్తించిన లోపాలను నివేదిక రూపంలో జిల్లా మరియు రాష్ట్రస్థాయి అధికారులకు అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. రికార్డుల నిర్వహణలో కొట్టివేతలు దిద్దుబాట్లు తోపాటు ఎలాంటి పొరపాట్లు అయినా పునరావృత్తం అయితే శాఖ పరమైన చర్యలు గైకొనడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ ఆడిట్ పరిశీలనలో ఎమ్మెస్ అధ్యక్షురాలు అరుణ సీబీఓ ఆడిటర్ వెంకట్ సీసీలు గోలి కొమరయ్య టి. రమేష్ వివో ప్రతినిధులు హైమ సునీత నజీమా వివో ఏలు పద్మ సుభద్ర లలిత స్రవంతి విజయ రాణి కంప్యూటర్ ఆపరేటర్ మురళి తదితరులు పాల్గొన్నారు.



## మమునూర్ ఎయిర్ పోర్ట్ కు ఆర్కిటిక్ సర్వే..

### ఆర్కిటిక్ డి జీ ఏం మల్లిక.

*వరంగల్ కలెక్టరేట్ ; ప్రభాత వార్త డిసెంబరు 3:*

మంగళవారం జిల్లా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ డా.సత్య శారద ఆధ్వర్యంలో నిర్వహించిన ఎయిర్ పోర్ట్ సమీక్ష సమావేశంలో ఆర్కిటెక్ట్ డిజిఎం మల్లిక, ఏజీఎం సివిల్ ఇంజనీర్ జి నటరాజ్, శ్రీనివాస్ భార్గవ్ లతో పాటు వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి , వరంగల్ తాసిల్దార్ నాగేశ్వరరావు పాల్గొన్నారు ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎయిర్ పోర్ట్ పనులను ఆప్టికల్ సర్వే నిర్వహించుటకు నిపుణుల బృందం డిల్లీ నుండి వచ్చారని వారు ఎయిర్ పోర్ట్ పరిసర ప్రాంతాలను ఆప్టికల్ సర్వే నిర్వహించ డమైందని జిల్లా కలెక్టర్ అన్నారు ఈ సందర్భంగా ఆర్కిటెక్ డీజీఎం మల్లికా మాట్లాడుతూ ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి మామునూర్ ప్రాంతం అనువైన ప్రదేశమని ఇక్కడ ఎయిర్పోర్ట్ నిర్మించినట్లయితే వరంగల్ చుట్టుపక్కల ప్రాంతాలు పారిశ్రామిక కేంద్రంగా ఎదుగుటకు ఒక మంచి అవకాశం అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు డిల్లీ పర్యటన సందర్భంగా మామునూరు ఎయిర్ పోర్ట్ పై కేంద్ర మంత్రిత్వ శాఖకు నివేదికలు అందించిన అనంతరం కేంద్ర మంత్రిత్వ శాఖ చొరవ తీసుకుని కేంద్ర బృందాన్ని ఆప్టికల్ సర్వే నిర్వహించి నివేదికలు సేకరించనైనది.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి.,ఈఈ జితేందర్ రెడ్డి, ఇరిగేషన్ ఇ ఇ రామకృష్ణ, సర్వే ల్యాండ్ ఎడి భోజరాజు సంబంధిత అధికారులు పాల్గొన్నారు







## తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్‌డాక్టర్ సత్య శారద

### సిబ్బంది పనితీరు.. రికార్డులు, రిజిస్ట్రేషన్ గదుల పరిశీలన

*ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్*

వరంగల్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్యశారద తనిఖీ చేశారు. కార్యాలయాన్ని మొత్తం కలియ తిరుగుతూ సిబ్బందితో మాట్లాడారు. కార్యాలయంలో పనిచేసే సిబ్బంది వివరాలతో పాటు వారు ఏ ఏ విధులు నిర్వర్తిస్తున్నారని తహ



సీల్దార్ ఇక్బాల్ తో అడిగి తెలు సుకున్నారు. భద్రపరిచిన రికార్డులు, వీడి యో కాన్ఫరెన్స్, రిజిస్ట్రేషన్ గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డులను జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. రిజిస్ట్రేషన్ ధరణి ప్రక్రియలో ఎటువంటి అవకతవకలు లేకుండా సక్రమంగా జరపాలని సూచించారు. అనంతరం కార్యాలయం ఆవరణలో ఉన్న ఆదార్ కేంద్రాన్ని పరిశీలి ంచారు. వివిధ పనుల కోసం కార్యాలయానికి వచ్చిన ప్రజలను నేరుగా కలిసిన కలెక్టర్, మండల కార్యాలయం సిబ్బంది పనితీరు గురించి అడుగగా ప్రజల నుండి సానుకూల స్పందన వచ్చిందన్నారు. కార్యాలయం ఆవర ణలో యేండ్ల క్రితం నుండి ఉన్న చెట్లను వాటి వివరాలను కనుక్కున్నారు. ఆఫీసులోకి వచ్చే ప్రజల వాహనాలను క్రమపద్ధతిలో పార్కింగ్ జరిగేలా చూడాలని, అలాగే కార్యాలయం చుట్టూ ఉన్న చెత్త చెదారాన్ని తొలగించి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కు ఆదేశించారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట వరంగల్ తహసీల్దార్ ఎండీ ఇక్బాల్, డిప్యూటీ తహసీల్దార్ సుమన్, ఏఎస్ఓ వెంకన్న, ఆర్ ఐ లు కృష్ణమూర్తి, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## ప్రభాకర్ అన్న సేవలు మరువలేము..

### మొదటి సంవత్సరంలోనే అభివృద్ధికి కోట్లాది రూపాయల కేటాయించిన మంత్రివర్యులు....

### తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు.....

### ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.

*.ప్రభాత వార్త ఎల్కతుర్తి.*

మండలము పొన్నం ప్రభాకర్ అన్న.. హుస్నాబాద్ అసెంబ్లీ శాసనసభ్యులుగా ఎన్నికై మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న. శుభ సందర్భముగా హార్దిక శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి తో పాటు సంతాజీ గోలి రాజేశ్వరరావు శనిగరం వెంకటేష్ గ్రామ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ డాక్టర్ రమేష్ బాబు ప్రధాన కార్యదర్శి గూడెల్లి నవీన్ కుమార్ మొదలగువారు మంత్రి పొన్నం ప్రబాకర్ ను కలిసి అభినందించారు ఈ సందర్భంగ. వారు మాట్లా డుతూ.తెలంగాణ రాష్ట్ర సాధనకు బహుజననాయకులు పొన్నం ప్రభాకర్ తెలంగాణ రాకముందు ఎంతో సేవా చేశారని అన్నారు హుస్నా బాద్ అసెంబ్లీ శాసనసభ్యులుగా మంత్రిగా మొదటి సంవత్సరం పూర్తి చేసు కున్న శుభ సందర్భంగా ఎల్కతుర్తి సెంటర్ లో లైటింగ్ కొరకు.కోటి 53 మూడు లక్షలు కేటాయ్నిచ్చి రహదారుల అభివృద్ధికి కోట్లాది రూపాయలు కేటాయించడం జరిగిందనీ. అదేవిధంగా మండల కేంద్రంలో కోటీ 23 లక్షల తో అంబేద్కర్ చౌరస్తా ను సుందరీకరణ చేయుటకు ప్రతి పాదనాలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శనిగారం స్వరూప ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శనిగరం వెంకటేష్ ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి తో పాటు సంతాజి గోలి రాజేశ్వరరావు యాదగిరి గౌడ్ రాజన్న గౌడ్ గ్రామ అధ్యక్షులు శిలము అనిల్ కుమార్.. డాక్టర్ రమేష్ బాబు పాక రమేష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..

# నేడు హిందూ నిరసన ర్యాలీ

జనగామ కల్చరల్, డిసెంబరు3 (ప్రభాతవార్త) : బంగ్లాదేశ్‌లోని హిందువులపై, దేవాలయాలపై, సాధు సన్యాసులపై మతఛాందస వాదులు చేస్తున్న దాడులు, అకృత్యాలు, ఆఘాయిత్యాలు, హత్యలు, అత్యాచారాల వంటి వికృత దాష్టికాలను, దేవాలయాల కూల్చివేత వంటి దౌర్జన్యాలను ఖండిస్తూ బంగ్లాదేశ్‌లో హిందువులను సంఘటితం చేసునతన్న సన్యాసి చిన్మయి కృష్ణదాస్‌ను అక్రమ అరెస్టు చేసి హిందువులపై దాడులను ప్రోత్సహిస్తున్న బంగ్లా ప్రభుత్వానికి వ్యతిరేకంగా హిందూ ధర్మ పరిరక్షణ సమితి జనగామ జిల్లా విభాగం ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీ (బుధవారం) రోజున భారీ సంఖ్యలో హిందువులతో హిందూ నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈసందర్భంగా జిల్లా కన్వీనర్ ఆకుల



శ్రీనివాస్, కో కన్వీనర్ కృష్ణ జీవన్ బజాజ్, సభ్యులు బెలిగినిమటం శివకుమార్, భావన్ల వెంకటేశ్వర్లు విశ్వహిందూ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోహనకృష్ణ భార్గవ పాల్గొనగా కన్వీనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ నేడు జరగబోయే నిరసన ర్యాలీలో యావత్ హిందూ సమాజం తప్పకుండా పాల్గొని బంగ్లాదేశ్‌లోని హిందువులకు మద్దతుగా నిలువాల్సిందిగా కోరారు. తక్షణమే స్వామి చిన్మయ కృష్ణదాస్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విశ్వహిందూ పరిషత్ ప్రధాన కార్యదర్శి మోహనకృష్ణ భార్గవ మాట్లాడుతూ హిందూ నిరసన ర్యాలీ బుధవారం ఉదయం 10గంటలకు నెహ్రూ పార్కునుంచి ప్రారంభమై బస్టాండ్ చౌరస్తా వరకు సాగుతుందని, అనంతరం బస్టాండ్ వద్ద వివిధ హిందూ క్షేత్రాలు సమూహాలు, ఉత్సవ సమితిలు, హిందూ సమాజ ప్రతినిధులు తమ సందేశాన్ని అందిస్తారని సభ్యులు తెలిపారు. భారీ సంఖ్యలో హిందువులు పాల్గొని తమ ఐక్యతను చాటిచెప్పాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో భావన్ల వెంకటేశ్వర్లు, సిహెచ్.నగేష్‌రెడ్డి, బండి కరుణాకర్, చిక్కుడు నగేష్, మధుసూదన్, చంద్రశేఖర్, ఉమేష్ పాల్గొన్నారు.



జనగామ వార్త
జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పుల, తరిగొప్పుల, లింగాలఘణపురం

## సిద్దేశ్వరాలయంలో అదనపు కలెక్టర్ ప్రత్యేకపూజలు

బచ్చన్నపేట, డిసెంబరు3 (ప్రభాతవార్త) :



తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ శైవ క్షేత్రాలలో ఒక్కటైన కొడ్వటూరు సిద్దేశ్వరస్వామి దేవస్థానంలో జనగామ జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ సిద్దేశ్వర స్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా సిద్దేశ్వర దేవస్థానం సిబ్బంది ప్రధాన అర్చకులు అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌ను శాలువాలతో సన్మానించారు.

## అవినీతి రహిత జిల్లాగా మార్చేందుకు సహకరించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



అవినీతి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతీ ఒక్కరూ అవినీతి నిరోధక శాఖకు సహకరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో ఏసీబీ వారోత్సవాల్లో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, ఏసీబీ ఇన్‌స్పెక్టర్ సమ్మయ్యతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా కరపత్రం, పోస్టర్లను విడుదల చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎవరైనా లంచం అడిగితే ఇవ్వకూడదని, ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా మీ పనిచేయుటకు లంచం అడిగితే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064 ను సంప్రదించాలని పిలుపునిచ్చారు. అవినీతి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతీ ఒక్కరూ కూడా అవినీతి నిరోధక శాఖకు సహకరించాలని ఆయన ఈసందర్భంగా కోరారు. కార్యక్రమంలో కలెక్టర్ ఏఓ మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## గాదె రమేష్ మృతిపట్ల కడియం పరామర్శ

రఘునాథపల్లి, డిసెంబరు3 (ప్రభాతవార్త) :



రఘునాథపల్లి మండలం ఖిలాషాపురం గ్రామానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, జనగామ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాదె రమేష్ మంగళవారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతిచెందగా ఆయన పార్థీవదేహాన్ని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల కాలంలో మండలంలో ఇద్దరు సీనియర్‌నాయకులను కోల్పోవడం కాంగ్రెస్‌పార్టీకి తీరని నష్టం అని వాపోయారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ సందర్శించి నివాళులర్పించి రమేష్‌కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ రాజమౌళి, మార్కెట్ వైస్‌చైర్మన్ కె.నర్సింహులు, మండలపార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, కోళ్లరవి, జనగామ పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి, ఏఎంసీడైరెక్టర్లు బొట్ల నర్సింగరావు, బుట్టెడ్డి శ్రీలతరెడ్డి, నామాల శ్రీనివాస్, బానోతు బన్సీ నాయక్, తోటకూరి రమేష్, బస్మియా, బాలరాజు, కృష్ణ, నాగరాజు, హరీష్, రఘు, రాజు పాల్గొన్నారు.

## టీఎస్ యుటీఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక

దేవరుప్పుల, డిసెంబరు3 (ప్రభాతవార్త) :



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ దేవరుప్పుల మండల కార్యవర్గ సమావేశం మండలకేంద్రంలో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు పి.చంద్రశేఖర్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా నూతన మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా జి.కృష్ణ వ్యవహరించగా మండల అధ్యక్షునిగా డి.గోవర్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పి.అనిల్‌కుమార్, ఉపాధ్యక్షులుగా ఆర్.రాజేంద్రప్రసాద్, జి.నిరంజన్, కోశాధికారిగా ఆర్.సుర్జిత్, కార్యదర్శులుగా ఇ.రమేష్, సిహెచ్.జ్యోతి, జె.జ్ఞానానందకీర్తి, ఎం.హరీష్‌బాబు, వి.ఎల్లయ్య, జిల్లాకౌన్సిలర్లుగా ఆర్.సురేష్‌బాబు, ఎం.మాధవి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ టీఎస్‌యుటీఎఫ్ ఉపాధ్యయ విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని, రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకై ఉపాధ్యాయుల ప్రశ్నించే గొంతు అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరొకసారి ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 317జీవో వలన స్థానికత నష్టపోయిన ఉపాధ్యాయులందరికీ న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు.

## విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలి

**-జడ్పీ సీఈవో మాధురిష**

తరిగొప్పుల, డిసెంబరు3 (ప్రభాతవార్త) :

విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నాణ్యమైన భోజనం అందించడంతోపాటు విద్య అందించాలని జడ్పీ సీఈవో మాధురిష అన్నారు. మండలపరిధిలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను మంగళవారం సందర్శించారు. పాఠశాలకు కావాల్సిన ప్రహరీగోడ, తాగునీరు తదితర వసతుల గురించి పాఠశాల యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగేశ్వరచారి, మండల విద్యాధికారిణి నెల్లుట్ల జానకి, ఎంపీడీఓ మాలతి, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మీ, సీఆర్పీ మహలక్ష్మీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## విద్యుత్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి**

పాలకుర్తి, డిసెంబరు3 (ప్రభాతవార్త) :



పాలకుర్తి మండలకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్‌శాఖ అధికారులతో మంగళవారం ఎమ్మెల్యే యశ్వసినిరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ అధికారులు దృష్టిపెట్టాలన్నారు. గ్రామాల్లోనెలకొని ఉన్న విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో విద్యుత్‌శాఖ స్టేషన్‌ఘన్‌పూర్ డీఈ రాంబాబు, పాలకుర్తి ఏడీఈ శ్రీనివాస్, విద్యుత్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గురుకుల బాట

తరిగొప్పుల, డిసెంబరు 3 (ప్రభాతవార్త) :

రాష్ట్రంలో గురుకులాలు ప్రభుత్వ పాఠశాలల్లో చోటుచేసుకుంటున్న విద్యార్థుల వరుస మరణాలు విషాద ఘటనల నేపథ్యంలో బీఆర్ఎస్‌వి రాష్ట్ర అధ్యక్షుడు రాళ్లబండ చందు ఆధ్వర్యంలో మండల పరిధిలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో మంగళవారం విద్యార్థులను కలిసి వారి స్థితిగతులు, సౌకర్యాలు, ఎదుర్కొంటున్న సమస్యలు తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, కిరణ్‌కుమార్, గ్రామ అధ్యక్షుడు అంకం రాజారాం, అధికార ప్రతినిధి చిలువేరు లింగం, నాయకులు జొన్నగోని సుదర్శన్‌గౌడ్, తాళ్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, సాయిల్లరాజు, దామర ప్రభుదాస్, చెన్నూరి సంజీవ, ఖాతాలోని పాల్గొన్నారు.



# వ్యాసరచన పోటీల్లో బాలాజీ టెక్నో స్కూల్ విద్యార్థిని ప్రతిభ

*నర్సంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త*

వ్యాసరచన పోటీల్లో బాలాజీ టెక్నో స్కూల్ విద్యార్థిని మండల స్థాయి బహుమతిని గెలుచుకుంది. వ్యాసరచన, ఉపన్యాస సామర్థ్యాలను విద్యార్థి దశ నుండే అలవాటు చేసుకోవలసిన అవసరం ఉందని, ఇలాంటి సృజనాత్మక రంగాలలో నైపుణ్యాలు సాధించినప్పుడు భావి జీవితం అద్భుతంగా రాణిస్తుందని బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ అన్నారు. లక్నేపల్లి శివారులోని బాలాజీ టెక్నో స్కూల్ విద్యార్థిని పి. సాహితి మండల స్థాయిలో నిర్వహించిన నేనే ముఖ్యమంత్రినైతే అనే అంశంపై వ్యాసరచన పోటీలో పాల్గొని ద్వితీయ బహుమతి పొందిన సందర్భంగా మంగళవారం జరిపిన అభినందన సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ



తెలంగాణ ప్రభుత్వం ఒక సంవత్సరం దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠశాల విద్యాశాఖ వరంగల్ జిల్లా ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పోటీలలో పదవ తరగతి విద్యార్థిని సాహితి తన ప్రతిభను నిరూపించుకున్నందున ఆమెను అభినందించారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి సృజనాత్మక రంగాల్లో తమ ప్రతిభ పాటవాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భం గా సూచించా రు. ఈ కార్యక్రమంలో ఎండి రియాజుద్దీన్, భవానీ చంద్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

**నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా వీరాసింగ్

*చెన్నారావుపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త*



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని ధర్మ తండా గ్రామానికి చెందిన ఆంగోతు వీరా సింగ్ నియమితులయ్యారు. వీరాసింగ్ 2001 నుండి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ యూత్ మండల జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. అలాగే తొలి తెలంగాణ మలిదశ ఉద్యమంలో నుండి అనేక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ అనేకసార్లు అరెస్టులు, బైండోవర్స్, లాటిదెబ్బలకు, తూటాలకు భయపడకుండా తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక పాత్ర పోషించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు నందగిరి యాదగిరి నియామక పత్రాన్ని అందించారు. కాగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు జ్యోతిరెడ్డి, చేస్తున్న పోరాటానికి మద్దతుగా తెలంగాణ ఆత్మగౌరవం, సంక్షేమ కోసం నాపై నమ్మకంతో నన్ను రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర కమిటీ జిల్లా బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

*చెన్నారావుపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త*



చెన్నారావుపేట మండల కేంద్రంలో మృతుడి కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త వజ్జెంతి రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు గ్రామానికి చేరుకొని మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాల్నే వెంకన్న, కంది కృష్ణచైతన్య, ఎండి రఫీ, విజయరామరాజు, కుండె మల్లయ్య, అనుముల కుమారస్వామి, మహేందర్ రెడ్డి, నరేందర్, శ్రీధర్ రెడ్డి, మూడు రమేష్, ఎడ్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాదతో వ్యక్తితో మృతి

*నెక్కొండ, డిసెంబర్ 3, ప్రభాతవార్త*

అప్పుల బాద తాళలేక ఓ వ్యక్తి గడ్డి మందు తాగి మృతిచెందిన సంఘటన మండలంలోని దీక్షకుంట్ల గ్రామంలో సోమవారం అర్ధరాత్రి నెలకొంది. వివరాల్లోకి వెళితే తోట సంపత్(47) అనే వ్యక్తి తన కొడుకుల చదువుల కోసం ట్రాక్టర్ కొనుగోలు చేసి అప్పులు చేసి తీర్చలేక నానా ఇబ్బందులు పడ్డాడు. ఈ క్రమంలో అప్పుల బాదతలు తాళలేక గడ్డిమందు తాగగా నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే లోపే మృతిచెందినట్లు మృతుని భార్య తోట స్వరూప పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు శ్రీకాంతచారికి ఘన నివాళి

*నల్లబెల్లి, డిసెంబర్ 3, ప్రభాతవార్త*



తెలంగాణ అమరుడు, త్యాగశీలి, ఉద్యమనేత శ్రీకాంతచారి 15వ వర్ధాంతిని నల్లబెల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంతచారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష తెలంగాణ రాష్ట్రం సిద్ధించాలని, అనేకమైనటువంటి ఉద్యమ పోరాటాల్లో పాల్గొని ఉదనయమంలో ముందు వరుసలో ఉండి తన ప్రాణ త్యాగానికైన తెలంగాణ రాష్ట్రం సిద్ధిస్తుందని ప్రాణత్యాగం చేసిన యోదుడు శ్రీకాంతచారన్నారు. రాష్ట్రం సిద్ధించినా కూడా విద్యార్థుల ఆశలు, ఆశయాలు ఇప్పటి వరకు నెరవేరలేదని, ఉద్యోగాల భర్తీ పూర్తి స్థాయిలో చేపట్టలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మెనిఫేస్టోలో పేర్కొన్న విధంగా అన్ని పథకాలు అమలు చేయడంతో పాటు ఉద్యోగ నియమకాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డివిజన్ అధ్యక్షులు న్యాయవాది బొట్ల పవన్, ఉపాధ్యక్షులు గూబ రాజు, మండల కమిటీ అధ్యక్షులు తంగెళ్ల భాస్కర్, మాజీ సర్పంచ్ గుండాల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు సాయికుమార్ కుటుంబానికి బియ్యం అందజేత

*ఖానాపురం, డిసెంబర్ 3, ప్రభాతవార్త*



ఖానాపురం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ క్యాతం సాయికుమార్ కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా మృతిని కుటుంబ సభ్యులకు ఖానాపురం మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసిమేషన్ ఆధ్వర్యంలో మంగళవారం క్వింటా బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాయికుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు తడుగుల స్వామి, ఉపాధ్యక్షులు జాడి కిరణ్, ప్రధాన కార్యదర్శి తుడి కుమార్, కోశాధికారి పోలసాని రవి, గౌరవ అధ్యక్షులు భయ్యా శ్యామ్‌తో పాటు జాడి వెంకటేష్, కళ్లెపు రాజు, మొగుళ్ల నాగరాజు, బానోతు శ్రీనివాస్, షేక్ ఫరీద్, చెన్నూరి శ్రీను, వాసు, జనగం ప్రవీణ్, సతీష్, బత్తిని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శించి మాజీ ఎమ్మెల్యే

*నెక్కొండ, డిసెంబర్ 3, ప్రభాతవార్త*

మండలంలోని దీక్షకుంట్ల గ్రామానికి చెందిన రైతు తోట సంపత్ ఆత్మహత్య చేసుకొని మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు ఆత్మహత్యకు ప్రభుత్వం బాధ్యత వహించాలని రైతు కుటుంబానికి 25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. దీక్షకుంట్ల గ్రామ మాజీ సర్పంచ్, మాజీ గ్రామ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## 12న ఆశ వర్కర్ల ఛలో హైదరాబాద్

**-బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు**

*చెన్నారావుపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త*



ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారానికి ఈనెల 12న జరిగే ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ఆశాల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కలువాల లలిత అన్నారు. మంగళవారం చెన్నారావుపేట పిహెచ్‌సిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జాబ్ చార్ట్ ప్రకారమే పనులు చేయించాలని, పారితోషకం లేనటువంటి పనులు చేయించకూడదని ఏఎంసీ టార్గెట్ల పేరుతో ఆశలను వేధింపులను ఆపాలని సర్వేలకు ఉపయోగపడే రిజిస్ట్రర్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని ఆన్లైన్ చేయిస్తే ప్రభుత్వ ఖర్చులతో చేయించాలన్నారు. కాగా ఛలో హైదరాబాద్ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆశాలు పాల్గొని జయప్రదం చేయాలి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌టియు డివిజన్ నాయకులు తడిగొప్పుల రణధీర్, సాలమ్మ, మాధవి, వసుమతి, రాధిక, ప్రేమలత, రేణుక, కరుణ, రజిత తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలలో తరగతులు ప్రారంభం

*నర్సంపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త*



పట్టణంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీట్లు భర్తీ అయినందున విద్యార్థులకు తరగతులు ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌దాస్ తెలిపారు. మొదటి విద్యా సంవత్సరంలో ప్రభుత్వం 50 ఎంబిబిఎస్ సీట్లు కేటాయించగా ఇప్పటి వరకు బాలుర హాస్టల్‌లో 14మంది, బాలికల హాస్టల్‌లో 26మంది మంగళవారం నాటికి హాజరు అయినందున వీరికి క్లాసులు ప్రారంభిస్తామని సీటు పొందిన మిగతా విద్యార్థులు కూడా తరగతులకు హాజరుకావాలని తెలిపారు.

## ఘనంగా వికలాంగుల దినోత్సవ వేడుకలు

*నెక్కొండ, డిసెంబర్ 3, ప్రభాతవార్త*



నెక్కొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో సంకల్ప వికలాంగుల మండల సమైక్య ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా సమైక్య అధ్యక్షురాలు పొన్నాల విజయ, ప్రధాన కార్యదర్శి కొత్వాల రమాదేవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి వెలుగు ఏపిఎం శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఏపిఎం మాట్లాడుతూ ప్రభుత్వం వికలాంగులకు వివిధ సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు. వైకల్యం అనేది శరీరానికి కానీ మనసు కాదు కను వికలాంగులు ఆత్మస్థైర్యంతో ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఏలు మహేందర్‌రెడ్డి, వెంకటేష్, అనంతల వీరేష్, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులను ఆదరించాలి

**ఎంఈఓ రఘుపతి**

*చిట్యాల, డిసెంబర్ 3 ప్రభాతవార్త :*



అంగవైకల్యంతో బాధపడు తున్న దివ్యాంగులను ఆదరించి, ప్రోత్సాహకాన్ని అందించాలని ఎంఈఓ కోడెపాక రఘుపతి అన్నారు. దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని భవిత సెంటర్ లో క్రీడోత్సవాలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశానికి ఎంఈఓ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దివ్యాంగు లు న్యూనత భావానికి లోనవ్వకుండా, స్వసక్తితో ముందుకు సాగాలని కోరారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. సమావేశంలో భవిత సెంటర్ ఐ ఈ ఆర్ పి సంద మహేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీరాం రఘుపతి, పిడి సాంబయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండారి సదయ్య, స్పెషల్ ఎడ్యుకేటర్ రాజేష్, కళావతి, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణం పనుల్లో నిలువెత్తు నిర్లక్ష్యం

**నాణ్యతకు తిలోదకాలు**

**కాంట్రాక్టర్‌కు కాసుల వర్షం**

**ప్రజల ఆగ్రహం**

*చిట్యాల, డిసెంబర్ 3 ప్రభాతవార్త :*

మండలంలోని నవాబుపేట గ్రామం నుండి టేకుమట్ల మండల కేంద్రం వరకు రూ 4 కోట్ల నిధులతో నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణం పనుల్లో కాంట్రాక్టర్ నాణ్యతకు శిరోధకాలు ఇచ్చి రోడ్డు నిర్మాణం పనులను చేపడుతున్నట్లు రెండు మండలాల ప్రజలు ఆరోపిస్తున్నారు. దశాబ్దాల కాలంగా రోడ్డు సక్రమంగా లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూ రోడ్డుపై రాకపోకలను కొనసాగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజల కోరిక మేరకు రోడ్డు నిర్మాణం కోసం ఆర్ అండ్ బి నిధుల నుండి రూ 2 కోట్ల నిధులను మంజూరు చేశారు. ఇట్టి నిదురతో సుమారు 6 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని నిర్ణయించారు. అయితే నిధులు సరిపోవని కాంట్రాక్టర్లు మొండికేయడంతో మరో రెండు కోట్లు అదనంగా నిదురు కేటాయించి, టెండర్ల ద్వారా కాంట్రాక్టుకు పనులు కేటాయించారు. టెండర్ల ద్వారా పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ తన ఇష్టారాజ్యంగా రోడ్డు నిర్మాణం పనులను చేపడుతున్నట్లు మండల ప్రజ లు ఆరోపణలు గుర్తిస్తున్నారు. నవాబుపేట నుండి సుబ్బక్కపల్లి వరకు బీటీ రోడ్డు, సుబ్బక్క పల్లి నుండి సోమనపల్లి వరకు అక్కడినుండి టేకుమట్ల మండల కేంద్రం వరకు బీటీ, సిసి రోడ్డు నిర్మించాల్సి ఉంటుంది. కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణ పను ల్లో నాణ్యత తిలోతకాలు ఇచ్చి పనులు చేస్తున్నట్లు రెండు మండలాల ప్రజలు ఆరోపణలు గుర్తిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంగా కాంట్రాక్టర్ తన ఇష్టం వచ్చినట్లుగా పనులు చేపడుతున్నట్లు ఆరోపిస్తున్నారు. ఎంతోకాలంగా రోడ్డు కోసం ఎదురుచూసిన ప్రజలకు అతి తక్కువ వ్యవధిలోనే రోడ్డు ధ్వంసం అయ్యే పరిస్థితులు గోచరిస్తున్నాయని మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు రోడ్డు నిర్మాణం పనుల్లో జరుగుతున్న నాణ్యతను పరిశీలించి, కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని రెండు మండలాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కాగా ఈ విషయమై సంబంధిత శాఖ అధికారులను వివరణ కోసం యత్నించగా అందుబాటులోకి రాలేదు.



## జయశంకర్ ఫౌండేషన్ సహకారంతో దివ్యాంగునికి సైకిల్ షాప్

*భూపాలపల్లి రూరల్ , డిసెంబర్ 3, ప్రభాతవార్త:*



నిరుపేద కుటుంబానికి చెందిన ఆగుల శివరామకృష్ణ కొన్ని సంవత్సరాల క్రితం ట్రైన్ ఆక్సిడెంట్ లో రెండు కాళ్ళను కోల్పోవడంతో అతని భార్య పిల్లలు రోడ్డున పడాల్సి వచ్చింది. అప్పటినుండి వారి కుటుంబం అనేక ఇబ్బందులు పడుతుంది. వికలాంగుడైన శివరామకృష్ణ ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతిని నా జీవనోపాధికి సైకిల్ షాప్ పెట్టించండి నాకు సైకిల్ రిపేరింగ్ కూడా వచ్చాను ఫౌండేషన్ చైర్మన్ మారుతి గారికి చెప్పడంతో అతని పరిస్థితి చూసి చెరించిపోయిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ మారుతి 50వేల రూపాయలతో వారి సొంత ఖర్చుతో వికలాంగుడికి సైకిల్ షాప్ పెట్టించడం జరిగింది. అలాగే వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఈ సందర్భంగా భరోసా కల్పించారు. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు సాంబరాతి పోషన్న, జాయింట్ సెక్రెటరీ కొత్తపల్లి రాజు, బీసీ సంఘం అధ్యక్షులు భీమనాథుని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సోదరుని జరిగిన సంఘటన మరొకరికి రావొద్దు

**-100హెల్మెట్‌లను అందించిన సోదరుడు లవకర్**

*కాటారం, డిసెంబర్ 3, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని ప్రతాపగిరి గ్రామానికి చెందిన బందెల లతీష్ ఏడాది క్రితం టూ వీలర్ బైక్ మీద వస్తుండగా దంతలపల్లి మార్గమధ్యలో స్కిడ్ ఐ పడిపోవడంతో హెల్మెట్ ధరించకపోవడం వలన తలకి ధృడంగా దెబ్బ తగిలి అక్కడికక్కడే మరణించినట్లు తెలిపారు. మండలకేంద్రంలోని గారెపల్లిలో మంగళవారం బందెల లతీష్ జన్మదినం సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించి నివాళులర్పించినట్లు తెలిపారు. అనంతరం తన సోదరుడు లతీష్ హెల్మెట్ ధరించక బైక్‌పై స్కిడ్ ఐ పడి తలకు బలమైన గాయం ఐ మరనించినట్లు పేర్కొన్నారు. అట్టి సమయం హెల్మెట్ ధరిస్తే బ్రతికే వాడని తెలిపారు. తమ్మునికి జరిగిన విధంగా మరొకరికి జరుగవద్దనే ఉద్దేశ్యంతో కాటారం చుట్టు పక్కల మారుమూల గ్రామాల్లోని కాటారం పట్టణానికి వృత్తిపరంగా వస్తున్నటువంటి కార్మికులకు కాటారం పట్టణంలోని కార్మికులకు 100హెల్మెట్‌లను అర్హులైన వారందరికి అందజేసినట్లు తెలిపారు. లతీష్ జన్మదినం సందర్భంగా ఆత్మశాంతి కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. బొమ్మన లక్ష్మారెడ్డి, కాల్వ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ములుగు కలెక్టర్ ని కలిసిన భూపాలపల్లి ఏరియా జిఎం

*కోల్ బెల్ట్ , డిసెంబర్ 3, ప్రభాతవార్త:*

భూపాలపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ మంగళవారం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ భేటీలో సింగరేణి భూ సేకరణకు సంబంధించిన వివరాలను గురించి కలెక్టర్ అడిగి తెలుసుకోవడం జరిగిందని వారితోపాటు ఎస్ ఓ టూ జి ఎం కవీంద్ర, పర్యావరణాధికారి పోషమల్లు, మరియు ఎస్టేట్ ఆఫీసర్ కార్తీక్ పాల్గొన్నారు అని ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి ఒక ప్రకటనలో తెలిపారు.






## సింగరేణి ఆధ్వర్యంలో వికలాంగుల దినోత్సవం

*కోల్ బెల్ట్, ప్రభాతవార్త, డిసెంబర్ 3,:*



ప్రపంచ వికలాంగుల(దివ్యాంగుల) దినోత్సవం ప్రతి సంవత్సరం సింగరేణి యాజమాన్యం అన్ని ఏరియాలలో అంగవైకల్యం కలిగిన విద్యార్థిని విద్యార్థులకు వివిధ విభాగాలలో క్రీడా పోటీలను నిర్వహించి గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా భూపాల్ పల్లిలో ఈరోజు స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం లో దివ్యాంగులైన విద్యార్థిని విద్యార్థులకు రన్నింగ్, బాల్ త్రో, బాల్ ఇన్ బాస్కెట్, మ్యూజికల్ చైర్ మరియు ఇతర క్రీడలను జూనియర్స్ మరియు సీనియర్స్ గా విభజించి వీరికి క్రీడా పోటీలను నిర్వహించడం జరిగిందని ఏరియా అధికార ప్రతినిధి పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, విశిష్ట అతిథులుగా ఏఐటీయూసీ నాయకులు పాషా , ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ శ్రీ మధుకర్ రెడ్డి , క్రీడల సెక్రటరీ శ్రావణ్ కుమార్ స్పోర్ట్స్ సూపర్వైజర్ శ్రీనివాస్ , హెచ్ ఎమ్ ఆర్ డి స్కూలు కరస్పాండెంట్ రజిత పాల్గొని ఈ క్రీడా పోటీలను జెండా ఊపి ప్రారంభించారు , ఈ కార్యక్రమంలో క్రీడల కోఆర్డినేటర్ వై తిరుమల్ , సేవ కోఆర్డినేటర్ ప్రవీణ్ మరియు వివిధ స్కూల్స్ నుండి వచ్చిన అంగవైకల్యం కలిగిన విద్యార్థిని విద్యార్థులు అలాగే హెచ్ఎంఆర్డి స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. క్రీడా పోటీలు అనంతరం . క్రీడల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగిందని కే మారుతి తెలిపారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన అంబేద్కర్ సంఘం నాయకులు

*చిట్యాల, డిసెంబర్ 3 ప్రభాతవార్త :*



మండల కేంద్రం శివారు వెంకట్రావుపల్లి ( సి) కి చెందిన మద్దునురి భద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందా డు. మృతుడి కుటుంబ సభ్యులను అంబేద్కర్ పట్టణ అభివృద్ధి సభ్యులు పరమశించి ఓదార్చా రు. అనంతరం 50 కిలోల బియ్యం, రూ 22 వందల నగదును అందజేశారు. అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య, కమిటీ ముఖ్య సలహాదారు దూడపాక సాంబయ్య, కమిటీ సభ్యులు కనకం తిరుపతి, పుల్యాల సురేష్, మద్దునూ రి ప్రభు, పుల్ల సదయ్య, కుమార్ , దేవేందర్, శ్రీకాంత్ కాలనీ పెద్దలు కనకం రాజయ్య, మల్లయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుకు చేయూత

*కాటారం, డిసెంబర్ 3, ప్రభాతవార్త*



కాటారం మండల కేంద్రంలో 60సీసీ కెమెరాల ఏర్పాటులో భాగంగా సింగిరెడ్డి మధూకర్ రెడ్డి మంగళవారం కాటారం ఎస్సై మ్యాక అభినవ్‌కు రూ.5వేలను అందించినట్లు తెలిపారు. ఈసందర్భంగా మధూకర్ మాట్లాడుతూ..సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రతి ఒక్కరూ భాగస్వాములై నేర రహిత సమాజం కోసం కలసికట్టుగా ముందుకు సాగాలని అన్నారు.

# స్వయం సహాయక సంఘాలకు చెక్కుల పంపిణీ

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

*మహబూబాబాద్,డిసెంబర్3,(ప్రభాతవార్త):* రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం మున్సిపాలిటి కార్మికులు, మెప్మా సిబ్బంది ర్యాలీ నిర్వహించగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ తహశీల్దారు





కార్యాలయం నుండి మధర్ థెరిస్సా విగ్రహం వరకు కొనసాగింది. అనంతరం 18వ వార్డులోని బ్రహ్మంగారి ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ పాల్గొని స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు ఇచ్చిన హామిలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. మహిళల అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ద్యేయం అన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, మున్సిపల్ డిఈ ఉపేందర్, కౌన్సిలర్‌లు, కోఆప్షన్ సభ్యులు, మెప్మా డియంసి విజయ, సిఎల్ఆర్‌పి ఉమ, మున్సిపాలిటి, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## తెగిపోయిన గూడ్స్‌రైలు లింక్

**-పలు రైళ్లకు అంతరాయం**

*మహబూబాబాద్,డిసెంబర్3,(ప్రభాతవార్త):*



మహబూబాబాద్ రైల్వేస్టేషన్ సమీపంలో గూడ్స్‌రైలు లింక్ తెగిపోవడంతో పలు రైళ్లకు అంతరాయం ఎర్పడింది. వివరాల్లోకి వెళితె.. 436/12కిలో మీటరు రాయి వద్ద గూడ్స్‌రైలు లింక్ తెగి రెండుగా విడిపోయింది. గమణించిన రైల్వే గార్డు లోకో ఫైలెట్‌ను అప్రమత్తం చేయడంతో వెంటనే రైలును నిలిపివేశారు. సమాచారం తెలుసుకున్న రైల్వే ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి చేరుకొని ముందుకు వెళ్లిన గూడ్స్ ఇంజన్‌ను వెనక్కి రప్పించి విడిపోయిన మూడు బోగిలను జతచేసి మరామత్తులు చేపట్టి రైలును అక్కడి నుండి పంపించారు. దీంతో 45నిమిషాల పాటు రైళ్లు ఆలస్యంగా నడువడంతో ప్రయాణికులు ఇబ్బందులను ఎదుర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు అభివృద్ధి సాధ్యం

**ఎమ్మెల్యే రామచంద్రనాయక్**



*మరిపెడ డిసెంబర్ 3 (ప్రభాతవార్త:* కాంగ్రెస్ పార్టీ తోనే తెలంగాణ రాష్ట్ర ప్రజలు సంపూర్ణంగా అభివృద్ధి చెందుతారని డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే( ప్రభుత్వ విప్) డాక్టర్ జాటోతు. రామ చంద్రనాయక్ అన్నారు. మంగళ వారం మున్సిపాలిటీ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కంచర్ల. నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవ సభను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని మున్సిపల్ సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు , దుస్తులు, కిట్స్, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు! గత టీఆర్ఎస్ ప్రభుత్వం పాలకుల స్వాప్రయోజనాలు తప్ప, ప్రజల బాగోగులు ఎన్నడూ చూడలేదు అన్నారు. ప్రజల అభివృద్ధిని గాలికి వదిలేసారని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చేయలేని పనులను ఒక సంవత్సరం కాలంలోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్లు లోపు ఉన్న కుటుంబాలకు ఉచిత కరెంటు, 500 రూపాయలకే వంటగ్యాస్, అమలు చేస్తున్నామన్నారు. త్వరలో 2000 రూపాయల పెన్షన్ను 4000 రూపాయలు, 4000 ఉన్న వికలాంగుల పెన్షన్ 6000 రూపాయలు పెంచుతూ నామన్నారు. అదే విధంగా రైతు భరోసా కింద వ్యవసాయం చేసుకునే రైతులకు పది హేనువేల రూపాయలు వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని తెలిపారు. ఈ అభివృద్ధిని జీర్ణించుకోలేని టిఆర్ఎస్ పార్టీ నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. నేను ఎలక్షన్లో 53,000 వేల మెజార్టీతో గెలిచాను. అంటే టీఆర్ఎస్ పార్టీ నాయకులపై ప్రజలకు ఉన్న అవిశ్వాసం ఎంతో అర్థమవుతుందన్నారు. ప్రజల రుణాన్ని నేను తీర్చుకుంటాను అన్నారు. వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పి. రఘువీరారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు వి. యుగంధర్ రెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, తాజుద్దీన్, రామ్లాల్, రవి నాయక్, ప్రగతి,శ్రీపాల్ రెడ్డి, అంబరీష, అప్జల్, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు మనోధైర్యంతో ముందుకు సాగాలి

**సాటి మనిషిని ప్రేమించడం మానవత్వం**

**ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్**




*మహబూబాబాద్.డిసెంబర్3 ప్రభాత వార్త* దివ్యాంగు లు మనోధైర్యంతో ముందుకు సాగాలని సాటి మనిషిని ప్రేమించడమే మానవత్వం గా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ అన్నారు మంగళ వారం మహబూబాబాద్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థ, దివ్యాంగుల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో హాజరయ్యారు, ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మనోధర్యంతో విద్య, ఉపాధి, వ్యాపార రంగాల్లో దివ్యాంగులు ముందుకు సాగాలని, కోరారు రాష్ట్ర ప్రభుత్వం దివ్యంగుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు, జిల్లా వ్యాప్తంగా దివ్యాంగుల కోసం ప్రత్యేక సమయం కేటాయించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని, వినికిడి లోపం, అంగవైకల్యం, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, మాట్లాడుతూ దివ్యాంగుల కోసం ప్రభుత్వం కేటాయించిన వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, మోటార్స్ సైకిల్స్, పెన్ షన్స్, తదితర సౌకర్యాలు కల్పిస్తున్నామని, అన్నారు. వారికోసం ప్రత్యేక బ్యాంకు సబ్సిడీ రుణాలను తదితరాంశాలను పరిశీలించి కృషి చేస్తామని అన్నారు, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ దివ్యాంగుల కోరికల మేరకు పరిశీలించి, అన్ని పరిష్కరిస్తామని జిల్లా వ్యాప్తంగా ఉన్న దివ్యాంగుల కోసం ప్రత్యేక సమయం కేటాయిస్తామని, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, డిపిఓ హరిప్రసాద్, దివ్యాంగుల సంఘం నాయకులు తదితరులు వారి సంక్షేమపై మాట్లాడారు. అనంతరం దివ్యాంగుల క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన వారిని ఘనంగా సన్మానించారు, దివ్యాంగులు వెల్ఫేర్ అధికారిని, ధనమ్మ, సిడిపిఓలు శిరీష, నిలోఫర్, ఎల్లమ్మ, ఉష రాణి, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ

**-జిల్లా వైద్యశాఖ అధికారి మురళిధర్**

*మహబూబాబాద్,డిసెంబర్3,(ప్రభాతవార్త):*



ఐడిఓసిలోని జిల్లా వైద్యశాఖ కార్యాలయంలో వైద్యాధికారి డాక్టర్ జి.మురళిధర్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ వారోత్సవాల సందర్భంగా సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఇంటి వద్దగాని, ఆఫిస్ వద్దగాని గదిని విడిచేటప్పుడు నేను అన్ని విద్యుత్ పరికరాలను ఆప్ చేస్తానని, నేను ఎక్కువగా సైకిల్ లేదా బస్సులోనే ప్రయాణిస్తానని, నీటిని వృధా చేయకుండా ఉంటానని, నల్లా కులాయిలను ఉపయోగించిన తార్వత బందు చేస్తానని డబ్బాలో తప్పా చెత్తను మరెక్కడా వేయనని, ఈ పద్ధతిని నా చుట్టుప్రక్కల వారికి నేర్పుతానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రొగ్రాం ఆఫిసర్ నాగేశ్వర్‌రావు, డాక్టర్ సారంగం, డాక్టర్ లక్ష్మినారాయణ, కెవి రాజు, రామకృష్ణ, గీత, శారధ, డిపిహెచ్‌ఎన్‌వో మంగమ్మ, సౌమిత్, రాజ్‌కుమార్, అరుణ్, నీలిమ శ్వేత, వాణి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఎగిరిగంతేసే వార్త

**ఖాతాల్లోకి డబ్బు జమ..**

**ఒక్కొక్కరి అకౌంట్లలోకి..!**

*బయ్యారం, ప్రభాత వార్త, డిసెంబర్ 03.* మాట ఇస్తే మడమ తిప్పం.. తలనైనా తెగనరుక్కుంటాం కానీ మాట తప్పేదే లేదు.. అంటూ పదే పదే సీఎం రేవంత్ రెడ్డి చెప్తున్న మాట ఇది. చెప్పినట్టుగానే.. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటోంది రేవంత్ రెడ్డి సర్కార్. సన్న వడ్లకు క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే మహా అయిన మూడు రోజుల్లో నేరుగా రైతుల అకౌంట్లలోకి డబ్బులు జమ చేస్తోంది. దీంతో.. రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన మాట నిలబెట్టుకుంది. రైతుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసేలా చేస్తోంది. ఇప్పటికే.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఇప్పుడు ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ సన్నాలకు క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ డబ్బులు కూడా ఇస్తోంది. ఇచ్చిన మాట ప్రకారం.. శనివారం (నవంబర్ 16న) నిధులు విడుదల చేయగా.. వరుసగా ఒక్కొక్కరి అకౌంట్లలోకి బోనస్ డబ్బులు జమవుతున్నాయి. బోనస్ డబ్బులు జమైనట్టుగా మొబైల్‌కు వచ్చిన మెస్సేజ్ చూసి.. రైతుల ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. ఇప్పటివరకు సన్న వడ్లకు సంబంధించి రూ.80 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసినట్టు సమాచారం.వరికి రూ.500 బోనస్‌తాజాగా మహబూబాబాద్ జిల్లా బయ్యారం ప్రాంతంలో రైతు యల్లావుల శ్రీనివాస్ సన్నరకం వడ్లు పండిచగా.. వాటిని అమ్మటంతో క్వింటాకు రూ.500 చొప్పున అకౌంట్లలో బోనస్ డబ్బులు జమయ్యాయి. మొత్తంగా 95 క్వింటాళ్ల 20 కిలోల సన్నవడ్లు అమ్మిన ఓ రైతుకు తన ఖాతాలో బోనస్ డబ్బులు రూ.47600 జమయ్యాయి, దీంతో రైతు కళ్ళలో ఆనందం వెల్లివిరిసింది.

# బకాయిలు చెల్లించాకే సర్వేలు చేయించాలి

నెల్లికుదురు,డిసెంబర్ 3, ప్రభాతవార్త

అశావర్కర్లకు గత సర్వేల బకాయిల డబ్బులు చెల్లించాకే నేటి లెప్రిసి సర్వేలు చేయించాలని తెలంగాణ అశావర్కర్ల రాష్ట్ర వర్కింగ్ అద్యక్షురాలు కాసు మాధవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం ఈ మేరకు డాక్టర్‌కు వినతి పత్రం అందచేశారు.అనంతరం మండల కేంద్రంలో సిఐటియు మండల కార్యదర్శి ఇ సైదులు అద్యక్షతన నిర్వహించిన సమావేశంనకు ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ...రాష్ట్రప్రభుత్వం రూ.99వందలు పారితోషకం చెల్లించి ఇందులోనే అన్ని పనులను చేయించుకోవాలని చూస్తుందని విమర్శించారు.గతంలో పోలియో,లెప్రిసి చేసిన సర్వేల డబ్బులు ఇంతవరకు ఇవ్వలేదన్నారు.తక్షణమే పాతబకాయిలు చెల్లించాలని లేని యెడల ఈ నెల 4న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు అశాలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు అనుబంధ యూనియన్ నాయకులు మహేశ్వరీ, ఆదిలక్ష్మి, స్వరూప, సుజాత, కవిత, సునిత, కౌంసల్య నాయకులు బాబుగౌడ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి బండి సంజయ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన విమల్‌జైన్

**-ఎక్స్‌ప్రెస్‌రైళ్ళ నిలుపుదల, చెక్‌డ్యాంపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని వినతి**

గార్ల, డిసెంబర్3 ప్రభాతవార్త:



హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను భారతీయ జనతాపార్టి మైనార్టిమోర్చా రాష్ట్రకార్యదర్శి రావూక విమల్‌కుమాన్ జైన్ మంగళవారం డిల్లీలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా మంత్రి బండి సంజయ్‌కు పుష్పగుచ్చాలు అందించి మాట్లాడారు. మహబూబాబాద్ జిల్లా గార్లరైల్వేస్టేషన్‌లో శాతవాహన, ఇంటర్‌సిటి ఎక్స్‌ప్రెస్‌ల నిలుపుదలకు కృషి చేయాలని కోరారు. వ్యాపారాల, తదితర రాకపోకల ద్వారా గార్ల రైల్వేస్టేషన్ నుండి రైల్వేకు మంచి ఆదాయం ఉంటుందని, ఈరెండు ఎక్స్‌ప్రెస్‌ల నిలుపుదలతో మరింత రాకపోకలు పెరిగి అనుకున్న దానికంటే మరింత ఆదాయం పెరిగే అవకాశం ఉందని సూచించారు. అంతేకాకుండా మండల కేంద్రానికి రాంపురం, మద్దివంచ గ్రామపంచాయితీల పరిధి గిరిజన గ్రామాల నుండి సరియైన రహదారి మార్గం లేకపోవడంతో వర్షాకాలంలో చెక్‌డ్యాం మీదుగా వరదనీరు ప్రవహిస్తు 3నెలల పాటు రాకపోకలు నిలిచి గ్రామాల ప్రజలు అవస్థలు అనుభవిస్తున్నారు. గతంలోతక్కువ ఎత్తులో నిర్మించిన చెక్‌డ్యాం ద్వారా నడక, వాహనాలపై వెళ్తు అనేక ప్రమాదాల భారినపడి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు అనేకం ఉన్నాయని, రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నా హైలెవల్ బ్రిడ్జి నిర్మిస్థామంటు హమీలతోనే కాలయాపన జరుగుతంది కాని నిర్మాణానికి నోచుకోవడం లేదన్నారు. కేంద్రంలోని భారతీయ జనతాపార్టి ప్రధానమంతి నరేంద్రమోడి నాయకత్వంలో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని వినతిపత్రం అందించి కోరారు. అవినాష్, శ్రీరాం విజయ్, రున్వాల్ వీరన్న, తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను బాధితుడికి అప్పగించిన ఎస్సై

గార్ల, డిసెంబర్3 ప్రభాతవార్త:



గత నెలలో పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను సంబందిత బాధితుడికి మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో అందజేయడం జరిగిందని ఎస్సై ఎన్. జీనత్‌కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మర్రిగూడెం పంచాయితీ పూసల తండా గ్రామానికి చెందిన భూక్య కస్నా గతనెలలో తన సెల్‌ఫోన్ పోగొట్టుకున్నట్లు పోలీస్‌స్టేషన్‌లో అందించిన పిర్యాదు మేరకు సిఈఐఆర్ యాప్ ద్వారా చేధించి పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను దొరకబట్టడం జరిగిందని, సంబందిత బాధితుడికి స్తానిక పోలీస్‌స్టేషన్‌లో సెల్‌ఫోన్‌ను అందించడం జరిగిందని తెలిపారు. అందుకు బాధితుడు కస్నా ఎస్సై, పోలీస్‌సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ తొలిఅమరుడు శ్రీకాంతాచారికి ఘననివాలి

గార్ల, డిసెంబర్3 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఏర్పడాలని ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం తన ప్రాణాలను అర్పించుకున్న తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంతాచారీకి మండల నాయకులు ఘనంగా నివాళ్ళు అర్పించి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంతాచారీ వర్ధంతి సందర్భంగా మంగళవారం సాయంత్రం స్థానిక అమర వీరుల స్థూపంవద్ద వివిధ పార్టిల నాయకులు ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి కోవ్వోత్తులు వెలిగించి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ జనసమితి రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళి తారకరామారావు, బిఆర్ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, పానుగంటి రాధాకృష్ణ, గాజుల గణేష్, న్యూడెమక్రసి మండల కార్యదర్శి జి.సక్రు, కాంగ్రెస్ నాయకులు యాకూబ్‌పాష, కొమర్రాజు జగదీష్, బాణోత్ హథీరాంనాయక్, కత్తిసత్యం, పాష, షఫీయుద్దిన్, వీరాస్వామి, కామంచికిరణ్, రుద్రనాగరాజు, ఇమ్రాన్, రావూజీనాయక్, తదితరులున్నారు.

## ఘనంగా గురుస్వాములకు భక్తిగా గురుపూజోత్సవం

గార్ల, డిసెంబర్3 ప్రభాతవార్త:

అయ్యప్ప మాలధారణ స్వాములకు నిత్యపూజాకార్యక్రమం నిర్వహిస్తు నిష్టపూజావిధానంతో పాటు భక్తిమార్గంలో నడుపుతున్న అయ్యప్ప గురుస్వాములకు శ్రీధర్మశాస్త్ర సేవాసమితి టస్టు ఆద్వర్యంలో మంగళవారం శాలువాలు, పూలమాలలతో గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత అయ్యప్ప మాలధారణ స్వాములు వేకువజామునే చన్నీటి స్నానాలు ఆచరించి ఏర్పాటు చేసుకున్న అయ్యప్ప స్వామి పీఠంవద్ద అయ్యప్పస్వామి మాలధారణ గురుస్వాములు, స్వాములతో కలిసి నిష్టగా పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప మాలధారణ స్వాములకు గత ఐదుసంవత్సరాలుగా నిత్య అన్నదానం విజయవంతంగా నిర్వహిస్తున్న శ్రీధర్మశాస్త్ర సేవాసమితి ట్రస్టు సభ్యులు కట్టారమేష్ స్వామి ఆద్వర్యంలో స్వాములతో కలిసి గురుస్వాములు వెంపటి దుర్గాప్రసాద్ స్వామి, తోడేటి విజయరాముడు స్వామి, తానం కొండల్‌రెడ్డి స్వామి, వీరబత్తిని రాము స్వామి, తాళ్ళూరి రవీందర్‌స్వామి, తదితర గురుస్వాములకు శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసుకున్న పీఠంవద్ద పూలమాలలు, శాలువాలతో భక్తిగా గురుపూజోత్సవం నిర్వహించారు. అనంతరం కన్నెస్వాములకు యాత్రప్రయాణ ఖర్చుల నిమిత్తం ఉడుతాభక్తిగా 1000రూపాయలు అందించినట్లు రమేష్‌స్వామి తెలిపారు. ఈకార్యక్రమంలో గురుస్వాములు, స్వాములు వెంపటి దుర్గాప్రసాద్‌స్వామి, తోడేటి విజయరాముడు స్వామి, తానం కొండల్‌రెడ్డి స్వామి, వీరబత్తిని రాముస్వామి, తాళ్ళూరి రవీందర్ స్వామి, గజ్జి రామయ్యస్వామి, రాందాస్‌స్వామి, బేతివేణుస్వామి, రమేష్ స్వామి, మణికంఠస్వామి, శివగురుస్వామి, పోచారం, పినిరెడ్డిగూడెం, బంజరాతండా, కొత్తతండా, కోట్యానాయక్ తండా, బాలాజీతండా, తదితర గ్రామాల పీఠం స్వాములు, అంజన్న స్వామి మాలధారణ స్వాములు, తదితరులున్నారు.

# తొర్రూరు వార్త

## మండల కేంద్రంలో మెగా వైద్య శిబిరం

నెల్లికుదురు,డిసెంబర్ 3, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రగతిసేవాసంస్థ అధినేత గద్దల జాన్ ఆధ్వర్యంలో లయిన్స్‌క్లబ్ సహాకారంతో మెగా వైద్యశిభిరం నిర్వహించారు.వైద్య శిభిరంనకు వరంగల్,హన్మకొండ అస్పత్రుల డాక్టర్లు పాల్గొని పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నెల్లికుదురు ప్రగతిసేవాసమితీ మండల కోఆర్డీనేటర్ చెడుపాక వెంకన్నలతోపాటు వివిద మండలాల కోఆర్డీనేటర్లు,నెల్లికుదురు గ్రామపంచాయతీ కారోబార్ నల్లబెల్లి రవీందర్,ఐకేపి సిసి మహేందర్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## మృతుడు మాజీ జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శ

నెల్లికుదురు,డిసెంబర్ 3, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన మృతుడు మాజీ జర్నలిస్టు అస్లాంపాష ఇటీవల గుండెపోటుతో ఆకాల మృతిచెందగా,మంగళవారం మృతుని కుటుంబాన్ని బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్‌తోపాటు పలువురు పాష చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించి,కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో నెల్లికుదురు పట్టణశాఖ అద్యక్షులు రత్నపురం యాకయ్య, పెరుమాండ్ల జగన్,వరిపెల్లి ఉప్పలయ్య,కొత్త బక్కిరెడ్డి,మట్ట యాకయ్య, విక్రమ్,ఆకుల నర్సయ్య,కిషన్‌నాయక్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ చేయకపోతే ఆత్మహాత్యలే శరణ్యం

నర్సింహులపేట,డిసెంబర్ 3, ప్రభాతవార్త



కాంగ్రేస్ ప్రభుత్వం 4విడుతలుగా చేసిన రుణమాఫీలో 50శాతం రైతులకు కూడ రుణమాఫీ కాలేదని,తక్షణమే అర్హత ఉన్న అందరికి రుణమాఫీ చేయాలని లేని యేడల ఆత్మహాత్యలే శరణ్యమని కెవిపిఎస్ మండల అద్యక్షులు మందుల యాకుబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఇప్పటికైనా అదార్ తదితర తప్పిదాలను గుర్తించి అధికారులు రుణమాఫీని వేగవంతం చేయాలని లేనియేడల దీక్షలకు సిద్దపడ్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బయ్య మహేష్,సురేష్,బాస్కర్,యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం భోజనం అందించాలి

నర్సింహులపేట,డిసెంబర్ 3, ప్రభాతవార్త

విద్యార్డులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని జిల్లా స్దానిక సంస్ధల అదనపు కలెక్టర్ లేనిన్‌వత్సవల్ టొపో అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని ఎస్సీ,బిసి,ఆదర్శ పాఠశాల,కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిబ్బందికి హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,నాణ్యమైన భోజనం అందించాలని,జిపి సిబ్బందితో ప్రతిరోజు పరిశభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యార్డులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు,ఎంపిడిఓ మాధవి,ఎంఈఓ రాంమోహాన్‌రావు,ఎంపిఓ యాకయ్య,పాఠశాలల ఎచ్‌ఎంలు పాల్గొన్నారు.



# పదవిలో లేకున్నా...ప్రజలకోసం..!

## గూడూరులో ఆశావహుల ఆరాటం

## పోటాపోటీగా కదుపుతున్న పావులు

*గూడూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త*



త్వరలో పంచాయతి ఎన్నికలు జరగనున్నాయన్న ప్రచారం ఆశావహులను ఉరుకలు పెట్టిస్తోంది. రాజకీయ పార్టీల్లో ఇప్పటికే ఎన్నికల వేడి రాజుకుంది. అధికార, ప్రతిపక్ష పార్టీల శ్రేణులు ఎవరిస్థాయిలో వారు తమ విమర్శల, ఆరోపణల బాణాలు ఎక్కుపెడుతూనే ప్రజల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నాలకు తెరలేపారు. తమ అనుచరణ గణాన్ని వెంటేసుకొని పరోక్షంగా బలాబలాల ప్రదర్శనకు దిగుతున్నారని చెప్పుకునే సంఘటనలకు కూడా తావిస్తున్నారు. ప్రధానంగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీలతో పాటు బిజెపి, వామపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు స్థానిక ఎన్నికలవైపు ధృష్టి సారిస్తున్నారు. అధికార కాంగ్రెస్‌పార్టీలో స్థానికంగా ఉన్న గ్రూపుల కారణంగా ఆ పార్టీ నుండి స్థానిక ఎన్నికల్లో ఎవరెవరు తెరపైకి రానున్నారోనన్న చర్చ జోరుగా సాగుతోంది. దీనికి తగినట్టుగా మండల కేంద్రానికి చెందిన ఇద్దరు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్‌పార్టీలోని చెరోగ్రూపు మద్దతుతో గూడూరు పంచాయతి సర్పంచ్ పీఠంపై ధృష్టి సారించి తమ ఉనికిని పటిష్టం చేసుకునే దిశగా ఇప్పటికే పలు కార్యక్రమాలు పోటాపోటీగా చేపడుతున్నారు. స్థానికంగా ప్రజా అవసరాలు, సమస్యలు ఏమున్నాయన్న దానిపై ధృష్టి పెడుతున్నారు. అవసరాలను సమకూర్చేందుకు, సమస్యలను పరిష్కరించేందుకు తమదైన రీతిలో వ్యవహరిస్తూ పంచాయతి పరిధిలోని ప్రజల మద్దతు కోసం వెంపర్లాడుతున్నారు. గూడూరు గ్రామపంచాయతి తాజా మాజీ సర్పంచ్



నూనావత్ రమేష్‌నాయక్, తాజామాజీ వార్డు సభ్యుడు వాంకుడోతు కొమ్మాలు ఇద్దరు కూడా వచ్చే పంచాయతి ఎన్నికల్లో గూడూరు సర్పంచ్‌గా బరిలో నిలిచే ఆలోచనతో గత కొన్ని మాసాలుగా పావులు కదుపుతున్నారు. ఇది స్థానికంగా బహిరంగంగా అందరి నోళ్లల్లో నానుతున్న విషయమే. వీరు పోటాపోటీగా వ్యవహరిస్తున్న తీరు కూడా ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది. యేడాది క్రితమే గత పాలకవర్గాల పదవీకాలం పూర్తి కాగా మళ్లీ బరిలో నిలవాలని వీరిద్దరు అప్పటికే తిరిగి తమ ప్రస్థానాన్ని మొదలు పెట్టారు. పంచాయతి పరిధిలో ఏ ఇంట్లో ఎవరు మృతి చెందినా, ఏ ఇంట్లో ఏ శుభకార్యమైన అక్కడ తమ అనుచర గణంతో హాజరవుతూ తమ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు. డబ్బు, వస్తు రూపేణా వారికి సాయమందిస్తున్నారు. పండుగల సందర్భంగా చీరెల పంపిణి చేపట్టారు. పట్టణ పరిధిలో జరిగిన ముత్యాలమ్మ, బతుకమ్మ, దసరా ఉత్సవాల నిర్వహణలో ఆర్థికసాయమందించడంలో వీరిద్దరు సింహభాగంలో నిలిచి స్థానికుల ధృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేసారు. తాజాగా పట్టణ ప్రజలు ప్రధానంగా ఎదర్కొంటున్న కుక్కల, కోతుల బెడదపై వీరిద్దరు ధృష్టి సారించారు. ఒకరు కుక్కలను పట్టించే ప్రయత్నం చేయగా మరొకరు కోతులను పట్టిస్తున్నారు. రమేష్‌నాయక్ కుక్కల సమస్యపై ధృష్టి సారించగా కొమ్మాలునాయక్ కోతుల సమస్యపై ధృష్టి పెట్టాడు. ఇందుకొరకు రూ.లక్షల్లో వీరిద్దరు ఖర్చుచేయడం విశేషం! అదేవిధంగా గూడూరు పట్టణంలో అలంకారప్రాయంగా ఉన్న సెంటర్ లైటింగ్ సిస్టంను ఉపయోగంలోకి తెచ్చేందుకు ప్రయత్నించిన కొమ్మాలునాయక్ ఆ దిశగా సఫలీకృతుడయ్యాడు. కోతుల బెడద నివారణ దిశగా ఇంకా శ్రమిస్తూనే ఉన్నాడు. మండలంలో మొత్తం 41 గ్రామపంచాయతీలు ఉండగా గూడూరు పంచాయతి పరిధిలో ఆశావహులు చేస్తున్న హడావిడి ప్రత్యేకతను సంతరించుకుంది. మిగిలిన గ్రామాల్లో కూడా ఆశావహులు చాపకింద నీరులా అధిష్టానాల ఆశీర్వాదం, ప్రజల మద్దతు కోసం పావులు కదుపుతునే ఉన్నారు. మొత్తంగా ఈ వ్యవహారం మండలంలో రాజకీయ పరిశీలకులకు ఆసక్తికరంగా మారింది.

# శ్రీకాంత చారికి ఘన నివాళులర్పించిన విశ్వబ్రాహ్మణ సంఘం

*కొత్తగూడ డిసెంబర్ 3 ప్రభాత వార్త :*

మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు తొలి అమరవీరుడు కాసోజు శ్రీకాంతాచారి వారి 15వ వర్థంతి వేడుకలు మండలకేంద్రం లోని అంబేడ్కర్ సెంటర్ వద్ద విశ్వబ్రాహ్మణ సంఘము ఆధ్వర్యంలో మంగళ వారం ఘనంగా నిర్వహించారు. శ్రీకాంత్ ఆచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమ అమరవీరుల ఆశయాలను సాధిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ మండల కమిటీ అధ్యక్షులు కంచర్ల సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు కాగితోజు ఉపేంద్ర చారి, నామోజు కృష్ణ చారి, కోశాధికారి కల్లూరి కృష్ణ, కట్లోజు వెంకటనారాయణ చారి, కట్లోజు రవి, మండల నాయకులు కట్రోజు



బిక్షపతి, సత్యం, ప్రవీణ్, కట్రోజు రవీంద్ర చారి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రూప్ సింగ్, బిట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ ఇర్ప రాజేశ్వర్, టౌన్ ఉపాధ్యక్షులు వెలుదండి వేణు, కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ కార్యదర్శి నోముల ప్రశాంత్ యాదవ్ ఈసం స్వామి, జాడి సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

## సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ (ప్రజా పంథా) డిమాండ్

*కొత్తగూడ డిసెంబర్ 3 ప్రభాత వార్త :*

మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్నటువంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) కొత్తగూడ, గంగారం సంయుక్త మండలాల కమిటీ సహాయ కార్యదర్శి ల్యాదల్ల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సర్వే చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ల్యాదల్ల రాజు మాట్లాడుతూ ఆసుపత్రికి ఆరుగురు డాక్టర్లు కావలసి ఉండగా ఇద్దరు మాత్రమే ఉండడం విడ్డూరమన్నారు, ల్యాబ్ టెక్నీషియన్ ఒకరు అవసరం ఉండగా ఎవరు లేకపోవడం దారుణమన్నారు. వెంటనే డాక్టర్లను, ల్యాబ్ టెక్నీషియన్ ను భర్తీ చేసుకోవాలని కోరారు. నర్సులు కావాల్సింది నలుగురు కాగా ఒకరు మాత్రమే ఉండడం చాలా బాధాకరమన్నారు. దీంతో ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందుల పాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు స్కావెంజర్స్ ఇద్దరు అవసరం ఉండగా నేటికీ వాటిని భర్తీ చేయకపోవడం విడ్డూరమన్నారు. వెంటనే ప్రభుత్వం ఖాళీగా ఉన్న అన్ని రకాల పోస్టులను భర్తీ చేసి ప్రజలకు వైద్య సౌకర్యాలు మెరుగు పరచాలని కోరారు. ప్రభుత్వ హాస్పిటల్లో సౌకర్యం లేకపోవడం వల్ల ప్రైవేట్ హాస్పిటల్ లోకి పేద ప్రజలు వెళ్లడంతో ప్రైవేట్ యజమాన్యం వేలకు వేల రూపాయల ఫీజులు దండుకొని లాభాలు పడుతున్నారని, దీంతో ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందుల పాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు హాస్పటల్లో ఉండే పేషంట్లకు భోజనం అందించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది కాని ఇప్పటివరకు కూడా భోజనాలు రోగులకు అందించడం లేదని తెలిపారు రోగులకు కావలసిన మందులు సరిగా లేకపోవడం వల్ల ప్రైవేట్ మెడికల్ షాపులకు వెళ్లి తీసుకోవడంతో వేలకు వేల రూపాయలు దండుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ఆరోగ్యాన్ని అందించే దిశగా ఆస్పత్రి సమస్యలను పరిష్కరించాలని లేనియెడల (పివైఎల్) (పి ఓ డబ్ల్యు) సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సర్వే కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా నాయకులు రాజబోయిన రాజు, డాక్టర్ సంపత్, ఏఎన్ఎంలు శ్రీ కల, విజయ, రాజేశ్వరి, పూల, సుజాత తదితరులు పాల్గొన్నారు.






# ధాన్యం అదనపు తూకాన్ని నిలిపివేయాలి

## ఏఐకెఎంఎస్ డిమాండ్

*గూడూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త*




ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అదనపు తూకం వ్యవహారాన్ని నిలిపివేయాలని సిపిఐఎంఎల్ ఎన్డీ అనుబంధ అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్ డిమాండ్ చేసారు. మండలంలోని గూడూరు, బొద్దుగొండ, కొల్లాపురం, మచ్చర్ల గ్రామాలలో నిర్వహిస్తున్న ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఎఐకెఎంఎస్ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం నిర్ధేశించిన తూకం కంటే ప్రతి బస్తాకు 300 గ్రాముల నుండి 700 గ్రాముల వరకు అదనంగా తూకం వేస్తున్నారని, దీని వల్ల రైతులు నష్టపోతున్నారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన బ్యానర్లపై ప్రతి బస్తాకు ఎంత ధాన్యం తూకం వేయాలన్నదానికి కూడా రాసి పెట్టాలన్నారు. కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో పాటు కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ధాన్యం ఆరబెట్టుకోవడానికి అనుకూలమైన స్థలాలు ఉన్న చోటనే కొనుగోలు కేంద్రాలు నిర్వహించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలని డిమాండ్ చేసారు. తూకమైన ధాన్యాన్ని వెంటవెంటనే తరలిస్తూ ఆ తర్వాత వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేయాలని, సన్న ధాన్యానికే కాకుండా దొడ్డు రకాలకు కూడా బోనస్ చెల్లించాలని అన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి బోనస్ డబ్బులు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎన్డీ సబ్‌డివిజన్ కమిటీ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం, ఎఐకెఎంఎస్ నాయకులు అడ్డూరి వెంకన్న, కొట్టెం వజ్జయ్య, కాడబోయిన నర్సయ్య, రామనాథం, యాకయ్య, వెంకన్న పాల్గొన్నారు.

# ఉపాధికూలీల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

*కేసముద్రం, డిసెంబర్ 3, ప్రభాతవార్త*

మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు చేసిన కూలీలకు ఆరు మాసాలుగా చెల్లించాల్సిన వేతనాలను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు కుర్ర మహేష్ డిమాండ్ చేసారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఎంపిడిఓకు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ఉపాధి కూలీల పట్ల అధికారులు ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని అన్నారు. మండల ఉపాధి అధికారుల మౌఖిక ఆదేశాలతో ఎన్ఎంఎస్ ఊరందరికీ ఒకేలాగా వేయడం వల్ల కూలీల వేతనాలు రాకుండాపోయయన్నారు. ఈ సంవత్సరం జూన్ మాసం నుండి వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వెంటనే ఉపాధి కూలీలకు పెండింగ్ పేమెంట్స్ అమలు చేయకుంటే గ్రామగ్రామాన కూలీలను కదిలించి ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కావాటి నరసయ్య, గొడిశాల వెంకన్న, బండి దర్గయ్య, సూర్ణం ఉప్పలయ్య, గంధసిరి వెంకటేష్, బెజ్జం ఉపేందర్, మల్లూరు సారయ్య, బుద్దారపు నరసమ్మ, పడాల సునీత, భద్రమ్మ పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**- దివ్యాంగులుగా పుట్టడం లోపంకాదు అదృష్టం**

**- దివ్యాంగులకోసం స్పెషల్ ఎంప్లాయ్మెంట్ డ్రైవ్**

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**



*జనగామ టౌన్, డిసెంబరు3 ప్రభాతవార్త :*
దివ్యాంగులుగా పుట్టడం అనేది లోపం కాదని, అదృష్టంగా భావించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని ఓంసాయి గార్డెన్స్‌లో మహిళా, శిశు దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లాకేంద్రంలోని జడ్పీ కార్యాలయం నుంచి ఓంసాయి గార్డెన్స్ వరకు చేపట్టిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ ర్యాలీని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జరిగిన ఈకార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అందరూ కలిసి మెలిసి ఉంటూ వైకల్యాన్ని పారద్రోలాలి అనే నేపథ్యంతో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. దివ్యాంగులుగా పుట్టడం అనేది లోపం కాదని, దానిని అదృష్టంగా భావించాలన్నారు. ప్రభుత్వం వైకల్యం అనే పదాన్ని దివ్యాంగులుగా మార్చిందని, దివ్యాంగులందరూ అన్నిరంగాల్లో ముందుకు వెళ్లాలని, పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎటువంటి పొరపాట్లు లేకుండా దివ్యాంగులైన ఉద్యోగులు ఎంతో ఉత్తమంగా పనిచేశారన్నారు. వారి సామర్థ్యాలను కలెక్టర్ అభినందించారు. అలాగే వచ్చే ఎన్నికల్లో కూడా వారి సేవలను వినియోగించుకోవాలన్నారు. పారా ఒలింపిక్స్‌లో దివ్యాంగులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారన్నారు. ప్రతీ మూడునెలలకోసారి కమిటీ జిల్లాస్థాయి మానటరింగ్ సమావేశాలను నిర్వహిస్తామని ప్రజావాణిలో మొదటి ప్రాధాన్యతగా 12.30నుంచి ఒంటిగంట వరకు దివ్యాంగులకు కేటాయిస్తామన్నారు. అన్నిమండల తహసీల్దార్ ఆస్పత్రులు, మున్సిపల్ కార్యాలయాల్లో క్యాంపులను ఏర్పాటు చేస్తామని, దివ్యాంగుల సమస్యలకు అన్ని విధాలుగా కృషిచేస్తామని హామీ ఇచ్చారు. నకిలీ పత్రాల జారీని తమ దృష్టికి తీసుకరావాలని, అలాంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జిల్లాలో ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించి దివ్యాంగులకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ క్రమంలో కేజీబీవీ లింగాలఘణపురం, కేజీబీవీ చౌడారం, బాలసదనం విద్యార్థినులు చేసిన నృత్యప్రదర్శనలు, పిరమిడ్ విన్యాసాలు అందరిని అలరించాయి. వేడుకల్లో భాగంగా దివ్యాంగులతో కలిసి కలెక్టర్ కేక్ కట్‌చేశారు. ఉపాధిహామీ పథకం కింద ఎక్కువ పనిదినాల్లో పనిచేసిన దివ్యాంగులైన కూలీలకు ప్రశంసాపత్రాలతోపాటు ప్రైజ్‌మనీ, కండువాతో సత్కరించారు. అనంతరం రాష్ట్ర, జిల్లాస్థాయిలో దివ్యాంగులకు నిర్వహించిన క్రీడా ఆటల పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో డీడబ్ల్యుఓ ఫ్లోరెన్స్, డీఆర్‌డీఏ వసంత, అదనపు డీఆర్‌డీఏ చంద్రశేఖర్, జిల్లాస్థాయి దివ్యాంగుల కమిటీ సభ్యులు, దివ్యాంగుల సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# సాంకేతికంగా ఎదిగి సహాయం చేసేవారిగా ఉండాలి

**- సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్**



*జనగామ టౌన్, డిసెంబరు3 ప్రభాతవార్త :*
దివ్యాంగులు ఎప్పటికప్పుడు సాంకేతికంగా ఎదిగి ఎల్లప్పుడూ సహాయం చేసేవారిగా ఉండాలని జిల్లాన్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ తెలిపారు. మంగళవారం జిల్లాన్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో దివ్యాంగుల దినోత్సవాన్ని జరిపారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లాన్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ మాట్లాడుతూ ఈరోజు రేపు ప్రపంచం అంతా డిజిటల్, మిషనరీపై ఆధారపడిందని, మీరు ఎప్పటికప్పుడు సాంకేతికంగా ఎదిగి ఎల్లప్పుడూ సహాయం చేసేవారిగా ఉండాలన్నారు. రాజ్యాంగం ఇచ్చిన అన్ని వసతులను ఉపయోగించుకోవాలని, ఎలాంటి సహాయం కావాలన్నా ఒక తెల్లకాగితం పై రాసి జిల్లా న్యాయసేవా అధికారి సంస్థకు అందచేయండి మీకు సహాయం వెంటనే జరుగుతుందన్నారు. దివ్యాంగులకు సరైన పోషణ, విద్య, సాంకేతిక పరిజ్ఞానం అవసరం అన్నారు. ఎవరో సహాయం చేస్తారు అని ఎదురుచూడవద్దని, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌కి పెట్టుబడి పెట్టుకోవడానికి బ్యాంకులు లోన్ ఇస్తారని, వాటిని ఉపయోగించుకోవాలని తెలిపారు. మీకోసం సెంట్రల్ స్కీమ్స్, స్టేట్ స్కీమ్స్ చాలా ఉన్నాయని, వాటి గురించి తెలుసుకొని ఉపయోగించుకోవాలన్నారు. జనగామ జిల్లా కోర్టులోసిబ్బంది సీనియర్ సివిల్‌కోర్టులో పనిచేస్తున్న ఉపేందర్, ప్రిన్సిపాల్ జూనియర్‌సివిల్ కోర్టులో పనిచేస్తున్న రమేష్‌కు శాలువాలు కప్పి సన్మానం చేశారు. కార్యక్రమంలో న్యాయవాది సాదిక్ అలీ, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం.రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వెంటవెంటనే మిల్లులకు తరలించండిః కలెక్టర్



*నెల్లికుదురు, డిసెంబర్ 3, ప్రభాతవార్త*
వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు పెట్టిన ధాన్యంను వెంటవెంటనే మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ సూచించారు. మంగళవారం అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలనతోపాటు మండలంలోని ఎర్రబెల్లిగూడెం, మునిగలవీడుతోపాటు మండల కేంద్రంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు నిర్వాహకులను ఇప్పటివరకు కేంద్రానికి వచ్చిన ధాన్యం క్వింటాల్లో, కాంటాలై తరలించిన ధాన్యంను వివరాలను, ఇవియే కాకుండా రైతుల వద్దనుండి ఎంత వరిధాన్యం ఇంకా కొనుగోలు కేంద్రానికి రావొచ్చుఅనే విషయాలను తెలుసుకున్నారు. ప్రస్తుతం వర్షం మబ్బులు వస్తున్న నేపద్యంలో కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, ఏఈఓ ప్రవీణ్ సన్నం ధాన్యం కొలతలు చేస్తుండగా ఆసక్తిగా పరిశీలించారు. అనంతరం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతులతో మాట్లాడుతూ....వరిధాన్య కొనుగోలు డబ్బులు, రూ.5వందలు బొనస్ డబ్బులు పడ్తున్నాయని అడుగగా రైతులు వెంటవెంటనే రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయని సమాధానం ఇచ్చారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి ఎన్ వెంకటేశ్వర్‌రావు, తహశీల్దార్ కోడిచింతల రాజు, ఎంపిఓ పద్మ, మండల వ్యవసాయ అధికారి యాస్మిన్, ఏఈఓ వల్లంల ప్రవీణ్, నెల్లికుదురు పిఏసిఎస్ సిఈఓ బందారపు యాదగిరి, నెల్లికుదురు దాన్యం కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ పులి నాగరాజు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పిసి అండ్ పిఎన్డిటి చట్టం పటిష్టంగా అమలు చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



పిసి అండ్ పిఎన్డిటి చట్టం పటిష్టంగా అమలు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య, పోలీస, స్వచ్ఛంధ సంస్థలతో పిసి అండ్ పిఎన్డిటి, మాతా శిశు మరణాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..అజాంనగర్, కాళేశ్వరం, చిట్యాల, మహుత్తారంలో లింగ నిష్పత్తి తక్కువగా ఉన్నదని, ఆప్రాంతాల్లో నిరంతర తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అంగన్‌వాడీ సిబ్బంది, స్వచ్ఛంధ సంస్థలు టీంల ఏర్పాటు ద్వారా నిరంతరం తనిఖీలు చేపట్టాలని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసే కేంద్రాలపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతి గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అమ్మకోసం కార్యక్రమం చేపట్టామని, జీరో నుండి సంవత్సరం వరకు ఆరోగ్య సంరక్షణపై తల్లి, పిల్లలపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని సూచించారు. భూపాలపల్లిలో 3, కాటారంలో 3, వెలిశాలలో 1, మాతృ మరణం పట్ల సమీక్ష చేశారు. గర్భం నిర్ధారణ జరిగిన నాటి నుండి ఆశా నుండి వైద్యాధికారి వరకు నిరంతర పర్యవేక్షణ చేయాలని తెలిపారు. సిటీ స్కానింగ్ కేంద్రాలపై నిరంతరం తనిఖీలు చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా.మధుసూదన్, ఏఎస్పీ బోనాల కిషన్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్రీదేవి, మారి స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షులు సదానందం, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి రహిత జిల్లాగా మార్చేందుకు కృషి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

*ప్రభాతవార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్*




అవినీతిని తరిమేద్దాం దేశాభ్యుదయానికి పునాదులు వేద్దామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ఎవరైనా లంచం అడిగితే ఇవ్వకండి ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా మీ పని చేయుటకు లంచం అడిగితే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 సంప్రదించండి అంటూ, జిల్లాను అవినీతి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ అవినీతి నిరోధక శాఖకు సహకరించాలని ఏసీబీ వారోత్సవాల్లో భాగంగా ఏసీబీ వారి కరపత్రము, పోస్టర్స్ విడుధల చేస్తూ వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ వరంగల్ రేంజ్ డిఎస్పి సాంబయ్య, ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, ఎమ్మార్వో నాగేశ్వరరావు, ఇన్స్పెక్టర్ రాజు, అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# డివిజన్లో ఉచిత వైద్య శిబిరం

**ఉచిత వైద్య శిబిరానికి అనూహ్యస్పంద**

*ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్*

వరంగల్ నగరంలోని 28 డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమకొండ వారి సౌజన్యం తో పాటు శరత్ మ్యాక్సివిజన్ సూపర్ స్పెషలిటీ కంటి హాస్పిటల్ వారిచే మంగళవారం రామన్నపేట సంతోషి మాత కాలనీ లో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈ వైద్య శిబిరంలో కంటి పరీక్షలతో పాటు షుగర్ బీపీ ఇతర వైద్య పరీక్షలను స్థానిక డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపెల్లి రాజేష్ , రామిని కృష్ణ , సుమన్, లయన్ కె నిర్మల ప్రెసిడెంట్ కోటిలింగం సెక్రెటరీ మోహన్ రెడ్డి, జాయింట్ ట్రెజరర్ లయన్ డాక్టర్ సుభాష్ డిస్టిక్ లియో చైర్పర్సన్ 320డ్డ లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమకొండ శరత్ హాస్పిటల్ కోఆర్డినేటర్ సతీష్ , ఆప్తమాలజిస్ట్ దివ్య, కౌన్సిలర్ వరుణ్ పాల్గొన్నారు. ఈ శిబిరంలో సుమారు 225 మంది ప్రజలు పాల్గొని షుగర్ బిపి కంటి పరీక్షలు చేయించుకున్నారు.

## గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నిక

*భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 3, ప్రభాతవార్త :*



జిల్లాలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ భూపాలపల్లి శాఖ సర్వసభ్య సమావేశం మంగళవారం వంటేరు చంద్రశేఖర్ అధ్యక్షతన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు రాజా భాను చంద్రప్రకాష్ మరియు రాష్ట్ర నాయకులు సదాశివరావు, మనోహర్ నాయక్, గౌరవ అధ్యక్షులు దేవా, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎదుర్కొన్నటువంటి సమస్యలపై సాధించిన విజయాలపై రాష్ట్ర అధ్యక్షులు వివరించారు. అనంతరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాఖ ఎన్నికల అధికారి మనోహర్ నాయక్ మరియు ఎన్నికల పరిశీలకులు సదాశివరావు అధ్యక్షతన జిల్లా కమిటీ ఎన్నిక జరిగింది. జిల్లా శాఖ అధ్యక్షుడిగా మందల రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మణ్ బాబు, ఆర్థిక కార్యదర్శిగా రఘుపతి మరియు గౌరవాధ్యక్షులుగా దేవా, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా ప్రసాద్ మరియు అన్నపూర్ణ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రాజభాను చంద్రప్రకాష్ తెలిపారు. ఎన్నికైన వారిచే ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. అనంతరం జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సీనియర్ నాయకులకు రాష్ట్ర బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## భార్య రావడం లేదని భర్త ఆత్మహత్య

*భూపాలపల్లి క్రైమ్ , డిసెంబర్ 3, ప్రభాతవార్త :*



భూపాలపల్లి పట్టణంలోని సుభాష్కాలనీకి చెందిన రేవెల్లి రమేష్ (35) అనే వ్యక్తి గత కొన్నేళ్ల కిందట సృజన అనే మహిళను ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరిద్దరి దాంపత్య జీవితంలో ఒక కుమారుడు. కుమార్తె ఉన్నారు. రమేష్ కారు డ్రైవర్గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇన్నాళ్లు వారి దాంపత్య జీవితం సజావుగానే సాగినా ఈ మధ్యకాలంలోనే ఇరువురి మధ్య మనస్పర్థలు తలెత్తి గొడవలు జరుగుతున్నాయి. గత వారం రోజుల కిందట భార్య సృజన వారి ఇద్దరి పిల్లలను తీసుకొని తల్లివారింటికి వెళ్లింది. దీంతో మనస్థాపం చెందిన రమేష్ ఇంట్లో ఎవరూలేని సమయంలో పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి సోమవారం పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఆ వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం తొలుత వంద పడకల ఆసుపత్రికి తరలించి... తదుపరి మెరుగైన చికిత్స నిమిత్వం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. కాగా, అతని పరిస్థితి విషమించి మంగళవారం మృత్యువాత పడ్డాడు. ఈ మేరకు మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేష్ కుమార్ వెల్లడించారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించిన రాష్ట్ర విద్యాశాఖ చైర్మన్

*అశ్వాపురం, డిసెంబర్ 03, ప్రభాత వార్త.*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండల పరిధిలోని గొందిగూడెం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను మంగళవారం రాష్ట్ర విద్యాశాఖ చైర్మన్ ఆకునూరి మురళి సందర్శిం చారు. పాఠశాలలోని తరగతి గదులను,డార్మెటరీ, కిషన్ షెడ్ ను, హాస్టల్ ను, బాత్ రూములను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల జ్ఞానాన్ని పరిశీలించేందుకు పాఠాలు చదివించారు. హాస్టల్ లో నివసించకుండా తరగతులకు హాజరయ్యే విద్యార్థుల గురించి అడిగి మంది విద్యార్థులు హాస్టల్ లో నివసించకుండా తరగతులకు హాజరవుతారని ప్రధానోపాధ్యాయుడు చందు వివరించారు. తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు ప్రభుత్వం యూనిఫామ్ కేటాయించలేదని ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. మధ్యాహ్నా భోజన కార్మికులతో మాట్లాడి, వారు అందిస్తున్న మెనూ, ప్రభుత్వం ఇచ్చే వేతనాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందజేయాలని సూచించారు. అనంతరం ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్, జిల్లా మండల విద్యాశా ఖాధికారులు, గురుకుల పాఠశాల ల ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఐటీడీఏ డిడి మణెమ్మ, ట్రావెల్ వెల్ఫేర్ ఆఫీసర్ అశోక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖా ధికారి వెంకటేశ్వర చారి, మండల విద్యాశాఖాధికారి వీరస్వామి, గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## లిబరేషన్ జన సభను విజయవంతం చేయండి

**సిపిఐఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మల్లేష్**

*భూపాలపల్లి టౌన్ , డిసెంబర్03, ప్రభాతవార్త :*



కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా ప్రజా వ్యతిరేక విధానాలను ముమ్మరం చేస్తున్న తరుణంలో ప్రజా పోరాటాలను ఉధృతం చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టేందుకు డిసెంబర్ 06 తారీఖున వరంగల్ నగరంలో జరుగుతున్న సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో జనసభను నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి . మారపల్లి.. మల్లేష్ భూపాలపల్లి జయశంకర్ జిల్లా కేంద్రంలో ఆటో కార్మికులతో. జన సభకు సంబంధించిన కరపత్రం ఆవిష్కరణ పట్టణ కార్యదర్శి చంద్రగిరి శంకర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడం లేదని ఆదాయ మార్గాల మీద ఉన్న శుద్ధ ప్రజల జీవితాలను బాగు చేయాలని ధోరణి పాలకులకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఫాషిస్ట్ విధానాలను అమలు చేస్తూ అణగారిన వర్గాల మీద భారాలు మోపుతున్నారన్నారు. ఫాసిస్టు విధానాలతో దేశం అలకల్లోలం అవుతున్న నరేంద్ర మోడీ వ్యవహరిస్తున్న ధోరణి సరైంది కాదని ఆయన అన్నారు. ఒకపక్క దేశంలో హక్కుల కోసం కొట్లాడుతున్న కార్యకర్తలను జైల్లో పెట్టి ఇబ్బందులకు గురిచేస్తూన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో తాత్సారం ఎందుకని ప్రశ్నించారు. వరంగల్ నగరంలో జరుగుతున్న లిబరేషన్ జన సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ జన సభకు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ ఆల్ ఇండియా కార్యదర్శి కామ్రేడ్ దీపాంకర్ భట్టాచార్య. హాజరవుతున్నారు కేంద్ర కమిటీ సభ్యులు. నైనాలశెట్టి మూర్తి గారు రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా గారు తదితర కమ్యూనిస్టు నేతలు హాజరవుతున్న ఈ సభకు ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు, మేధావులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సల్వాల రాజు కుక్కిడి సంపత్ పోరం రాజకుమార్ కునమల్ల కార్తీక్ సేగ్గం శంకర్ అటకాపురం మహేందర్ పాల్గొన్నారు.

## ఇచ్చిన అన్నిహామీలు అమలు

- నిరుపేదలకు త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు
- ప్రజాపాలన విజయోత్సవ సంబరాల్లో పినపాక ఎమ్మెల్యే పాయం
- మణుగూరు పట్టణంలో భారీ ర్యాలీ

*మణుగూరు, ప్రభాతవార్త,డిసెంబర్ 03 :*

రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన ఆరుగ్యారెంటీలు అమలుచేస్తుందని, సంక్రాంతి తర్వాత రైతులకు రైతుభరోసా అందజేస్తుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మున్సిపాలిటీలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ సంబరాలలో పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని, మునుపెన్నడూ లేనివిధంగా రైతురుణమాఫీ చేసి సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నారన్నారు. సంక్రాంతి తర్వాత రైతులకు రైతుభరోసా ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని ప్రకటించారని అన్నారు. రైతులను రారాజులను చేయడమే లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం ముందుకువెళుతుందన్నారు. యాసంగి పంటకు సైతం వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చేందుకు ఇప్పుడే ప్రకటించారన్నారు. మణుగూరు మున్సిపాలిటీ అభివృద్ధికి ఈమధ్యనే రూ.17కోట్ల నిధులు మంజూరుచేయడం జరిగిందని అన్నారు. మణుగూరు పట్టణంలో కట్టువాగు పూడిక తీతపనులు పూర్తిచేసినట్లు తద్వారా పట్టణానికి వరదముంపు నుంచి రక్షణ ఉంటుందన్నారు. అకాలవర్షం వలన మణుగూరు పట్టణంలో ముంపుకు గురైన 2500 కుటుంబాలకు ఒకొక్క కుటుంబానికి తక్షణ సహాయం రూ.16వేలు రాష్ట్ర ప్రభుత్వం అందజేసిందన్నారు. వరదలవలన మృతిచెందిన వారి కుటుంబాలకు రూ.5లక్షల ఆర్థిక సహాయాన్ని అందించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు వచ్చినా నేరుగా తనదృష్టికి తీసుకురావాలన్నారు. తక్షణమే సమస్య పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. అన్నివర్గాల ప్రజలకు రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అందించాలనే సంకల్పంతో ఇంటింటి సమగ్ర కుటుంబసర్వే నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మున్సిపల్ కమిషనర్ బి.యాదగిరగౌడ్, తహశీల్దార్ రాఘవరెడ్డి, మున్సిపల్ ఏఈ సత్యనారాయణ, భాస్కర్, రాజశేఖర్‌రెడ్డి, పాల్గొన్నారు.

## రైతులను మోసం చేస్తే మిల్లులు సీజ్ చేసుడే

**రైతులను దోపిడికి గురి చేస్తే సహించేది లేదు.**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.**

**డిసిఒ తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం.**

*భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 3, ప్రభాతవార్త :*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి రెవెన్యూ, పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ డిఎం, డిఆర్డీఏ, సహకార, మార్కెటింగ్, మిల్లర్లతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బందికి గురి చేస్తే సహించని అన్నారు. ఆరుగాలం కష్టించి పండించిన అన్నదాతను తాలు, తరుగు పేరుతో మిల్లర్లు ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని, మిల్లులను సీజ్ చేస్తామని తెలిపారు. ఇష్టం లేకపోతే తీసుకోవద్దని మిల్లులను మూత పెట్టుకోవాలని, అంతేకాని రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. నష్టపోతున్నామని చెప్పినప్పుడు వ్యాపారాలు ఎందుకు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవస్థ ఎందుకు ఉందని బంద్ పెట్టుకోవాలని అన్నారు. రైతులను దోపిడీ చేస్తే ప్రజాప్రతినిధులు, అధికారుల ఉండి దేనికని ఆవేదన వ్యక్తం చేశారు. అడ్డగోలుగా దోచుకుంటే చూస్తూ ఊరుకునేది లేదని, రైతులను ఎందుకు వేధిస్తున్నారని మనమేమన్న ఏమైనా బ్రిటిష్ పాలనలో ఉన్నామా చెప్పండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాపారులు మీరు ఎదగాలి .... కానీ రైతులను దోపిడీ చేయొద్దని పేర్కొన్నారు. బ్రతిమిలాడి ఇవ్వాల్సిన అవసరం లేదని, అలాంటి మిల్లులను బందు పెట్టి ఇతర మిల్లులకు తరలిస్తామన్నారు. రైతు నుండి ఫిర్యాదు వస్తే మిల్లును సీజ్ చేస్తామని హెచ్చరించారు. ట్రక్ షీట్ ఇచ్చిన తర్వాత డిసిఓ, డిఆర్డిఓ, డిఎం, మిల్లర్లదే బాధ్యతని, రైతుకు ఎలాంటి బాధ్యత ఉండదని ఆయన స్పష్టం చేశారు. కాటా పెట్టిన తర్వాత రైతుకి ఏం సంబంధం అని ఆయన ప్రశ్నించారు. అడ్డంగా మాట్లాడటం సమంజసం కాదని రైస్ మిల్లర్లు పెత్తనం చేస్తామంటే కుదరదని మానవత్వం ఉండాలని పేర్కొన్నారు. దోపిడీ జరిగితే చర్యలు ఉంటాయని, మిల్లర్లు వద్ద అధికారులు ఎందుకు మూడు గంటలు ఉండాల్సిన అవసరం ఏంటని డిసిఓ ను ప్రశ్నించారు. చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సహకార సంఘాలు కమిషన్లు తీసుకుంటున్నారు కానీ రైతులకు సేవ చేయటంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను మిల్లర్లు వద్దకు పంపొద్దని డిసిఒ, డిఆర్డిఓదే బాధ్యత ఉందని తెలిపారు. రైతుల బాధ చెప్పనలవి కాకుండా ఉన్నదని ఆయన పేర్కొన్నారు. మిల్లరులపై ఏం చర్యలు తీసుకొన్నారో చెప్పాలని డీసీఓను ప్రశ్నించారు. ఈ సందర్భంగా కొనుగోలు ప్రక్రియపై మొగులపల్లి సింగిల్ విండో చైర్మన్ తో చరవాణిలో మాట్లాడించారు. ఎందుకు ఇలా జరుగుతుందని డీసీవో ను ప్రశ్నించగా ఒకటి, రెండు చోట్ల జరుగుతుందని డిసిఓ చెప్పిన సమాధానంపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 12 రోజుల నుంచి రైతులను మిల్లర్లు ఎందుకు ఇబ్బంది పెడుతున్నారని డిసిఓ చర్యలు తీసుకోవడం లేదని, కొనుగోలులో కమిషన్లు మాత్రం కావాలని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయితా ప్రకాష్ రెడ్డి, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిసిఎస్ఓ శ్రీనాథ్, డిఎం రాములు, సహకార అధికారి వాలియానాయక్, డిఆర్డిఓ నరేష్, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు పూర్వ విద్యార్థులు సీలింగ్ ఫ్యాన్లు వితరణ

*అశ్వాపురం, డిసెంబర్ 03, ప్రభాతవార్త.*

మండల పరిధిలోని మల్లెల మడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200304వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొండవీటి గోపి వరప్రసాద్ కు రెండు సీలింగ్ ఫ్యాన్లు అందజేశారు. అంతేకాక , విద్యార్థుల విజ్ఞప్తి మేరకు మరో మూడు సీలింగ్ ఫ్యాన్లు వారంలోగా అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి కోఆప్షన్ సభ్యులు కమటం వెంకన్న, పూర్వ విద్యార్థులు రెడ్డి మహేష్, తూము సత్యనారాయణ, ఐతంరాజుల ఉపేందర్, తులసి అశోక్, కమటం భాస్కర్,ఉపాధ్యాయులు వీరయ్య, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# విద్యాలయాలను సందర్శించిన విద్యాకమీషన్ సభ్యుడు

*గూడూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త*



మండలంలోని పలు ప్రభుత్వ విద్యాలయాలను రాష్ట్ర విద్యా కమీషన్ సభ్యుడు ప్రొఫెసర్ విశ్వేశ్వర్‌రావు మంగళవారం సందర్శించారు. మండల ంలోని మర్రిమిట్ట జ్యోతిబా పూలే బాలికల గురకులం, బ్రాహ్మణపల్లి కస్తూర్బా గురుకులం, గొల్లగూడెంలోని ఎస్సీ బాలికల వసతిగృహాన్ని ఆయన పలువురు అధికారులతో కలిసి సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. రికార్డులు తనిఖీ చేసి వంట గదులు, డైనింగ్, డార్మెటరీ హాల్స్, మరుగుదొడ్లను పరిశీలించారు. పిల్లలకు ఆహారం అందించే విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులను కోరారు. నాణ్యమైన భోజనం అందించడంతో పాటు అన్ని ప్రామాణికాలను పాటించాలని ఆదేశించారు. డేట్ ఎక్స్పైరీని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే వంట సామాగ్రిని ఉపయోగించాలన్నారు. ఎస్ఎస్‌సి విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై వారి అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. విద్యాలయాల సక్రమ నిర్వహణకు అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేయాలన్నారు. కమీషన్ సభ్యుడి వెంట డిఇఓ రవీందర్‌రెడ్డి, బిసిఎస్సీ సంక్షేమాధికారి నర్సింహస్వామి, ఎస్టీ, మైనారిటీ సంక్షేమాధికారులు సైదానాయక్, శ్రీనివాసరావు, జిసిడిఓ విజయకుమారి, తహసిల్దార్ స్వేత, ఎంపిడిఓ వీరస్వామి, ఎమ్మీఓ జె రవికుమార్, సిఆర్పీలు శోభన్‌రెడ్డి, రవికుమార్ పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి సాయం

*గూడూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త*

గూడూరు శివారు చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన లతీబాబీ ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు క్వింటా బియ్యం అందజేసారు. అనంతరం ఇటీవల చేయి విరిగి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న గొల్లగూడెం ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు మండల ఉపేందర్‌ను కూడా వీరు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కత్తి స్వామితో పాటు మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి ఎండి యాకుబ్‌పాషా, కన్నెబోయిన వెంకన్న, కుమారస్వామి, కిషన్, ఖాదర్, శివకృష్ణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలను ఆదుకోవాలి

*కేసముద్రం, డిసెంబర్ 3, ప్రభాతవార్త*



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అమరులైన వారి కుటుంబాలను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని మాజీ టిపిసిసి సభ్యుడు గుగులోతు దస్రూనాయక్ డిమాండ్ చేసారు. అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా కేసముద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలానికి చెందిన మలిదశ తెలంగాణా ఉద్యమకారులు శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దస్రునాయక్ మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణాలో ఉద్యమకారులందరికీ న్యాయం జరిగేలా చూడాలన్నారు. ప్రతి తెలంగాణ ఉద్యమ కారుడిని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

# దివ్యాంగ ఉపాధి కూలీకి సన్మానం

*గూడూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త*

ఉపాధి హామీ పథకంలో ఎక్కువ పని దినాలు పని చేసిన మండలంలోని బొల్లెపెల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడు అబ్బు శ్రీనివాస్‌ను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు అభినందించి సన్మానించారు. దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ విభాగాల్లో తమ ప్రతిభన ప్రదర్శించిన దివ్యాంగులను సన్మానించారు. ఈ మేరకు ఉపాధిహామీలో ఎక్కువ రోజులు పని చేసిన శ్రీనివాస్‌ను కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్, ఎమ్మెల్యే మురళీనాయక్‌లు అభినందించి సన్మానించారు.

# విద్యార్థులకు టై బెల్టుల పంపిణి

*కేసముద్రం, డిసెంబర్ 3, ప్రభాతవార్త*



మండలంలోని పెనుగొండ జెడ్పీహైస్కూల్ విద్యార్థులకు విశ్రాంత ఉపాధ్యాయుడు మడుపు రవీందర్ ఆధ్వర్యంలో టై బెల్టులు, బ్యాడ్జలు పంపిణి చేసారు. ఈమేరకు మంగళవారం ఆ పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 150 మంది విద్యార్థులకు వీటిని పంపిణి చేసారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో విద్యనభ్యసించాలని, సమాజంలో మంచి భవిశ్యత్తును నిర్మించుకోవాలని కోరారు. విద్యార్థుల కొరకు రూ.15 వేలు వెచ్చించి టై బెల్టులు బహుకరించిన విశ్రాంత ఉపాధ్యాయుడు రవీందర్‌కు ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కాలేరు యాదగిరి, గ్రామ పెద్ద ఉపేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు అంజయ్య, గురునాథరావు, వెంకటగిరి, భాస్కర్, సత్యం, శ్రీనివాసరావు, రవికుమార్, భీముడు, కిషన్, మల్లేషం, వీరేందర్, భాగ్యలక్ష్మి, సిఆర్‌పి పార్వతి పాల్గొన్నారు.

# కొత్త ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించాలి

*కేసముద్రం, డిసెంబర్ 3, ప్రభాతవార్త*

డిఎస్సీ ద్వారా నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు వెంటనే వేతనాలు విడుదల చేయాలని టిపిటిఎఫ్ మండల అధ్యక్షుడు గుండు సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. నియామక ప్రక్రియ శరవేగంగా చేపట్టిన ప్రభుత్వం వారికి జీతాల చెల్లింపులో జాప్యం చేస్తున్నదన్నారు. వేతనాలందక ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ట్రాన్ నంబర్ల కేటాయింపు చోటు చేసుకున్న ఆలస్యం వేతనాల చెల్లింపులో జాప్యానికి ఒక కారణమన్నారు. కేవలం అధికారుల నిర్లక్ష్యం కారణంగానే నెలల తరబడిగా నూతన ఉపాధ్యాయులు వేతనాలు అందుకోలేకపోతున్నారని ఆరోపించారు. ఇప్పటికైన ప్రభుత్వ అధికారులు స్పందించి వెంటనే నూతన ఉపాధ్యాయులందరికీ వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సురేందర్ డిమాండ్ చేసారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

*గూడూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త*

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన అలువాల రాంబాబు, రంగు రవిల కుటుంబ సభ్యులను అక్కడి పృథ్వి యూత్‌క్లబ్ ప్రతినిధులు మంగళవారం పరామర్శించారు. వారికి మనోధైర్యం చెప్పి ఒక్కో కుటుంబానికి రూ. 5వేల చొప్పున ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమంలో పృథ్వి యూత్‌క్లబ్ ప్రతినిధులు ముత్యం శ్రీనివాస్, గోపగాని అశోక్, పుల్లూరి రాజు, బత్తుల రమేష్, కొయ్యటి సుధాకర్, సిహెచ్ ప్రవీణ్, చంద్రశేఖర్, అనిల్ పాల్గొన్నారు.

# సైన్స్ ఎగ్జిబిషన్‌లో గూడూరు విద్యార్థి ప్రతిభ

*గూడూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త*




జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ సీనియర్స్ విభాగంలో గూడూరు బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి సిహెచ్ నాగచైతన్య తన ప్రతిభను ప్రదర్శించి ద్వితీయ బహుమతి సాధించినట్లు ఆ పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. జిల్లాలోని అనంతారం మోడల్ స్కూల్‌లో ఇటీవల రెండు రోజుల పాటు నిర్వహించిన ఇన్స్పైయిర్ మానక్, సైన్స్ ఎగ్జిబిషన్‌లలో తమ పాఠశాల విద్యార్థులు ఎం ప్రశాంత్, ఎం రుషికుమార్, నాగచైతన్య, అరవింద్‌లు పాల్గొన్నట్లు తెలిపారు. కాగా సైన్స్‌ఎగ్జిబిషన్‌లో ఫుడ్ అండ్ హెల్త్ హైజిన్ విభాగంలో నాగచైతన్య జిల్లాస్థాయి ద్వితీయ బహుమతి సాధించాడని, వైల్డ్ ఎంట్రీ పోటీల్లో కూడా అరవింద్ ద్వితీయ బహుమతి పొందాడని తెలిపారు. ఈమేరకు మంగళవారం జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొని ప్రశంసాపత్రాలు, మెమెంటోలు పొందిన విద్యార్థులను ఉపాధ్యాయ బృందం అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయలు హరిశంకర్, గుంటి శ్రీనివాస్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అడవుల సంరక్షణ మన అందరి బాధ్య తగంగారం

*డిసెంబర్03ప్రభాతవార్త*




గంగారం మండలంలోని పెద్దయెల్లపురం మర్రిగూడెం గ్రామాల్లో అటవీశాఖ అధికారులు అడవుల సంరక్షణ కొరకు ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవులను కాపాడుకోవడం వలన మనవుడికి ప్రాణ వాయువు ఆక్సిజన్ తో పాటు వివిధ లాభాలను చేకూరుస్తున్నాయి అడవులకు నిప్పు పెట్టడంతో చెట్లు నాశనం అయ్యి ప్రకృతికి విపత్తు కలిగిస్తుందని దానివల్ల జీవనోపాధి దెబ్బతుంటుందని అడవులను నరకాకుండా చెట్లని కాపాడాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎఫ్ బి ఓ ,లు రాంబాబు,ప్రీతి,సిబ్బంది,ఉదయ్ సారయ్య తదితరులు పాల గ్గొన్నారు

# సీఎంఅర్ఎఫ్ చెక్కు అందజే తగంగారం

*డిసెంబర్ 03ప్రభాతవార్త*



మండలంలోని గంగారం గ్రామానికి చెందిన ఈక మహేందరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం చెక్కును మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు మంత్రి సీతక్క చోరువతో మహేందరకు సీఎంఆర్ఎఫ్ నుండి రూ,,60 వేలు మంజూరు అయ్యాయని తెలిపారు ఈ కార్యక్రమంలో బూర్క యాదగిరి,జెజ్జారి సాంబయ్య,పార్శిక విరస్వామి,పాల్గొన్నారు

# మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడుదాం గంగారం

*డిసెంబర్03ప్రభాతవార్త*

గంగారం మండల కేంద్రంలో ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు ఆధ్వర్యంలో సమాజంలో మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, ప్రేమున్మాద , వరకట్నపు దాడులు మహిళలపై అత్యాచారాలు సంబంధించిన విషయాలపై గంగారం మండల కేంద్రంలో మహిళలతో మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఊకే పద్మ మాట్లాడుతూ సమాజంలో రోజుకు ఏదో ఒక మూలన మహిళలపై దాడులు జరుగుతున్నాయని వాటిని అరికట్టడంలో మహిళలకు కనీస రక్షణ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని అన్నారు. మహిళలకు చట్టబద్ధంగా అనేక హక్కులు ఉన్నప్పటికీ వాటిని అమలు పరచడంలో చోద్యం చేస్తున్నారని నిర్భయ,గృహహింస, పోస్కో చట్టాలను అమలుపరచడంలో మహిళలకు అన్యాయం జరుగుతుందని వారు అన్నారు. ప్రగతిశీల పోరాటాల ద్వారానే మహిళలకు న్యాయం జరుగుతుందని ప్రగతిశీల మహిళా సంఘం నిర్వహించే పటాలలో మహిళలంతా ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు ఆధ్వర్యంలో ఈరోజు గంగారం టౌన్ నూతన కార్యవర్గాన్ని 9 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వజ్జ సమ్మక్క ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గంగారం మాజీ ఎంపిటిసి చింత రమా, సుభద్ర, నర్సక్క, జయసుధ, సమ్మక్క, రాధిక, రమ, కరుణ, రజిత, బుచ్చమ్మ, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

